

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 4 | ఆదివారం 04 - 01 -2026 | పేజీలు : 12 | వెల-3

## ఛత్తీస్‌గడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

ఎదురు కాల్పుల్లో 12మంది నక్సల్స్ హతం



# కొండగట్టు అంజన్న నా ప్రాణదాత





స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు

పలు అభివృద్ధి పనులకు పవన్ కళ్యాణ్ శంకుస్థాపన

కొండగట్టు అంజన్న దయ వల్లనే తాను ప్రాణాలతో బయటపడ్డానని, ఆయనంటే తనకు ఎన్నలేని భక్తి విశ్వాసాలని ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామిని శనివారం పవన్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రూ.35.19 కోట్ల తితిదే నిధులతో భక్తుల వసతి కోసం 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడారు. అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామంటే దేవుడి దయ ఉండాలి. కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి నేను ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. కొండగట్టు అంజన్నే నన్ను కాపాడారు. దీక్ష విరమణకు మండపం,

2లో

## పెట్టుబడుల ఊపు

### కొత్త సంవత్సరానికి బలం

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఫలితాలు

సుస్పష్టం ముఖ్యమంత్రి చంద్రబాబు



2లో

## వైసీపీ హయాంలో డ్రగ్స్‌కి క్యాపిటల్‌గా ఏపీ

2లో



దేశంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా మూలాలు ఇక్కడే

కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

వైసీపీ హయాంలో ఏపీ డ్రగ్స్‌కి క్యాపిటల్‌గా ఉండేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో గిరిజనులను బలిపశువులను చేశారని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా దాని మూలాలు ఏపీలో ఉండేవని విమర్శలు చేశారు. ఆ పరిస్థితి మారాలని ఈ మహమ్మారిపై యుద్ధం చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఇవాళ(శనివారం) శ్రీకాకుళం ఇచ్ఛాపురంలో అభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు సభ జరిగింది. ఈ సభకు హోంమంత్రి అనిత, రామ్మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు రామ్మోహన్ నాయుడు.

## ఎన్నికలకు ముందే మహాయుతి దూకుడు

### పురపోరులో 68 స్థానాలు చిక్కించుకున్న కూటమి

మహారాష్ట్ర పురపోరులో.. అధికార ప్రభుత్వం విజయకేతనం ఎగురవేసింది. పోలింగ్‌కు ముందే భాజపా నేతృత్వంలోని మహాయుతి కూటమి పలు స్థానాల్లో విజయం సాధించింది. ఎన్నికలు లేకుండానే 68 స్థానాల్లో



2లో

## సీఎం చంద్రబాబు దార్శనికతే పెట్టని కోట

పెట్టుబడుల్లో ఏపికి అగ్రస్థానంపై ఆనందం

హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్య

2లో



పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా నిలవడంపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతకు, మంత్రి నారా లోకేశ్ నిబద్ధతకు నిదర్శనంగా.. పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఏపీ నెంబర్ వన్‌గా నిలిచిందని వ్యాఖ్యానించారు. బ్యాంక్ ఆఫ్ బరోడా ? అఓఎఇ విడుదల చేసిన నివేదిక ప్రకారం 25.3 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలవడం

## డ్రగ్స్ తీసుకున్న ఎమ్మెల్యే కొడుకు అరెస్ట్



2లో

హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలో మీా కొడుకుని ఈగల్ టీం అదుపులోకి తీసుకుంది. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కొడుకు సుధీర్ రెడ్డి డ్రగ్స్ తీసుకుంటూ పోలీసులకు చిక్కాడు. డ్రగ్స్ టెస్టులో సుధీర్ రెడ్డికి పాజిటివ్ వచ్చింది. హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలో మీాూ కొడుకుని ఈగల్ టీం అదుపులోకి తీసుకుంది. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కొడుకు సుధీర్ రెడ్డి డ్రగ్స్ తీసుకుంటూ పోలీసులకు చిక్కాడు. డ్రగ్స్ టెస్టులో సుధీర్ రెడ్డికి పాజిటివ్ వచ్చింది.



## మళ్లీ ఎరువుల భారం

- యాసంగి సీజన్ ప్రారంభంలోనే రెండుసార్లు పెరిగిన ధరలు
- జిల్లా రైతులపై రూ.8 కోట్ల భారం
- యాసంగి సాగు 1.93 లక్షల ఎకరాలు

2లో

## చనిపోతూ.. ఐదుగురికి ప్రాణం!




రోడ్డు ప్రమాదంలో కర్నూలు జిల్లాకు చెందిన 15 ఏళ్ల బాలుడు బ్రెయిన్‌డెడ్

కుటుంబం అంగీకారంతో అవయవదానం

తిరుపతి శ్రీపద్మావతి హృదయాలయంలో ఓ యువతికి బాలుడి గుండె

అమర్చిన వైద్యులు

వివిధ ఆస్పత్రులకు ఇతర అవయవాల తరలింపు

2లో

## బిఆర్ఎస్ హయాంలో ఎపి కృష్ణాజలాల జలదోపిడీ



శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా తరలింపు

రోజుకు 13 టిఎంసిల నీరు తరలించుకుపోయిన ఎపి

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పట్టించుకోని బిఆర్ఎస్

చోద్యం చూస్తూ కూర్చున్న నాటి సిఎం కెసిఆర్

కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ మంత్రి ఉత్తమ్

2లో

బిఆర్ఎస్ హయాంలోనే ఎపి నీటి దోపిడీ జరిగిందని, అందుకు నాటి సిఎం కెసిఆర్ చూస్తూ ఊరుకున్నారని అసెంబ్లీలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా నీరు తరలిస్తుంటే బీఆర్ఎస్ సర్కారు చోద్యం

# బీఆర్ఎస్ హయాంలో ఏపీ కృష్ణాజలాల జలదోపిడీ

చూసిందన్నారు. ఏపీ ప్రభుత్వం రోజుకు 13 టీఎంసీలు తరలించుకుపోయేలా ప్రాజెక్టును విస్తరించింది. జగన్ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతలు ప్రాజెక్టు నిర్మిస్తుంటే బీఆర్ఎస్ కనీసం అభ్యంతరం చెప్పలేదన్నారు. తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదీ జలాల విషయంలో గొప్పగా చేశామంటూ బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుంటోందని విమర్శించారు. కృష్ణా నదీ జలాల్లో ఒక్క నీటి చుక్క కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ హక్కులను కాపాడటంలో ఎక్కడా రాజీపడబోమని తేల్చిచెప్పారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాయలసీమ ఎత్తిపోతలపై కేంద్రానికి ఫిర్యాదు చేశాం. పనులు నిలిపివేయించాం. 2024-25 సీజన్‌లో కృష్ణా జలాల్లో ఎక్కువ నీటిని వాడుకున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకు అంగీకరించి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కృష్ణా నదీ పరివాహకం ప్రకారం మనకు అధిక వాటా రావాల్సి ఉంది. మేం వచ్చాక 550 టీఎంసీలు కావాలని వాదించాం. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు కింద ఇంకా 39 వేల ఎకరాల భూ సేకరణ పెండింగ్‌లో ఉందని ఉత్తమ్ తెలిపారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై కేవలం 30 శాతం నిధులు మాత్రమే ఖర్చు పెట్టారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 2015లో జీవో ఇచ్చి 2022లో డీపీఆర్ సమర్పించిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతుల కోసం పెట్టిన శ్రద్ధ పాలమూరు ప్రాజెక్టుపై పెట్టలేదని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు వాటర్ సోర్సును మార్చడం వల్ల తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు. కాళేశ్వరంపై రూ.90వేల కోట్లు ఖర్చు చేసినవారు.. పాలమూరుకు రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పాలమూరు ప్రాజెక్టులో ఒక మోటార్ ఆన్ చేసి జాతికి అంకితం చేశామని ప్రకటించారు. కేసీఆర్ మోటార్ ఆన్ చేసిన తెల్లారే.. మళ్లీ ఆఫ్ చేశారు. కృష్ణా నది ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. గత ప్రభుత్వం రూ. 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అధిక మోజు చూపి.. పాలమూరును నిర్లక్ష్యం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రోజుకు 3 టీఎంసీలు తరలించేలా అంచనాలు పెంచుకుంటూ పోయారు. పాలమూరులో మాత్రం 1.5 నుంచి ఒక టీఎంసీకి తగ్గించారు. జూరాల నుంచి అయితే రోజుకు 2.8 టీఎంసీలు తరలించే అవకాశం ఉండేది. 60 రోజుల్లో 121 టీఎంసీలు తీసుకునేవాళ్లం. వాటర్ సోర్స్‌ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడం వల్ల 68 టీఎంసీల స్థాయికి పడిపోయింది. ఆయకట్టు కాల్వల ప్రస్తావన, భూసేకరణ లేకుండానే డీపీఆర్ రూపొందించారు. ప్రాణహిత - చేవెళ్లను తుమ్మిడిహట్టి నుంచి మార్చి గోదావరిలో అన్యాయం చేశారు. జూరాల నుంచి అయితే 22 పంపుల ఏర్పాటుతో ప్రాజెక్టు పూర్తయ్యేది. 414 మీటర్ల లోతు నుంచి నీరు తీసుకొనేవాళ్లం. శ్రీశైలానికి మార్చడం వల్ల పంపుల సంఖ్య 37కి పెరిగింది. దాదాపు 560 మీటర్ల లోతు నుంచి నీటిని ఎత్తిపోయాల్సిన పరిస్థితి వచ్చిందని ఉత్తమ్ వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే కృష్ణా జలాలపై తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి ఆరోపించారు. తెలంగాణకు 299 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలుగా నీటి వాటాలపై బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సంతకాలు చేశారని గుర్తుచేశారు. అంతేకాదు తెలంగాణకు కేవలం 34 శాతం నీళ్లు సరిపోతాయని కేసీఆర్, హరీష్ రావులు అంగీకరించారని విమర్శించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇరిగేషన్ పేరుతో రూ.1.80 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశారని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 299 టీఎంసీలకు ఒప్పుకుని తెలంగాణకు మరణశాసనం రాసినట్లయ్యిందని మంత్రి మండిపడ్డారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు 783 టీఎంసీలు కేటాయించాలంటూ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపిస్తోందని స్పష్టం చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో దాదాపు 73 శాతానికి పైగా భూభాగం తెలంగాణలోనే ఉందని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ.83 వేల కోట్లకు పైగా ఖర్చు అవుతోందన్నారు. ఇప్పటికీ మట్టి, కాంక్రీట్ పనులు మిగిలి ఉన్నాయన్నారు. మూడేళ్లలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టులో కేవలం 35 శాతం పనులే జరిగాయని విమర్శించారు. కుర్చీ వేసుకుని కూర్చుంటా అని కేసీఆర్ అన్నారని, ఆ కుర్చీ ఎక్కడ పోయిందో, కేసీఆర్ ఎక్కడికి వెళ్లారో చెప్పాలని ఎద్దేవా చేశారు. మూడేళ్లలో పూర్తి చేస్తానని చెప్పి ప్రజలను మోసం చేశారని మంత్రి ఆరోపించారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు రూ.41 వేల కోట్లు, గోదావరి బేసిన్ ప్రాజెక్టులకు రూ.1.20 లక్షల కోట్లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు పెట్టిందని ఉత్తమ్ వెల్లడించారు.

# కొండగట్టు అంజన్న.. నా ప్రాణదాత



సత్రం కావాలని గతంలో నన్ను కోరారు. తితిదే సభ్యులు, తెలంగాణ నాయకులు అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది‘ అని అన్నారు. కార్యక్రమంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఛత్తీస్‌గడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. శనివారం మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు తమ ప్రాణాలు కోల్పోయారని పోలీసులు వెల్లడించారు. మృతుల్లో కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు ఉన్నారు. ఘటనా స్థలం నుంచి ఏకే-47, ఇన్సాస్ రైఫిల్స్, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మృతి చెందారు. మావోయిస్టుల ఏరివేతలో భాగంగా కిష్టారం పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం సుక్మా జిల్లా రిజర్వ్ గార్డ్ సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభించింది. ఈ క్రమంలో పామ్లూరు గ్రామం సమీపంలో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఘటనలో మొత్తం 12 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోగా.. మంగడు మినహా మిగతా వారి వివరాలు వెల్లడికావాల్సి ఉంది. మరోవైపు.. బీజాపుర్ జిల్లాలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారు. ఈ ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. కాగా.. గత ఏడాది జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 285 మందికిపైగా మావోయిస్టులు మృతి చెందారు ఛత్తీస్‌గఢ్‌లో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది నక్సల్స్ మృతి చెందినట్టు తెలుస్తోంది. సుక్మా జిల్లాలో తెల్లవారుజామున ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఆ ప్రాంతంలో భద్రతా దళాలు భారీ స్థాయిలో ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నాయి. నక్సలైట్ల సంచారం ఉన్నట్టు సమాచారం అందడటంతో జిల్లాకు చెందిన రిజర్వ్ గార్డ్ పోలీసుల బృందం ఈ తెల్లవారుజామున రంగంలోకి దిగింది. ఈ క్రమంలోనే నక్సల్స్, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ప్రస్తుతం ఆ ప్రాంతంలో కాల్పులు కొనసాగుతున్నాయి

### ఖో ఖో క్రీడల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపరిచిన ఆదివాసి ఆణిముత్యం

**యాలం నిఖిల్ ను అభినందించిన తుడుం దెబ్బ ములుగు జిల్లా అడ్వైజర్ నల్లెబోయిన లక్ష్మణ్ దొర**



ములుగు జిల్లా బ్యూరో, జనవరి 3 ( నంది పత్రిక ) ములుగు జిల్లా మంగపేట మండలంలోని మామిడిగూడెం గ్రామానికి చెందిన యాలం నిఖిల్ కర్ణాటక రాష్ట్రంలో బెంగళూరులో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరిగే 44వ అండర్ 19 జాతీయస్థాయి ఖో ఖో పోటీలకు సెలెక్ట్ అయిన యాలం నిఖిల్ తండ్రి యలం కాంతారావు తల్లి యలం శంకరమ్మ గ్రామం మల్లూరు మామిడిగూడెం మండలం మంగపేట జిల్లా ములుగు తెలంగాణ రాష్ట్రం తరుపున జాతీయ అండర్ 19 ఖో ఖో పోటీలలో ప్రతినిత్యం వహిస్తున్నందున మంచి ప్రతిభ కనబరిచి ఖో ఖో పోటీలలో బంగారు పథకాన్ని సాధించాలని గ్రామానికి మండలానికి జిల్లాకి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ప్రతినిత్యం సాధన చేస్తూ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని మా గ్రామవాసులు మండల వాసులు జిల్లా వాసులు కోరుతున్నారు క్రీడలలో ఇంకా మంచి ప్రతిభ చూపాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ములుగు జిల్లా అడ్వైజర్ నల్లెబోయిన లక్ష్మణ్ దొర కోరుతున్నారు. మారబోయిన గోవర్ధన్ మల్లూరు ఎంపీటీసీ చౌలం వెంకటేశ్వర్లు ఎంపీటీసీ రాజపేట కాకర్ల శ్రీను వాడగూడెం గ్రామస్తులు తాటి విజయబాబు తోలెం శ్రీను జజ్జరి ఎల్లయ్య తదితరులు కోరుతున్నారు

## డ్రగ్స్ తీసుకున్న కొడుకు అరెస్ట్

దీంతో పోలీసులు ఆయన్ని అదుపులోకి తీసుకుని డీఅడిక్షన్ సెంటర్‌కు తరలించారు. నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులపై నిఘా ఉంచిన పోలీసులు, ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో సుధీర్ రెడ్డి, మరొక వ్యక్తి పోలీసులకు దొరికిపోయారు. వీరి ప్రవర్తనపై అనుమానం వచ్చిన పోలీసులు వెంటనే వారిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ చేసిన అనంతరం సుధీర్ రెడ్డికి వైద్య పరీక్షలు నిర్వహించగా, ఆయన డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయ్యింది. నిబంధనల ప్రకారం ఆయనపై కేసు నమోదు చేసిన పోలీసులు, తదుపరి చర్యల్లో భాగంగా ఆయనను డి-అడిక్షన్ సెంటర్‌కు తరలించారు. డ్రగ్స్ వినియోగంపై పూర్తి విచారణ చేపట్టిన పోలీసులు, ఈ నెట్‌వర్క్‌లో ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తును ముమ్మరం చేశారు.

### రూ.3.51 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడిన ఫారెస్ట్ అధికారి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అటవీ శాఖ అధికారి, మరొక వ్యక్తి రూ. 3.51 లక్షలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కారు. జామాయిల్ కటింగ్ పనులకు సంబంధించిన బిల్లులు చెల్లింపు కోసం అధికారులు లంచం డిమాండ్ చేసినట్లు ఫిర్యాదు అందింది. దీంతో ఏసీబీ అధికారులు వ్యూహాత్మకంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్నారు. కొత్తగూడెం అటవీ సబ్-డివిజన్ ప్లాంటేషన్ మేనేజర్ తాడి రాజేందర్, ప్రయివేటు వ్యక్తి చెన్నం గోపాలకృష్ణలను ఏసీబీ పట్టుకుంది. ఓ వ్యక్తి సుమారు 3,900 టన్నుల నీలగిరి చెట్లను నరికివేయడానికి కావాల్సిన బిల్లుల కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అయితే ఇందుకోసం కొత్తగూడెం ఫారెస్ట్ డివిజనల్ మేనేజర్ తాటి శ్రావణి రూ.3.51 లక్షలు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు.

## మళ్లీ ఎరువుల భారం

అన్నదాతలకు ఎరువులు భారంగానే మారుతున్నాయి. యాసంగి ప్రారంభంలోనే రెండుసార్లు ఎరువుల ధరలు పెరగడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. వానాకాలం సీజన్లో అతివృష్టి, అనావృష్టితో ఇబ్బందులు పడ్డ రైతులకు పెరుగుతున్న ఎరువుల ధరలు మరింత ఆవేదనకు గురిచేస్తున్నాయి. వానాకాలం సీజన్లో ఒకసారి ఎరువుల ధరలు పెరిగితే యాసంగిలో డీఏపీ, యూరియా మినహా అన్ని రకాల ఎరువుల ధర రూ.50 మేరకు పెంచారు. మరోవైపు యూరియా కొనుగోలుకు ప్రభుత్వం యాప్ తీసుకురావడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో యాసంగిలో 1.93 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. ఇందులో వరి 1.83 ఎకరాల్లో, మొక్కజొన్న 2135 ఎకరాలు, నువ్వులు 490 ఎకరాలు, పొద్దుతిరుగుడు 1107 ఎకరాలు, కందులు 375 ఎకరాలు, వేరుశనగ 35 ఎకరాలు, పెసర 81ఎకరాలు, చెరుకు 20ఎకరాలు, జొన్న నాలుగు ఎకరాలు, ఇతర పంటలు 6745 ఎకరాల్లో సాగు చేస్తారని అంచనా వేశారు. వరి ప్రధాన పంటగా 1.83 లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఇందుకోసం 45312 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించనున్నారు.

**యూరియా మినహా అన్నీ..** జిల్లాలో యాసంగి సాగుకు సంబంధించి 1.93 లక్షల ఎకరాల్లో వేసే పంటలకు ఎరువులు 45312 మెట్రిక్ టన్నులు అవసరం అవుతాయని అంచనాలు వేశారు. ఇందులో యూరియా 23128 మెట్రిక్ టన్నులు, డీఏపీ 3562 మెట్రిక్ టన్నులు, ఎన్‌పీకేఎస్ 12211 మెట్రిక్ టన్నులు, ఎంవోపీ 4885 మెట్రిక్ టన్నులు, ఎస్ఎస్‌పీ 1526 మెట్రిక్ టన్నులు అవసరం అవుతాయని అంచనాలు వేశారు. యూరియా మినహా అన్ని రకాల కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరుగుతున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా రైతులకు యాసంగిలో ఎరువుల భారం ముందే మొదలైంది. డీఏపీ ధర ప్రస్తుతం పాత ధర 50 కిలోల బస్తాకు రూ.1429 సబ్సిడీ మినహాయిస్తే రూ.267 రైతులకు ఇస్తున్నారు. అలాగే ఉంది. మిగతా ఎరువుల బస్తాలపై రూ.50 పెరిగాయి. 20:20:13 ప్రస్తుతం రూ.1450 నుంచి రూ.1500లకు చేరింది. 14:35:14 ప్రస్తుతం రూ.1900 నుంచి రూ.1950లకు, 28:28:0 ప్రస్తుతం రూ.1850 నుంచి రూ.1900లకు చేరింది. పొటాష్ రూ.1700 నుంచి రూ.1800 పెరిగింది. యాసంగిలో కాంప్లెక్స్ ఎరువుల వినియోగం ఎక్కువగానే ఉంటుంది. దీంతో రైతులకు అదనంగా రెండుసార్లు పెరిగిన ధరలతో రూ.8 కోట్ల వరకు భారం పడుతుంది. ముడి సరుకుల ధరలు పెరగడంతోనే ఎరువులపై పడ్డ భారం రైతులు మోయాల్సి వస్తుంది.

### ల్యాండ్ స్కేపింగ్ సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ములుగు జిల్లా బ్యూరో, జనవరి 3,( నంది పత్రిక ) మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఆలయ పరిసరాలలో ల్యాండ్ స్కేపింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శనివారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర ఆలయ పునరుద్ధరణ పనులు,ల్యాండ్ స్కేపింగ్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్., డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆలయ పరిసరాలలో ల్యాండ్ స్కేపింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, భక్తులను ఆకట్టుకునే విధంగా సహజ సిద్ధ ప్రకృతి వనంలా ఉండే విధంగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆలయ ప్రాంగణంలో ప్రాకారపు రాతి స్తంభాలపై బ్రాకెట్స్ లను, ప్రధాన ఆర్చి రాతి స్తంభాలపై పిటి బీమ్స్ వెంటనే అమర్చాలని అన్నారు. జాతర సమీపిస్తున్న తరుణంలో నిర్దేశించిన గడువులోపు పనులను పూర్తి చేయాలని, వనదేవతల సందర్శనార్థం వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుందని , ఆలయ ప్రాంగణపరిసరాలలో , జంపన్న వాగు మరియు ఆర్టీసీ బస్ స్టాండ్ లలోఎప్పటికప్పుడు వ్యర్థాల సేకరణ, పరిశుద్య పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటయ్య, దేవాదాయ శాఖ అధికారి వీరస్వామి, ఎఫ్ డి ఓ రమేష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పెట్టుబడుల ఊపు కొత్త సంవత్సరానికి బలం

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల ఊపు కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఫలితాలు సుస్పష్టమని పేర్కొన్నారు. పాలసీ సంస్కరణలతో పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగిందని తెలిపారు. దేశీయ పెట్టుబడుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలవడం ప్రజలకు శుభవార్త అన్న ఆయన.. ముందుచూపుతో అమలు చేస్తున్న పాలసీ సంస్కరణల ప్రభావం ఇదని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కార్యక్రమాల ద్వారా పెట్టుబడిదారులకు వేగవంతమైన సేవలు అందుతున్నాయన్నారు. ప్రోత్సాహకాల పంపిణీలో పారదర్శకత కోసం ఎస్క్రో ఆధారిత వ్యవస్థను ప్రవేశపెట్టామని వెల్లడించారు. రంగాలవారీగా స్పష్టమైన విధానాలు అమల్లోకి తీసుకొచ్చామన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల గమ్యస్థానంగా ఎంచుకున్న ఇన్వెస్టర్లకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. విజన్‌పై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ బృందం చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. ఇది విజయానికి ముగింపుగా కాకుండా.. భవిష్యత్ అభివృద్ధికి పునాదిగా అభివర్ణిద్దామని పిలుపునిచ్చారు. పెట్టుబడులు, భాగస్వామ్యాలు, స్థిరమైన వృద్ధిపై ప్రభుత్వం మరింత దృష్టి పెట్టిందని వెల్లడించారు.

### వైసీపీ హయాంలో డ్రగ్స్‌కి క్యాపిటల్‌గా ఏపీ

ఏపీని ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంచడానికి చంద్రబాబు డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నారని చెప్పుకొచ్చారు. ఈ కృషిలో ఆంధ్రప్రదేశ్ పోలీసుల పని తీరు వర్ణించలేనిదని కొనియాడారు. గతంలో పోలీసులను రాజకీయ వేధింపులకు వాడుకునే వారని విమర్శించారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో పోలీసులకు శిక్షించడం మాత్రమే కాదని.. శిక్షణ ఇవ్వడం కూడా తెలుసు అనేలా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఒకప్పుడు పంజాబ్ వ్యవసాయానికి ప్రసిద్ధిగా ఉండేదని ప్రస్తావించారు. ఇప్పుడు పంజాబ్‌లో అడుగడుగునా డ్రగ్స్ వాడకం పెరిగిపోయిందని విమర్శించారు. పంజాబ్ రాష్ట్రం పూర్తిగా నాశనం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంజాబ్‌లా ఏపీ మారకూడదనే తాము కంకణం కట్టుకున్నామని చెప్పుకొచ్చారు రామ్మోహన్ నాయుడు. గతంలో నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రలో మన తల్లుల ఆవేదన చూశామని అన్నారు. తమకేం వద్దని.. రాష్ట్రంలో డ్రగ్స్ లేకుండా చేస్తే చాలని మన తల్లులు లోకేశ్‌ని కోరారని తెలిపారు. ప్రతీ ఇంట్లో డ్రగ్స్‌కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మన ఇంట్లోనే కాదని.. పక్క ఇంట్లో కూడా ఎవరైనా డ్రగ్స్ వాడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పిల్లలు ఒకరిని చూసి ఇంకొకరు నేర్చుకుంటారని అన్నారు. డ్రగ్స్ వాడకం కూడా అలాగే ఉంటుందని చెప్పుకొచ్చారు. సిగరెట్, డ్రగ్స్ వాడకం స్టైల్ కాదని.. నిజాయితీగా ఉండటం మాత్రమే అసలు సిసలైన స్టైల్ అని పేర్కొన్నారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' అనేది పిల్లల నినాదం కావాలని సూచించారు. శ్రీకాకుళం అంటే లేబర్ ప్రాంతం కాకూడదని తెలిపారు రామ్మోహన్ నాయుడు. శ్రీకాకుళం అభివృద్ధికి అడ్డా కావాలని సూచించారు. శ్రీకాకుళం జిల్లాపై సీఎం చంద్రబాబు ప్రత్యేక ఫోకస్ పెట్టారని పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం కూడా శ్రీకాకుళం అభివృద్ధికి సహాయం చేస్తోందని వెల్లడించారు. డ్రోన్స్ సాయంతో డ్రగ్స్ పంటలను గుర్తించామని తెలిపారు. డ్రగ్స్‌కి బదులు ఇప్పుడు మంచి పంటలు పండిస్తున్నామని వివరించారు. ఇచ్చాపురంలో చాలా కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఇప్పుడు అభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు యాత్ర నిర్వహించామని.. ఈ ముగింపు యాత్రను పోలీసులు చాలా గొప్పగా ఏర్పాటు చేశారని రామ్మోహన్ నాయుడు ప్రశంసించారు.


## సీఎం చంద్రబాబు దార్శనికతే పెట్టని కోట

మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు హోంమంత్రి అనిత. 2025 ఏప్రిల్ -డిసెంబర్ మధ్య రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల వాటా గణాంకాలు రాష్ట్ర పారిశ్రామిక వృద్ధిని స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని చెప్పుకొచ్చారు. జగన్ హయాంలో వేధింపులు, కక్ష సాధింపులతో పతనావస్థకు చేరిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఏపీ పారిశ్రామిక అభివృద్ధి పరంగా ముందుకు దూసుకెళ్తుందని వెల్లడించారు హోంమంత్రి అనిత. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సింగిల్ విండో సిస్టమ్ వంటి సంస్కరణల ద్వారా పెట్టుబడిదారుల్లో పెరిగిన నమ్మకమే రాష్ట్రాన్ని టాప్ ప్లేస్‌కు చేర్చడంలో కీలకంగా నిలిచిందని వివరించారు. కేవలం 18 నెలల్లో ఏపీకి రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 26 లక్షల ఉద్యోగ అవకాశాలను తమ ప్రభుత్వం తీసుకువచ్చిందని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

## ఎన్నికలకు ముందే మహాయుతి దూకుడు

ఈ కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ఉపసంహరణ పక్రియ శుక్రవారంతో ముగిసింది. ఈ క్రమంలో ప్రత్యర్థి పార్టీలకు చెందిన పలువురు అభ్యర్థులు పోటీ నుంచి వైదొలిగారు. దీంతో పలు స్థానాల్లో పోటీ లేకుండానే విజయం లభించింది. ఇందులో భాజపా 44, ఏక్‌నాథ్ శిందే నేతృత్వంలోని శివసేన పార్టీకి 22, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ రెండు స్థానాలు గెలుచుకున్నాయి. ఈ ఏకగ్రీవ విజయాలపై అధికార ప్రభుత్వం ఆనందం వ్యక్తంచేసింది. ఈ విజయాలపై శివసేన పార్టీ (ఉద్ధవ్ ఠాక్రే) స్పందిస్తూ.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వంటి కేంద్ర సంస్థలను అడ్డుగా పెట్టుకొని ప్రతిపక్ష అభ్యర్థులను బెదిరించడం, లంచం ఇవ్వడంతో ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కారని ఆరోపించింది. ఇక, బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు 28 కార్పొరేషన్లకు జనవరి 15న ఎన్నికలు జరగనున్నాయి.

# శ్రీశైలం దేవస్థానంలో మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్షా సమావేశం



**శ్రీశైలం జనవరి 03(నంది పత్రిక)** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 08వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరుగనున్నాయి. మహాశివరాత్రి పర్వదినం ఫిబ్రవరి 15తేదీన రానున్నది. 11 రోజులపాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించేందుకు కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, దేవస్థానం యూనిట్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి మరియు జిల్లా యంత్రాంగ సహాయ సహకారాలతో, ధర్మకర్తల మండలి సహకారంతో మహాశివరాత్రి ఏర్పాట్లన్నీ కూడా పకడ్బందీగా చేయాలన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల వారీగా బ్రహ్మోత్సవ ఏర్పాట్లకు సంబంధించిన అంశాలను కూలంకుషంగా చర్చించారు. ఆయా విభాగాధిపతులకు, పర్యవేక్షకులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అన్ని విభాగాలు కూడా ఇప్పటికే రూపొందింపజేసుకున్న ప్రణాళికను అనుసరించి ఏర్పాట్లన్నీ సకాలంలో పూర్తి చేయాలన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 8న ప్రారంభమవుతున్నప్పటికీ భక్తులు ముందస్తుగానే క్షేత్రానికి చేరుకునే అవకాశం ఉందన్నారు. అందుకే శివరాత్రి పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా పనులు పూర్తి నాణ్యతతో ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా అన్ని విభాగాలు కూడా సమిష్టిగా పరస్పర సమన్వయంతో ఉత్సవ నిర్వహణలో విధులు నిర్వహించాలన్నారు. గత సంవత్సరం కంటే కూడా ఈ సంవత్సరం భక్తులరద్దీ పెరిగే అవకాశం ఉందన్నారు. అందుకే అన్నీ ఏర్పాట్లు కూడా గత సంవత్సరం కంటే కూడా అధికస్థాయిలో చేయాలన్నారు. ముఖ్యంగా గత సంవత్సరం కంటే కూడా ప్రతీచోట కూడా అవకాశం మేరకు 20 నుండి30 శాతం దాకా అదనపు ఏర్పాట్లు ఉండాలన్నారు. పాదయాత్రతో వచ్చే భక్తుల సౌకర్యార్థం నాగలూటి, పెద్దచెరువు, భీమునికొలను, కైలాసద్వారం, సాక్షిగణపతి మొదలైనచోట్ల చేయాల్సిన ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అటవీశాఖ వారి సహకారంతో నడకదారిలో వచ్చే భక్తులకు ఆయా ఏర్పాట్లను కల్పించాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. మహాశివరాత్రికి వచ్చే భక్తులు సేద తీరేందుకు ఆరుబయలు ప్రదేశాలలో విశాలమైన ప్రాంగణం ఉండేటట్లుగా పైప్‌పెండాల్స్, షామియానాలు మొదలైనవాటిని వీలైనంత ఎక్కువ విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలన్నారు. వీటివద్ద తగినంత విద్యుద్దీపాల ఏర్పాట్లు ఉండాలన్నారు. ముఖ్యంగా క్యూలైన్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. క్యూలైన్లన్నీ దృఢంగా ఉండేవిధంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ప్రజాసౌకర్యాలకు ( మూత్రశాలలు మరియు మరుగుదొడ్లు) అవసరమైన అన్ని మరమ్మతులు చేయించి వినియోగంలోకి వచ్చేవిధంగా తగు ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ మరియు పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సమయంలో మంచినీటిసరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. రోజువారి నీటిసరఫరా సామర్థ్యాన్ని, బ్రహ్మోత్సవాలలో క్షేత్రానికి వచ్చే భక్తులరద్దీని బేరీజు వేసుకుంటూ తగు ముందస్తు జాగ్రత్తలో నీటిసరఫరా ఏర్పాట్లు ఉండాలన్నారు. క్షేత్రపరిధిలో అవసరమైనచోట్ల అదనపు కుళాయిలను కూడా ఏర్పాటు చేయాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పట్ల తగు ముందస్తు ఏర్పాట్లు ఉండాలన్నారు. గతంలో వలనే క్షేత్రపరిధిని జోన్లుగా, సెక్టార్లుగా విభజించి, ఎప్పటికప్పుడు చెత్తాచెదారాన్ని తొలగించే విధంగా పారిశుద్ధ్య ఏర్పాట్లు ఉండాలన్నారు. పార్కింగు ఏర్పాట్లు, సామాన్ల భద్రపరుచుగది, ట్రాఫిక్ నియంత్రణ మొదలైన అంశాలపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, భద్రతా విభాగం ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. గత సంవత్సరం కంటే కూడా ఈసారి అదనపు ప్రదేశాలలో పార్కింగ్ ఏర్పాట్లు ఉండాలన్నారు. పార్కింగ్ ప్రదేశాల వివరాలు స్పష్టంగా తెలిసేవిధంగా సూచికబోర్డులు అధికసంఖ్యలో ఉండాలన్నారు. అదేవిధంగా పాతాళగంగలో కూడా అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. ముఖ్యంగా పాతాళగంగలో సేఫ్టీమెష్ (రక్షణ కంచె), పాతాళగంగలో మహిళలు దుస్తులు మార్చుకునేందుకు అవసరమైన గదుల ఏర్పాట్లు, పాతాళగంగమెట్లమార్గంలో అవసరమైన మరమ్మతులు మొదలైనవాటిపట్ల శ్రద్ధ కనబర్చాలన్నారు. భక్తులరద్దీకనుగుణంగా అన్నప్రసాదవితరణ ఏర్పాట్లు ఉండాలన్నారు. క్షేత్రపరిధిలో అన్నదానం చేసే స్వచ్ఛందసేవా సంస్థలకు దేవస్థానం పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. గత సంవత్సరం లడ్డు ప్రసాదాల వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సారి తగినన్నీ లడ్డు ప్రసాదాలను సిద్ధం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం వున్న కౌంటర్లకు అదనంగా మరో 20 లడ్డుకౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. మొత్తం 30 లడ్డు ప్రసాదాలకౌంటర్లు అందుబాటులో ఉంచాలన్నారు.

# విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి



**కృషి, పట్టుదల, తపనతోనే విజయ శిఖరాలకు చేరుకోవచ్చు**

**ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

**నంద్యాల బ్యూరో, జనవరి 03(నంది పత్రిక):–** విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని కృషి, పట్టుదల, నేర్చుకోవాలనే తపనతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రం సమీపంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్‌ను కలెక్టర్ సందర్శించారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా పదో తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్‌ను స్వయంగా పరిశీలించి, పాఠ్యాంశాలపై విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులతో కలిసి పాఠ్యాంశాలను చదివించి వారి అభ్యసన స్థాయిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవసరమైన సూచనలు, సలహాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో సమావేశమై, రాబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాను రాష్ట్రస్థాయిలో ఉత్తమంగా నిలబెట్టాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థుల అభ్యసన విధానంపై జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నేటి రోజుల్లో విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతున్న నేపథ్యంలో ముందుండాలంటే సరైన ప్రణాళికతో పట్టుదలగా చదవాలని సూచించారు. నేర్చుకోవాలనే తపనతో పాటు సానుకూల దృక్పథం కూడా అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. ఏ అంశం అర్థం కాకపోతే ఉపాధ్యాయులను నిర్భయంగా ప్రశ్నించి తెలుసుకునే తత్వం అలవర్చుకోవాలని, తద్వారా పరీక్షల్లో మెరుగైన మార్కులు సాధించవచ్చని అన్నారు. సబ్జెక్టులను యాంత్రికంగా కాకుండా వాటి సారాంశాన్ని లోతుగా అవగాహన చేసుకొని పాఠ్యపుస్తకాలను పఠనం చేయడం ద్వారా ఉన్నత విద్యకు పునాది పడుతుందని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. అలాగే జిల్లాలోని 281 పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు అన్ని శాఖల అధికారులను నియమించి నిరంతర పర్యవేక్షణలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే తనకు కేటాయించిన ఏపీ మోడల్ స్కూల్ ను సందర్శించి విద్యార్థులతో అభ్యాసన పద్ధతులపై ముచ్చటించడం జరిగిందన్నారు. అనంతరం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. అలాగే జిల్లా స్థాయి స్పెల్ బీ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు లోకేష్, షారా లను మోమెంటో, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ జనార్దన్ రెడ్డి, ఎస్ఎస్ఏ పీఓ నిత్యానంద రాజు, పాఠశాల ప్రిన్సిపల్ పి.ఎన్. మల్లికార్జునప్పతో పాటు ఇతర అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజా వేదిక షెడ్యూల్...




**విజయవాడ జనవరి 03 (నంది పత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశానుసారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ప్రతి రోజు ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించబడుతుంది. ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుంది. ప్రతి శుక్రవారం ప్రతి నియోజకవర్గంలో సంబంధిత శాసనసభ్యుల ఆధ్వర్యంలో గ్రీవెన్స్ నిర్వహించబడుతున్నందున ఎన్టీఆర్ భవన్‌లో ప్రతి శుక్రవారం ఎటువంటి గ్రీవెన్స్ నిర్వహించబడదు. 14, 15, 16 తేదీల్లో భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు, 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆ రోజుల్లో కూడా ఎటువంటి గ్రీవెన్స్ నిర్వహించబడదు. కావున ప్రజలు గమనించగలరు.

**రేపటి నుండి ప్రజావేదికలో పాల్గొనే నాయకుల షెడ్యూల్**

03/01/2026 మంత్రివర్యులు శ్రీ డోలా బాల వీరాంజినేయ స్వామి గారు, ఏపీ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ శ్రీ గోనుగుంట్ల కోటేశ్వరరావు గారు 05/01/2026 మంత్రివర్యులు శ్రీ నిమ్మల రామానాయుడు గారు, ఏపీ ఆగ్రోస్ చైర్మన్ శ్రీ కొనకళ్ళ నారాయణ గార 06/01/2026 మంత్రివర్యులు శ్రీ కొలుసు పార్థశారథి గారు, ఏపీ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ శ్రీ బత్తుల తాతయ్య బాబు గారు 07/01/2026 – మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారు, మాజీ ఎమ్మెల్సీ, కేంద్ర కార్యాలయ కార్యదర్శి శ్రీ పర్చూరి అశోక్ బాబు గారు 08/01/20256– మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు, మండలి చీఫ్ విప్ శ్రీమతి పంచుమర్తి అనురాధ గారు, డీసీసీబీ చైర్మన్ శ్రీ నెట్టం రఘురాం గారు 10/01/2026 – మంత్రివర్యులు శ్రీ వాసంశెట్టి సుభాష్ గారు, ఏపీ ఆగ్రో ఔదీ చైర్మన్ శ్రీ వెంకట శివుడు యాదవ్ గారు 12/01/2026 – మంత్రివర్యులు శ్రీ టీజీ భరత్ గారు, ఏపీ ఐఐ చైర్మన్ శ్రీ మన్నవ మోహనకృష్ణ గారు 13/01/2026 – మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారు, మాజీ ఎమ్మెల్సీ, కేంద్ర కార్యాలయ కార్యదర్శి శ్రీ పర్చూరి అశోక్ బాబు గారు 17/01/2026 – మంత్రివర్యులు శ్రీ కొల్లు రవింద్ర గారు, ఏపీ వీ ఔదీ చైర్మన్ శ్రీ పెల్లకూరు శ్రీనివాసులు రెడ్డి గారు 19/01/2026 – మంత్రివర్యులు శ్రీ ఎన్ఎండి ఫరూక్ గారు, ఏపీ గౌడ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ వీరంకి గురుమూర్తి గారు 20/01/2026 – మంత్రివర్యులు శ్రీమతి ఎస్ సవిత గారు, ఏపీ హజ్ కమిటీ చైర్మన్ శ్రీ షేక్ హసన్ భాష గారు 21/01/2026 – మంత్రివర్యులు శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు, ఎమ్మెల్సీ శ్రీ బీదా రవిచంద్ర గారు 22/01/2026 – మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ గారు, మాజీ ఎమ్మెల్సీ, కేంద్ర కార్యాలయ కార్యదర్శి శ్రీ పర్చూరి అశోక్ బాబు గారు 24/01/2026 – మంత్రివర్యులు శ్రీ కొండపల్లి శ్రీనివాస్ గారు, ఎమ్మెల్సీ శ్రీ పేదాబత్తుల

రాజశేఖర్ గారు 27/01/2026 – మంత్రివర్యులు శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారు, ఎమ్మెల్సీ శ్రీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారు 28/01/2026 – మంత్రివర్యులు శ్రీ పొంగూరు నారాయణ గారు, మాజీ ఎమ్మెల్సీ, కేంద్ర కార్యాలయ కార్యదర్శి

శ్రీ పర్చూరి అశోక్ బాబు గారు 28/01/2026 – మంత్రివర్యులు శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి గారు, కాకినాడ పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు శ్రీ జ్యోతుల నవీన్ కుమార్..

# చుంచులూరులో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**మద్రిపాడు జనవరి 03నంది పత్రిక :** భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను చుంచులూరు ఉన్నత పాఠశాల నందు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులు సునీత,రహిమ లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్ మాట్లాడుతూ మనదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అనీ,వారు మహిళా విద్య కోసం ఎంతగానో కృషి చేశారని,వారి జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంధత్వాన్ని జయించి విద్యా రంగంలో ఆదర్శంగా నిలిచిన ప్రిన్సిపాల్





**మద్రిపాడు జనవరి 03నంది పత్రిక :** పుట్టుకతోనే చూపు లేని అంధుడైనా, అసాధారణమైన సంకల్పబలం, అచంచలమైన కార్యదీక్షతో విద్యా రంగంలో తనదైన ముద్ర వేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు నందవరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ. చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయిన ఆయన, జీవితంలో ఎదురైన ప్రతీ అడ్డంకిని ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగారు. తిరుపతిలోని అంధుల పాఠశాలలో తన విద్యా ప్రయాణాన్ని ప్రారంభించి డిగ్రీ , అనంతరం బీఈడీ మరియు పీజీ లను పూర్తిచేసి,విద్యారంగంలోకి అడుగుపెట్టి మోడల్ స్కూల్లో అధ్యాపకుడిగా సేవలందించిన ఆయన, ప్రస్తుతం మద్రిపాడు మండలం నందవరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా చక్కగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తన వైకల్యాన్ని ఎప్పుడూ అడ్డంకిగా భావించకుండా, ఉపాధ్యాయులతో కలిసిమెలసి పనిచేస్తూ పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఆధునిక బోధనా విధానాలు, క్రమశిక్షణ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో నందవరం మోడల్ స్కూల్‌ను ఒక ఆదర్శ విద్యాసంస్థగా తీర్చిదిద్దుతున్నారు. విద్యార్థులకు ప్రేరణగా, ఉపాధ్యాయులకు మార్గదర్శిగా నిలుస్తున్న లక్ష్మీనారాయణ నేడు సమాజమంతా గర్వపడే వ్యక్తిగా నిలిచారు. అంధత్వం ఒక అడ్డంకి కాదని, ఆత్మవిశ్వాసం ఉంటే ఏ శిఖరాన్నైనా అధిరోహించవచ్చని నిరూపిస్తున్న వారి జీవన ప్రయాణం అనేక మందికి స్ఫూర్తిదాయకంగా మారింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు,అధ్యాపకులు,ఇతర సిబ్బంది వారిని అభినందిస్తూ నూతన సంవత్సర సందర్భంగా ఘనంగా సత్కరించి,వారి జీవితాన్ని ప్రతిబింబించే విధంగా రూపొందించిన సన్మాన పత్రాన్ని బహుకరించారు.

# ఘనంగా సావిత్రి బాయి పూలే 195 వ జయంతి వేడుకలు



**నంద్యాల ప్రతినిధి. జనవరి 03. (నంది పత్రిక ):** మోడల్ ప్రైమరీ స్కూల్, రాయమాల్పురం పాఠశాలలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త ఐనా సావిత్రి బాయి పూలే జయంతి కి ఆమె పటానికి ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్ నాయక్ పూలమాల వేసి ప్రసంగిస్తూ తనభర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేశారని, స్త్రీల విద్యావ్యాప్తికి కృషి చేసి మంచి ఉపాధ్యాయురాలిగా పేరు పొందారని తెలిపారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర కందుకూరి పురస్కార గ్రహీత శంభు ప్రసాద్ మాట్లాడుతూ1850 లో వితంతువులకు శిరోమండలం చేయడం తీవ్రంగా ఖండించి క్షురకుల చేత పెద్దయెత్తున సమ్మె చెపించారని, ఇలా మంచి ఉపాధ్యాయురాలిగా సామాజిక విప్లవ కారిణిగా పేరు పొందారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓబయ్య అనంత లక్ష్మి సుజాత సత్యవతమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రారంభం సరే... ప్రోటోకాల్ ఉందా?





**ఆదోని ప్రతినిధి, జనవరి 3, నంది న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రజలకు సులువాంతరమైన పరిపాలన అందించేందుకు ఆదోని1, ఆదోని2 మండలాలుగా విభజించిన విషయం పాఠకులకు తెలిసిందే. శనివారం ఉదయం స్థానిక ఎంపీడీవో ఆవరణంలో మండల అధికారుల ఆధ్వర్యంలో నూతన ఆదోని 2 ఎంపీడీవో మండల కార్యాలయాన్ని అధికారులు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు మరియు ప్రోటోకాల్ ఉన్నవారు పాల్గొనాల్సి ఉంది. ఇందులో మండల ఉన్నత అధికారులతో పాటు స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రోటోకాల్ ఉన్నవారు హాజరయ్యారు. ప్రారంభోత్సవాలకు ప్రభుత్వ పరిధిలో ఉంటే అందుకు ప్రోటోకాల్ అధికారులు తప్పనిసరిగా చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుంది. కానీ మన మండల అధికారులు ఏమి పట్టనట్టు ఏకంగా ప్రోటోకాల్ లేకున్న వారితో ప్రారంభించడమే కాకుండా సమావేశంలో ఏ హోదా లేకున్నా కూడా ఆహ్వానించడం అక్కడికి హాజరైన మిగతా ప్రజా ప్రతినిధులు, ప్రజలు అవక్కయ్యారని చెప్పవచ్చు. ప్రోటోకాల్ ప్రకారం ఎవరు ఉంటే వారిని స్టేజ్ పైకి గాని కార్యక్రమాలకు గాని పిలుస్తారు. లేదా వాళ్ల భార్య హోదాలో ఉంటే భర్తను కూడా పిలవడం ఆనవాయితీగా వస్తున్న అంశమే కానీ ఎలాంటి హోదా లేకున్నా కూడా ఇక్కడ స్టేజ్ పై అందర్నీ కూర్చోబెట్టడంతో సమావేశానికి హాజరైన కొంతమంది వైసిపి ముఖ్య నాయకులు ఇదేం రాజకీయం అంటూ బహిరంగంగా చర్చించుకున్నారు. సమావేశంలో ప్రోటోకాల్ ఉన్న అధికారులు ఎలాంటి ప్రోటోకాల్ లేని వారు రావడంతో అధికారులు వెనుక భాగంలో కూర్చోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రభుత్వ కార్యక్రమాలు జరిగేటప్పుడు ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానిస్తే ఎలాంటి సమస్య ఉండదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా అభివృద్ధిలో అందరూ భాగస్వాములు అయితే ఆ మండలాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దవచ్చని ప్రజలు కోరుతున్నారు.

## విద్య ఆశా జ్యోతి సావిత్రిబాయి పూలే 195 వ జయంతి.



**బేతంచెర్ల జనవరి 3 ( నందిపత్రిక )** మహిళా విద్యకు,అణ గారిన వర్గాల అభివృద్ధికి నిరంతరం పోరాడిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతిని బేతంచర్ల పట్టణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్ర పఠానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు తమ జీవితాలలో ఆచరించాలని,విద్యను ఆయుధంగా తీసుకొని,ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాయల సీమ అధ్యక్షుడు బొల్లి మదిలేటి. బీఎస్పీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాయవాది రాముడు.. విలేఖరి జొల్లు మద్దిలేటి. పోల సుబ్బయ్య. బొల్లి రమేష్. బోగోలు వెంకటస్వామి. డాన్స్ మాస్టర్ బెల్లం చైతన్య. అధిక సంఖ్యలో యువకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపిని వీడి వైసీపీ లోకి చేరిక.



**బేతంచెర్ల జనవరి 3 ( నందిపత్రిక)** పాలక ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత మొదలైందని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. శనివారం నాడు బేతంచెర్ల పట్టణంలోని వైసిపి పార్టీ కార్యాలయంలో యంబాయి గ్రామ సర్పంచ్ యుగంధర్ రెడ్డి, ఉప సర్పంచ్ భోగేశ్వరప్ప ఆధ్వర్యంలో, టీడీపీ నుంచి వైసీపీలో చేరిన బొక్కల రామకృష్ణ, నాగన్న, మాబు, కృష్ణ, తిరుపాలు.వీరికి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వైసీపీ కండువాలు వేసి,సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. జగనన్న నాయకత్వంపై నమ్మకంతోనే, ఇతర పార్టీల నుంచి,వైసీపీలోకి వలసలు పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ( ఎంపిపి ) బుగ్గన నాగభూషణం రెడ్డి, బేతంచెర్ల మండల వైసీపీ సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి, గొరుమాను కొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, యంబాయి గ్రామ వైసిపి నాయకులు ధరణి కుమార్, గోపాల్, బ్రహ్మం, యోగి, చంద్రశేఖరప్ప, వెంకటరాముడు, గౌండ భాష తదితరులు పాల్గొన్నారు.

## మేలైన యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు.



**రుద్రవరం ప్రతినిధి జనవరి 03 (నంది పత్రిక):** రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు అని వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. శనివారం మండలంలోని తిమ్మనపల్లి గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబీ సీజన్ కి సంబంధించి తిమ్మనపల్లె గ్రామంను ఎన్నుకోవడం జరిగినది,పెట్టుబడి తగ్గించి మేలైనా యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి సాధించే మెలకువల గురించీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, ఏపీ సి ఎన్ ఎఫ్ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జాలర్లకు లైఫ్ జాకెట్లు పంపిణీ చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని సిద్ధేశ్వరం, జానాలగూడెం, సంగమేశ్వరం గ్రామాలకు చెందిన కృష్ణానదిపై ఆధారపడి జీవిస్తున్న జాలర్లు 30 మందికి లైఫ్ జాకెట్లను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పంపిణి చేశారు శనివారం నందికొట్కూరు పట్టణం లోని బైరెడ్డి రాజశేఖరరెడ్డి స్వగృహంలో మర బోటు నిర్వహణ సహాయకులకు గెయిల్ ఇండియా లిమిటెడ్ సి ఎస్ ఆర్ నిధుల సహకారంతో దాదాపు రూ.లక్ష విలువ చేసే 30 లైఫ్ జాకెట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దేశ్వరం, సంగమేశ్వరం, జానాల గూడెం బల పాలతిప్పి గ్రామాల జాలర్లు వెంకటేశ్వర్లు, తిక్కస్వామి, సాలన్న, దాసరి వెంకటేష్, దేవ దాసు, చెన్నయ్య, శేఖర్, మౌలాలి, గుడ్డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## రూ 2.50 కోట్ల నిధులతో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ.



**రుద్రవరం ప్రతినిధి జనవరి 03 (నంది పత్రిక):** రుద్రవరం మండలం తిప్పారెడ్డిపల్లె సమీపంలో సుమారు రూ. 2.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం పనులకు శనివారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రుద్రవరం మండలం పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి ఉందని, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ సమస్యలతో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, ఓవర్ లోడ్ సమస్య కారణంగా పగటిపూట పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా జరగలేదని గుర్తుచేశారు. ఈ కొత్త సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడం వల్ల సుమారు 20 వేల మంది వినియోగదారులకు, ముఖ్యంగా రుద్రవరం, ఆలమూరు ప్రాంతాల రైతులకు సాగునీటి సరఫరాలో విద్యుత్ కష్టాలు తీరుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే 3 నుండి 4 నెలల్లో ఈ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సబ్‌స్టేషన్ నిర్మాణానికి సహకరించిన అధికారులకు, భూమిని అందించిన రైతులకు ఎమ్మెల్యే ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్సీ సుధాకర్ కుమార్, డిఈ శ్రీనివాసులు రెడ్డి, ఏడిఈ శ్రీనివాసులు, ఏఈ రాజశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, పర్యవేక్షణ అధికారి సుబ్రమణ్యం, మండల టీడీపీ నాయకులు ఎల్వీ రంగయ్య, ఎర్రం ప్రతాప్ రెడ్డి, అల్లాడి శేఖర్, బండారు బాలరాజు, పక్కిరయ్య గౌడ్, పేరూరు రామనాథరెడ్డి, బాచేపల్లి పత్తి నారాయణ, గాంధీ బండల శ్రీనివాసులు, నాగేంద్ర పలువురునాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## రీ సర్వే పూర్తి అయిన గ్రామాలలో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తాం

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

**గణపవరంచీఫ్ బ్యూరో: జనవరి 3నంది పత్రిక** రీ సర్వే పూర్తి అయిన గ్రామాలలో భూమి రికార్డుల్లో తప్పులను సరిచేసి రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను అర్హులైన వారికి పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు గణపవరం మండలంలోని సిహెచ్ అగ్రహారం చిలకంపాడు స్కూలు వద్ద శనివారం ఏర్పాటుచేసిన మీ భూమి మీ హక్కు పట్టాదారు పాస్ పుస్తకములు పంపిణీ కార్యక్రమంనకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఉంగుటూరు నియోజకవర్గం శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని 20 మందికి పట్టాదారు పాస్ పుస్తకములు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రీ సర్వే పూర్తి చేసిన గ్రామాలలో భూ రికార్డుల తప్పులు సరిచేసి మీ భూమి మీ హక్కు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అర్హులైన వారికి అందజేయడం జరుగుతుందన్నారు. జనవరి 2వ తేదీన ప్రారంభించిన ఈ కార్యక్రమం 9వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా రీసర్వే పూర్తి చేసుకున్న గ్రామాలలో ముందుగా షెడ్యూల్ లో ప్రకటించిన తేదీల ప్రకారం గ్రామ సభలు నిర్వహించి ప్రజాప్రతినిధుల సమక్షంలో కొత్త పట్టాదారు పాస్ పుస్తకములు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ సేవలను ప్రజల ముంగిటికే వచ్చి అందిస్తున్నట్లు తెలిపారు. పాత పట్టాదారు పాస్ పుస్తకములను సంబంధిత రెవెన్యూ అధికారులకు అందజేసి కొత్త పాస్ పుస్తకములను పొందాలని సూచించారు. మీకు సంబంధించిన వివరాలు సరిగా ఉన్నవా లేవా అని పరిశీలించుకోవాలని, తద్వారా తప్పులు ఏమైనా ఉంటే సరిచేయించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. రీ సర్వేలో రికార్డుల తప్పులను సరిచేసి నాణ్యమైన పట్టాదారు పాస్ పుస్తకములను తయారుచేసి ప్రభుత్వ లక్ష్యంగా నూతన పట్టాదారు పాస్ పుస్తకములను అందజేస్తుందని దీనికి ఎటువంటి రుసుము చెల్లించిన అవసరం లేదని అన్నారు. రెవిన్యూ సేవలన్నీ గ్రామస్థాయిలో అందించడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉంగుటూరు శాసనసభ్యులు పత్సపట్ల ధర్మరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతులు అన్ని విధాల సంతోషంగా ఉన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులు పక్షపాతిగా పనిచేస్తుందని అన్నారు. రైతులను అన్ని విధాల ఆదుకొని పూర్తి సహకారం అందిస్తుందన్నారు. రీ సర్వేలో గత ప్రభుత్వాల్లో జరిగిన తప్పిదాలను సరిచేసి మీ భూమి మీ హక్కు పట్టాదారు పాసు పుస్తకములను ప్రభుత్వం అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ వై కె వి అప్పారావు, డిటి విజయరత్నం, వీఆర్వో మాలతి, ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**రుద్రవరం ప్రతినిధి జనవరి 03 (నంది పత్రిక):** ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ప్రముఖ సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మరియు పురుష ఉపాధ్యాయ బృందం కలిసి, పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయులందరినీ శాలువాలతో ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. అనంతరం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వరరావు మాట్లాడుతూ, అణగారిన వర్గాల కోసం మరియు మహిళా విద్య కోసం ఆమె చేసిన పోరాటం మరువలేనిదని, ఆమె ఆశయాలను ఆచరణలో పెట్టడమే మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. విద్యా రంగంలో మహిళా ఉపాధ్యాయులు పోషిస్తున్న పాత్ర ప్రశంసనీయమని వెల్లడించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.లను ఆదేశించారు. సబ్‌స్టేషన్ నిర్మాణానికి సహకరించిన అధికారులకు, భూమిని అందించిన రైతులకు ఎమ్మెల్యే ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్సీ సుధాకర్ కుమార్, డిఈ శ్రీనివాసులు రెడ్డి, ఏడిఈ శ్రీనివాసులు, ఏఈ రాజశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, పర్యవేక్షణ అధికారి సుబ్రమణ్యం, మండల టీడీపీ నాయకులు ఎల్వీ రంగయ్య, ఎర్రం ప్రతాప్ రెడ్డి, అల్లాడి శేఖర్, బండారు బాలరాజు, పక్కిరయ్య గౌడ్, పేరూరు రామనాథరెడ్డి, బాచేపల్లి పత్తి నారాయణ, గాంధీ బండల శ్రీనివాసులు, నాగేంద్ర పలువురునాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన తాసిల్దార్

### నంది న్యూస్ ఎఫెక్ట్...



**ఆదోని ప్రతినిధి, జనవరి 3, నంది న్యూస్ :** పాస్ పుస్తకాల పంపిణీలో ఓ యువ నాయకుడు అత్యుత్సాహం అనే నంది పత్రికలో వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. కర్నూల్ జిల్లాలోని ఓ నియోజకవర్గంలో ఉన్న ఓ గ్రామంలో అధికారం మాది మేమేం చెప్తే అదే వినాలంటూ దబాయించిన యువ నాయకుడికి తాసిల్దార్ చురుకలు అందించారు. ఇది మంచి పద్ధతి కాదు ప్రభుత్వం అందరిది మరి ముఖ్యంగా ప్రజల అభివృద్ధి కోసమే ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నామని తెలిపారు. అభివృద్ధిలో భాగమైతే ముందుకు తీసుకువెళ్తాం గానీ రైతన్నలకు ఇబ్బందికరంగా మారితే మాత్రం చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం తాసిల్దార్ నంది పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా సరే ప్రోటోకాలకు అనుగుణంగా కార్యక్రమాల్లో పాల్గొనాలని తెలిపారు. ఇలాంటి ఘటనలు ఇకముందు జరగకుండా చూసుకుంటామని తాసిల్దార్ వివరించారు. ఆ గ్రామంలో టెక్నికల్ ఇష్యూ ఉన్నందున ఎక్కడ టవర్ వస్తే అక్కడ పంపిణీ చేసినట్లు తాసిల్దార్ పేర్కొన్నారు. కానీ నిన్న జరిగిన ఈ సంఘటన ఆ గ్రామంలో ప్రజలు బహిరంగంగా ఇలా చేయడం మంచి పద్ధతి కాదని చర్చించుకున్నట్లు తెలుస్తుంది.

## పెద్ద దేవాళాపురంలో డిప్యూటీ ఎంపిడిఓ

**బండిఆత్మకూరు నందిపత్రిక జనవరి 3:** బండిఆత్మకూరు మండల పరిషత్తు డిప్యూటీ ఎంపి డి ఓ పురుషోత్తం శనివారం పెద్దదేవళపురం గ్రామాన్ని సందర్శించారు.గ్రామంలో ఐ వి ఆర్ ఎస్ (ఇంటరయాక్టీవ్ వెరిఫికేషన్ రెస్పాన్స్ సిస్టం) ద్వారా 100 శాతం ఫిర్యాదులు వెళ్లాయి. ఈ నేపథ్యంలో డిప్యూటీ ఎంపిడిఓ పంచాయితీ కార్యాలయాన్ని సందర్శించారు. ఐవిఆర్ ఎస్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సదరు కాల్స్ పై జీరో శాతం వచ్చేలా కృషి చెయాలని సచివాలయం సిబ్బందికి విజ్ఞప్తి చేశారు. అనంతరం భోజనం గ్రామాన్ని ఆయన సందర్శించారు. స్వామిత్ర సర్వే గురించి వాకబు చేశారు. స్పెషల్ శానిటేషన్ గురించి శ్రద్ద తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.



## ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్ట్రీట్ వెండర్ గొడుగు పంపిణీ

**ములుగు జిల్లా బ్యూరో ,జనవరి 03( నంది పత్రిక )** ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా, వెంకటాపూర్ మండల కేంద్రంలో స్ట్రీట్ వెండర్ నీడనిచ్చే లయన్స్ గొడుగుల ను ములుగు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ములుగు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రోడ్లపై కూరగాయలు, పండ్లు, ఇతర వస్తువులు అమ్ముకునే వ్యాపారులకు లయన్స్ పెద్ద గొడుగులు వారికి వర్షానికి తడవకుండా, వేసవి కాలంలో నీడకు వీధి వ్యాపారులకు ఉపయోగపడతాయని అన్నారు. లయన్స్ సభ్యుల సహకారంతో ఇక ముందు కూడా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ క్లబ్ ,సెక్రటరీ లయన్ చుంచు రమేష్, ఫాస్ట్ ప్రెసిడెంట్స్ మెరుగు రమేష్, లయన్ నరేడ్ల భాస్కర్, లయన్ ఇప్పకాయల ఉదయ్ , ములుగు లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.



# అన్నదాతకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



## రైతు శ్రేయస్సే తమ ప్రభుత్వ ధ్యేయం

## కర్నూలు, కడప జిల్లాలకు చెందిన 37,752 మంది రైతులకు 50,000 చొప్పున రూ.128.33 కోట్లు రూపాయలు నేరుగా రైతుల ఖాతాల్లో జమ

## కర్నూలు జిల్లాలోనే 31,352 మంది రైతులకు రూ.99.92 కోట్లు జమ

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు

**కర్నూలు, నంది పత్రిక.....**రైతు శ్రేయస్సే తమ ప్రభుత్వ ధ్యేయం అని, రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అన్నదాతకు అండగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.కోడుమూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉల్లి పంట సాగు చేసి నష్టపోయిన రైతులకు పరిహారం అందించే కార్యక్రమంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, టి.జి.భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షాలు రావడం వల్ల రైతులు తీవ్రమైన పంట నష్టం, ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు.. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుల సంక్షేమం, వారిని ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యంగా రైతుల కష్టాలను తీర్చడానికి ప్రభుత్వం సుమారు రూ.130 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.. ఉల్లి రైతులకు హెక్టారుకు రూ. 50,000 ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం జరిగిందని, చెప్పిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ మాత్రం ఆలోచించకుండా వెంటనే దాదాపు రూ. 130 కోట్లు మంజూరు చేశారన్నారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నపూర్ణ అని, రాష్ట్ర అభివృద్ధికి నీటి పారుదల, వ్యవసాయ రంగాలు అత్యంత కీలకమన్నారు..2014-2019 కాలంలో వ్యవసాయ, ఇరిగేషన్ రంగాలకు "స్వర్ణ యుగం"గా మంత్రి అభివర్ణించారు.. ఆ సమయంలో దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేవలం ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసమే రూ. 50 వేల కోట్ల ఖర్చు చేసి శరవేగంతో ముందుకు తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు..వ్యవసాయ రంగం లో 7-8 % ఉన్న జిడిపి ని 17 శాతం వరకు తీసుకొని వెళ్లి దేశంలోనే వ్యవసాయ రంగం అగ్రగామిగా నిలిచిందన్నారు.. 2019 తర్వాత వచ్చిన ప్రభుత్వం ఈ రెండు ముఖ్యమైన శాఖలను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు...గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో ఇరిగేషన్ రంగానికి ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదన్నారు..

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ నాలుగు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి ఒక్క ఎకరాకు నీరిచ్చే విధంగా ఇరిగేషన్ రంగాన్ని ముందుకు తీసుకెళ్తాం అన్నారు.. ఎవరూ ఊహించని విధంగా బంపర్ క్రాప్ (అధిక దిగుబడి) వచ్చినందుకు వ్యవసాయ శాఖ మంత్రిగా తాను చాలా సంతోషిస్తున్నానన్నారు. . కానీ పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేక రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. తాను వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యత తీసుకున్న తర్వాత మొట్టమొదటిగా మిరప పంటకు ధర పడిపోయిందని, కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకుని 'మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్' ఏర్పాటు చేసి, మార్కెట్‌ను స్థిరీకరించి మిర్చి రైతులను ఆదుకున్న ప్రభుత్వం తమది అని మంత్రి పేర్కొన్నారు. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఏదైతే కోకో పంట అని ధర పడిపోతే, కేజీ కి రూ.50 రాష్ట్ర ప్రభుత్వమే ఇచ్చి కోకో రైతులకు రూ.15 నుండి 20 కోట్ల దాకా ఖర్చు చేశామన్నారు. అదే విధంగా ప్రకాశం జిల్లాలో పొగాకు రైతుల కోసం రూ. 12 వేల గిట్టుబాటు ధర కల్పించి, రూ.300 కోట్లు ఖర్చు చేశామన్నారు. చిత్తూరు జిల్లాలో మామిడి రైతులు 12 రూపాయల ధరను నిర్ణయించి, అందులో 4 రూపాయలు ప్రభుత్వం భరిస్తుందని, మిగిలిన 8 రూపాయలు పరిశ్రమల వారు చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, చెప్పినట్లుగానే ప్రభుత్వం 4 రూపాయలను నేరుగా రైతుల ఖాతాల్లో చేసిందన్నారు..ఉల్లి రైతుల విషయానికి వస్తే, కేంద్ర ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యం అని ప్రకటించినప్పుడు హెక్టారుకు 17,500 రూపాయలు ప్రభుత్వం ఇస్తారని, కానీ మన ముఖ్యమంత్రి మరో అడుగు ముందుకేసి దానికి 7,500 రూపాయలు కలిపి మొత్తం 25,000 రూపాయలు హెక్టారుకు ఉల్లి రైతులకు అందించారన్నారు.. కానీ ఈ ఏడాది కర్నూలు జిల్లాలో అనుకోని ప్రకృతి వైపరీత్యం వల్ల రైతులు పెట్టుబడి పెట్టి చాలా నష్టపోయారన్నారు. కిలో ఉల్లిపాయలను 12 రూపాయల చొప్పున కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాం అన్నారు. అప్పటికే భారీ వర్షాలు కురుస్తున్నాయి, పంట పాడైపోతుందన్న ఆందోళనతో, రైతులు అపరిపక్వంగా ఉన్న ఉల్లిని కూడా మార్కెట్‌కు తీసుకురావడం ప్రారంభించారని, ఇది కేవలం రబీ సీజన్‌తో ముగిసే సమస్య కాదని, ఖరీఫ్ సీజన్ ప్రారంభమైతే పరిస్థితి మరింత కష్టతరంగా మారుతుందని, సరైన ప్రణాళిక లేకపోతే రైతులు భారీగా నష్టపోతారని సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లగా ఆయన వెంటనే స్పందిస్తూ, 'మనకు రైతులే ప్రాధాన్యత' అని చెప్పారు. ఇప్పటివరకు హెక్టారుకు 25,000 రూపాయల పరిహారం ఇచ్చేవాళ్లం, కానీ ఇప్పుడు ఒక చరిత్ర సృష్టించబోతున్నాంమరో 25,000 కలిపి, హెక్టారుకు మొత్తం 50,000 రూపాయలను ఉల్లి రైతులకు అందిస్తున్నాం అని ముఖ్యమంత్రి చెప్పారన్నారు. చెప్పినట్లుగా ఈ రోజు 130 కోట్ల రూపాయలను నేరుగా మీ ఖాతాల్లో జమ చేస్తున్నాం అన్నారు..గత ప్రభుత్వం వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించి ఏ కార్యక్రమం చేపట్టలేదని, తమ ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ, డ్రిప్ ఇరిగేషన్ లాంటి కార్యక్రమాలు చేశామన్నారు. గత ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ కింద 2,200 కోట్లు బడ్జెట్ కేటాయించి, 5 సంవత్సరాల్లో కేవలం 1400 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు. మన ప్రభుత్వంలో 2025-26లో ఎప్పుడైనా ధరలు తగ్గిపోతే ప్రభుత్వం కొనుగోలు చేయాలని బడ్జెట్‌లో 300 కోట్ల రూపాయలు పెట్టామని, కానీ 300 కోట్ల రూపాయలు ఖర్చు చేసి పొగాకు కొన్నామని, మామిడికి 270 కోట్లు ఇచ్చామని, ఈ రోజు ఉల్లి పంట నష్టానికి 130 కోట్లు ఇచ్చామన్నారు. ఎక్కడ ఏ పంటకు నష్టం వచ్చినా, రైతులకు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకున్నామన్నారు... గత ప్రభుత్వం 5 ఏళ్ళలో 1400 కోట్లు ఖర్చు పెడితే చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో 18 మాసాల్లో 1170 కోట్లు మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ కింద ఖర్చు పెట్టి, నేరుగా రైతుల



అకౌంట్లలో వేశామన్నారు.. అన్నదాత సుఖీభవ కింద రెండు విడతలుగా 14000 ఇచ్చాం, ఫిబ్రవరిలో 6000 ఇచ్చి, ఇచ్చిన మాట ప్రకారం 20000 రూపాయలు ఇస్తున్నామన్నారు. గతంలో కంటే పెన్షన్లను గణనీయంగా పెంచామని, కేవలం 18 నెలల కాలంలోనే పెన్షన్ల కోసం సుమారు 50,000 కోట్ల రూపాయలను నేరుగా ప్రజలకు అందించినట్లు తెలిపారు.. మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, 'అన్నదాత సుఖీభవ' పథకం కింద రైతులకు 20,000 రూపాయలు అందిస్తున్నామని, 'స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నామని, ఇచ్చిన హామీ ప్రతి ఒక్కటి నెరవేరుస్తున్నట్లు మంత్రి తెలిపారు.మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలను నెరవేరుస్తూ, అభివృద్ధి లో భాగంగా ఇరిగేషన్ కి ఈ 18 నెలల్లోనే 12 వేల కోట్లు చేశామని, హంద్రీ-నీవా పూర్తి చేసామన్నారు..ప్రధాన మంత్రి సుజల పథకం కింద గత ప్రభుత్వం ఒక్క పైసా వాడుకోకుండా, పథకం ముగిసిపోతుంటే, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆ పథకాన్ని పొడిగించేలా కృషి చేశారన్నారు. 2028 నాటికి ఇచ్చిన మాట ప్రకారం, మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం, ఈ రాష్ట్రంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు ఇచ్చే బాధ్యతని మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్టీ రామారావు గారు తెలుగుదేశం పార్టీని స్థాపించిన తర్వాత, ఉమ్మడి రాష్ట్రంలో, విభజన తర్వాత మొత్తం 12 సార్లు ఉపాధ్యాయ నియామకాలు జరిగితే, అందులో 9 సార్లు ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు గారి హయాంలోనే జరిగాయన్నారు.. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఎటువంటి సమస్యలు లేకుండా 17,000 మంది టీచర్ పోస్టులను భర్తీ చేసి పాఠశాలలకు ఉపాధ్యాయులను నియమించామన్నారు. అదే విధంగా 6,000 మంది పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలను ఇచ్చామని, ఇప్పుడు మళ్ళీ గ్రూప్-2 పోస్టుల నియామకాలు చేపడుతున్నామన్నారు. ప్రైవేట్ ఉద్యోగాలు కూడా రావాలి అంటే రాష్ట్రానికి భారీ పరిశ్రమలు రావాలన్నారు.. 2024లో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిశ్రమలకు మన మీద నమ్మకం కలిగి ఉందన్నారు.. ఒక సర్వే లో ఇచ్చిన ప్రకారం ఫోర్బ్స్ (ఖీశీతీఎవం) అనే అమెరికా పఅంతర్జాతీయ పత్రిక లో ఏ రాష్ట్రంలో పరిశ్రమ పెడితే ఏ ప్రభుత్వం బాగా సహకరిస్తుంది అనే అంశంలో 25 శాతం పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చాయి అంటే ఎన్డీయే (చీణూ) ప్రభుత్వం గొప్పతనం అని మంత్రి తెలిపారు. గత 18 నెలలుగా ఎన్నో సమస్యలు, ఇబ్బందులు ఎదురైనప్పటికీ, ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సమర్థవంతంగా పరిపాలన అందిస్తున్నామని మంత్రి తెలిపారు.



# చలికి అల్లాడుతున్న పేదవారికి ఉల్లన్ బ్లాంకెట్స్ పంపిణీ.

### 100 మందికి చలి నుంచి విముక్తి కల్పించారు.





**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 3 ( నంది పత్రిక )** శీతాకాలం చలిలో రోడ్లపై నిద్రిస్తున్న అనాథలు..చలి ఒక వైపు...దోమలు ఒక వైపు కొడుతున్న ఆ పేదవారిపై మనసున్న మారాజులు చాలించారు.సొసైటీ పెద్దలు అందరు చలిలో వణుకుతూ పడుకున్నవారికి ఏదైనా తమకు తోచిన సహాయం చేయాలని అనుకున్నారు.సొసైటీలో సమావేశం ఏర్పాటుచేసుకుని వారికి దుప్పట్లు పంపించేయాలని అనుకున్నారు.నంద్యాల ఎన్జీఓ కాలనీలోని జే. వి.ఆర్ నగర్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో శీతాకాలం చలి ఎక్కువగా ఉన్నందువలన నిరుపేదలకు రైల్వే స్టేషన్ ఆర్టీసీ బస్టాండ్ పెద్ద చర్చి ఆ ప్రాంతంలో రోడ్డుపైన పేమెంట్ ల పైన నిద్రిస్తున్న వారికి దాదాపు 100 మందికి ఉలన్ బ్లాంకెట్స్ కప్పి వారికి చలి నుంచి కొంతమేర విముక్తి పొందించడం జరిగినది .ఈ కార్యక్రమంలో జే.వి.ఆర్ నగర్ హౌసింగ్ బోర్డ్ మరియు ఫంక్షన్ హాల్ సొసైటీ అధ్యక్షులు కె. నారాయణ , ఉపాధ్యక్షులు తోట .రామయ్య , సెక్రెటరీ కరీముల్లా , డైరెక్టర్స్ డాక్టర్ అశ్విని కుమార్, నీలి చంద్రశేఖర్ , ఎక్సైజ్ డిపార్ట్మెంట్ శ్రీనివాసులు ఖలీల్ జువెలర్స్ యజమాని ఖలీల్ , మేనేజర్ ఎన్ రమణ, డెకరేషన్ మెంబర్స్ అశోక్ అటెండర్ పవన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా సొసైటీ స్థాపించినప్పటి నుంచి అందరము కలిసికట్టుగా పేదవారికి తోచిన సహాయం అందిస్తున్నామని అన్నారు.ఈ ఏడాది చలి ఎక్కువగా ఉండి అందరూ ఇబ్బందులు పడుతున్నారన్నారు.జీవితంలో ఎన్ని ఆటుపోట్లకు ఎదురై అనాథలుగా ఎక్కడ పడితే అక్కడ ఫుట్ పాత్ పై చలికి నిద్రిస్తున్న వారిని చూసి చలించిపోయామన్నారు. సొసైటీలోని అందరి సహాయ సహకారాలతో ఉల్లన్ బ్లాంకెట్స్ ను వారివద్దకు వెళ్ళి వారికి కప్పి వచ్చామన్నారు.మనకు చేతనైన సహాయం చేస్తే ఆ తృప్తి చెప్పలేనిదన్నారు.

# రైతుల సంక్షేమామే ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే గీత్త జయసూర్య



**కొత్తపల్లి - నంది పత్రిక :** రైతుల సంక్షేమామే టిడిపి ప్రభుత్వం లక్ష్యంమని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శనివారం మండలంలో పర్యటించారు. ముందుగా గోకవరం గ్రామంలో ఏర్పాటుచేసిన గోకులం షెడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. అనంతరం నందికుంట గ్రామంలో తహసిల్దార్ ఉమారాణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకం పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డిఓ నాగజ్యోతి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వ రాజముద్రలతో కూడిన పట్టాదారు పాసుపుస్తకం పంపిణీ చేయడం శుభ పరిణామం అన్నారు. రైతులకు రెవిన్యూ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రైతుల సమస్యలు ఉంటే రెవెన్యూ అధికారులతో కలిసి పరిష్కారం చేయించుకోవాలి అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల పాస్ బుక్ ల మీద ఉన్న మాజీ ముఖ్యమంత్రి ఫోటోకు విముక్తి కలిగి రాజముద్ర తో కూడిన ఫోటో పాస్ బుక్ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. గత మాజీ ముఖ్యమంత్రి అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి ఇష్టానుసారంగా రాష్ట్రాన్ని పరిపాలించడం పాలించడం జరిగింది అన్నారు. రీ సర్వే పేరుతో రైతులను అష్ట కష్టాలకు గురిచేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు అందుకే ప్రజలే సరైన గుణఠం చెప్పడం జరిగింది అన్నారు. టీడీపీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో భాగంగా రైతుల సమస్యల కోసం, రైతుల పాస్ బుక్ ల మీద, నెంబర్ రాళ్ళ మీద ఉన్న ఫోటోలు తొలగించి రాజముద్ర తో కూడిన పాస్ బుక్కులు ఇచ్చామన్నారు . చుక్కల భూముల సమస్యలకు ఆర్డీవో స్థాయి నుంచి కలెక్టర్ స్థాయిలోనే పరిష్కారం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని రైతుల సమస్యలన్నీటిని టిడిపి ప్రభుత్వం పరిష్కారం చేస్తుందని తెలిపారు. అనంతరం సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి అపరిశుభ్రంగా ఉన్న సచివాలయం ను చూసి సంబంధిత అధికారులపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఏపిడి ఏసుదాసు టిడిపి మండల కన్వీనర్ లింగ స్వామి గౌడ్ మాజీ కన్వీనర్ నారపు రెడ్డి టిడిపి మండల నాయకులు జహు రుల్లా బుచ్చిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శివారెడ్డి సుధాకర్ జానకి రాముడు మల్లారెడ్డి పోత నారాయణ డిప్యూటీ ఎంపీడీవో సుబ్బారావు ఏపీవో విమలమ్మ పంచాయతీ కార్యదర్శి పార్థసారథి వీఆర్వో కృష్ణారెడ్డి పలు శాఖల అధికారులు టిడిపి నాయకులు రైతులు పాల్గొన్నారు.

# మహిళల విద్యా విప్లవ జ్యోతి సావిత్రిబాయి పూలే:-ప్రజాసంఘాలు

**పాములపాడు జనవరి 3 ( నంది పత్రిక ):-**
సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భంగా పాములపాడులోని, సేవా భారతి(వై ఆర్ డి ఎస్) కార్యాలయం దగ్గర మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న ఆధ్వర్యంలో బీసీ ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు.శంకర్ గౌడ్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శివలక్ష్మి రెడ్డి, బీసీ సంఘం నాయకుడు జి.సాయి కృష్ణ, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి.రామకృష్ణుడు, సేవా భారతి యూత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు- ఎస్.షర్ఫుద్దీన్ అలి, సోషల్ మీడియా ప్రతినిధులు దక్కా.శ్రీకాంత్, జి.ప్రవీణ్, ప్రజా సంఘాల నాయకులు నాగంపల్లె వెంకటరెడ్డి, మేకల.సుధాకర్, రాజేష్, తదితర నాయకులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా అర్పించారు. సావిత్రి బాయి పూలే అమర్ రహే భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో ఘనమైన నివాళి అర్పించారు.
ఈ సందర్భంగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి. అంకన్న, బీసీ ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు.శంకర్ గౌడ్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శివలక్ష్మి రెడ్డి, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి.రామకృష్ణుడు, బీసీ సంఘం



నాయకుడు జీ.సాయి కృష్ణ, సేవా భారతి( వై ఆర్ డి ఎస్) అధ్యక్షుడు-ఎస్.షర్ఫుద్దీన్ అలి, తదితర ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఒక చరిత్ర వ్యక్తిగా మాత్రమే కాకుండా వృత్తి నిబద్ధతకు మరియు సామాజిక బాధ్యత ఆదర్శంగా స్ఫూర్తిగా నిలిచిన విధానాన్ని మహిళా ఉపాధ్యాయులు స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తీర్చిదిద్దుతూ సామాజిక బాధ్యతలో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని శ్రద్ధగా చదివి లక్ష్యం ను ఆత్మవిశ్వాసమును ధైర్యమును స్ఫూర్తిగా తీసుకొని సమాజసేవలో రాణించాలని పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే గారు స్త్రీ విద్య కోసం మహిళా హక్కుల కోసం దళితుల కోసం, శూద్రుల కోసం, వెనకబడిన వర్గాల కోసం భర్త మహాత్మా జ్యోతిరావు పూలే తో చేసిన కృషి సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు.
సావిత్రిబాయి పూలే గారు భారతీయ సంఘసంస్కర్తగా ఉపాధ్యాయునిగా రచయిత్రగా మహిళా ఉపాధ్యాయులకు సమాజానికి మార్గదర్శకం కుల వ్యవస్థకు పితృస్వామానికి వ్యతిరేకంగా పోరాటం చేయటంలో బాధ్యతగా భావించి దంపతులైన సావిత్రిబాయి పూలే గారు మహాత్మ జ్యోతిరావు పూలే అనగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసి, చరిత్రకే స్ఫూర్తిదాతలుగా నిలిచారు విద్య శక్తివంతమైన సాధనమని బాలికల విద్య కోసం సమాజంలో వ్యతిరేకత ఉన్న, అవమానాలు ఎదురైనా ధైర్యంగా ఆడపిల్లలు చదవాలని 1848 సంవత్సరంలో పూణేలో పాఠశాలను స్థాపించి మరల ఇంకా 50 పాఠశాలలో స్థాపించారన్నారు. 1873లో సత్యశోధక్ సమాజ్ సంఘాన్ని స్థాపించి మహిళా హక్కుల కోసం పోరాటం పోరాటం చేసి, మహిళా సాధికారతకు మార్గదర్శిగా నిలిచారన్నారు. 1897లో మహారాష్ట్రలో ప్లేగు వ్యాధి వ్యాపించినప్పుడు ప్లేగు వ్యాధి రోగులకు సేవలు చేసి ప్రాణాలు అర్పించిన త్యాగమూర్తి అని అన్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే విద్య ద్వారానే సాధ్యమవుతుందని మహిళలు అన్ని రంగాలలో రాణించి సామాజిక సేవలో మార్గదర్శకంగా నిలవాలని కోరారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో నూతన అనస్థీషియా విభాగాధిపతి బాధ్యతలు స్వీకరణ

### ఆసుపత్రి అడిషనల్ డిఎంఈ సూపరిండెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు

**కర్నూలు నంది పత్రిక....** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అనస్థీషియా విభాగంలో నూతనంగా విభాగాధిపతిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సుధీర్ కుమార్ ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మరియు అన్ని ఆపరేషన్ థియేటర్లలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా, రోగులకు అత్యుత్తమ సేవలు అందించే దిశగా విభాగాన్ని మరింత బలోపేతం చేయాలని, అనస్థీషియా విభాగం ఎల్లప్పుడూ అప్రమత్తంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు.ఈ కార్య క్రమంలో ఇన్‌చార్జి డాక్టర్ వెంకటరమణ, ప్రొఫెసర్ డాక్టర్ డి.వి.రామ శివ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బాల సారయ్య పాల్గొన్నారు.



# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఎమర్జెన్సీ విభాగంలో మాక్ డ్రిల్ అవగాహన కార్యక్రమం

### ఆసుపత్రి అడిషనల్ డిఎంఈ & సూపరిండెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు

**కర్నూలు నంది పత్రిక......** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఎమర్జెన్సీ విభాగంలో రోడ్డు ప్రమాదాలు మరియు ఇతర అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన, సమయానుకూల వైద్య సేవలు అందించేందుకు మాక్ డ్రిల్ వైద్య సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రమాద సంఘటన జరిగిన వెంటనే వైద్య సిబ్బంది ఏ విధంగా స్పందించాలి, ఎమర్జెన్సీ ట్రీఆజ్ విధానం, ప్రాథమిక చికిత్స అత్యవసర చికిత్సలు, రోగులను సురక్షితంగా తరలింపు వంటి అంశాలపై ప్రాక్టికల్ డెమోతో కూడిన శిక్షణ వైద్యులు మరియు వైద్య సిబ్బందితో కలిసి ఇచ్చారు అని అన్నారు.మాక్ డ్రిల్‌లో పాల్గొన్న డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బందికి రోడ్డు ప్రమాదాల్లో గాయపడినవారు వచ్చినపుడు వెంటనే చేపట్టాల్సిన చర్యలు, కమ్యూనికేషన్ పద్ధతులు మరియు అప్రమత్తతపై మార్గనిర్దేశం చేశారు అని అన్నారు.అత్యవసర సేవల నాణ్యతను మెరుగుపరచడం, సిబ్బందిలో సంయుక్త చర్యల రోగులను రక్షించే సమయంలో సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం వంటి ముఖ్యాంశాలను ఈ అవగాహన కార్యక్రమం లక్ష్యంగా పెట్టుకుంది. అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన వైద్య సేవల అందుబాటు, మరియు ప్రజల ప్రాణ రక్షణలో వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండే విధంగా ఇలాంటి మాక్ డ్రిల్ కార్యక్రమాలు అవసరమని అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరిండెంట్లు డాక్టర్ లక్ష్మీబాయి, డాక్టర్ నాగేశ్వరరావు, డా. వెంకటరమణ, జనరల్ సర్జరీ ప్రొఫెసర్, డాక్టర్ జయరాం హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివ బాల, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా. కిరణ్ కుమార్, ఎమర్జెన్సీ విభాగపు వైద్యులు డాక్టర్ శారద, సుబ్రహ్మణ్యం, నర్సింగ్ సూపరిండెంట్ సావిత్రిబాయి, పాల్గొన్నారు.



# సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం



కర్నూలు నంది పత్రిక..... భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు మహిళల విద్య కోసం పాటుపడిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే కొనసాగిస్తామని ఏపీ మహిళా సమాఖ్య నగర కార్యదర్శి వి భారతి పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే 191 జయంతి సందర్భంగా బిర్లా సర్కిల్లోని ఆమె చిత్రపటానికి ఏపీ మహిళా సమాఖ్య నగర సమితి ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య నగర కార్యదర్శి వి భారతి నగర ఆఫీస్ బేరర్స్ సులోచనమ్మ, కోటమ్మ, ధనలక్ష్మి,వెంకటేశ్వరమ్మ, ఆదిలక్ష్మి,లు పాల్గొన్నారు .ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ హిందువులలో మెజార్టీ వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, వర్గాలైన శూద్రులకి విద్య దూరంగా ఉన్న కాలంలో శూద్ర మహిళలకి సనాతన మన శృతి దుర్మార్గపు కట్టుబాట్లను ప్రతిఘటించి అందరికీ చదువు నేర్పిన మొట్టమొదటి భారతీయ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ఆమె కొనియాడారు 1848 సంవత్సరంలో ఆమె భర్త మహాత్మ జ్యోతిరావు పూలే బహుజన మహిళల విద్య కోసం పూణేలో స్థాపించిన పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ బ్రాహ్మణ సమాజం అనేక రకాలుగా ఆమెను ఇబ్బందులకు గురి చేసినప్పటికీ దృఢ సంకల్పంతో మహిళల కోసం పాటుపడిందని కొనియాడారు అలాంటి వారి త్యాగ ఫలితంగా నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తా ఉంటే దేశాన్ని పాలిస్తున్న బీజేపీ పాలకులు సనాతన ధర్మం పేరుతో మనుస్మృతి అమలు చేస్తూ మహిళలను వంటింట్లోకే పరిమితం చేయాలని చూస్తున్నారని దీనికి వ్యతిరేకంగా మహిళలంతా ఉద్యమించినప్పుడే సావిత్రిబాయి పూలే కి నిజమైన నివాళి అని ఆమె పేర్కొన్నారు కావున దేశంలోనే అత్యధిక సంఖ్యలో ఉన్న బహుజనులంతా మనువాదానికి మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించి రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం పోరాటాలు కొనసాగించాలని అప్పుడే సావిత్రిబాయి పూలే కి నిజమైన నివాళి అని ఆమె పేర్కొన్నారు.



# రైతులకు అండగా నిలిచేది టిడిపి ప్రభుత్వం

## పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి

కల్లూరు నంది పత్రిక...రైతులకు అండగా నిలిచేది టిడిపి ప్రభుత్వం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ, రైతే రాష్ట్రానికి వెన్నెముక అని, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. పాణ్యం నియోజకవర్గంలో 2,526 మంది రైతులకు 4,253 ఎకరాలకు గాను రూ.8.43 కోట్ల పరిహారం ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా ప్రతి రైతుకు రూ.20,000 ఆర్థిక సహాయం అందిస్తోందని ఆమె పేర్కొన్నారు. పాణ్యం నియోజకవర్గంలో సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని, గోరుకల్లు రిజర్వాయరు కు రూ.53 కోట్లు, అలగనూరు రిజర్వాయర్ కు రూ.36 కోట్లు మంజూరు చేస్తోందని తెలిపారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్గా నిలిచాయని ఎమ్మెల్యే తెలిపారు.పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ, రైతే రాష్ట్రానికి వెన్నెముక అని, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని పేర్కొన్నారు.అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. పాణ్యం నియోజకవర్గంలో 2,526 మంది రైతులకు 4,253 ఎకరాలకు గాను రూ.8.43 కోట్ల పరిహారం ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా ప్రతి రైతుకు రూ.20,000 ఆర్థిక సహాయం అందిస్తోందని ఆమె పేర్కొన్నారు. పాణ్యం నియోజకవర్గంలో సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని, గోరుకల్లు రిజర్వాయరు కు రూ.53 కోట్లు, అలగనూరు రిజర్వాయర్ కు రూ.36 కోట్లు మంజూరు చేస్తోందని తెలిపారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్గా నిలిచాయని ఎమ్మెల్యే తెలిపారు. మాట్లాడుతూ, రైతే రాష్ట్రానికి వెన్నెముక అని, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. పాణ్యం నియోజకవర్గంలో 2,526 మంది రైతులకు 4,253 ఎకరాలకు గాను రూ.8.43 కోట్ల పరిహారం ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా ప్రతి రైతుకు రూ.20,000 ఆర్థిక సహాయం అందిస్తోందని ఆమె పేర్కొన్నారు. పాణ్యం నియోజకవర్గంలో సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని, గోరుకల్లు రిజర్వాయరు కు రూ.53 కోట్లు, అలగనూరు రిజర్వాయర్ కు రూ.36 కోట్లు మంజూరు చేస్తోందని తెలిపారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్గా నిలిచాయని ఎమ్మెల్యే తెలిపారు.

# అవకతవకలకు పాల్పడితే ఇంటికే..

**పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం వీడండి**

**సిబ్బందికి కమిషనర్ పి.విశ్వనాథ్ హితవు**

**3, 5వ శానిటేషన్ డివిజన్లలో అకస్మిక తనిఖీలు**

**పలు అక్రమాలు గుర్తింపు.. సిబ్బందిపై చర్యలకు ఆదేశం**

కర్నూలు నంది పత్రిక...... నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి అవకతవకలు పాల్పడినా సంబంధిత ఉద్యోగి ఇంటికే వెళ్లాల్సి వస్తుందని, శుభ్రత విషయంలో ఎలాంటి అలసత్వాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ స్పష్టం చేశారు. శనివారం తెల్లవారుజామున కమిషనర్ 3, 5వ శానిటేషన్ డివిజన్లలో అకస్మిక తనిఖీలు నిర్వహించి పారిశుద్ధ్య పనుల నిర్వహణను పరిశీలించారు. తనిఖీల్లో పలు అవకతవకలు వెలుగులోకి రావడంతో కమిషనర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.గత డిసెంబర్ నెలకు సంబంధించిన హాజరు పట్టికలో వరుసగా 15 రోజులపాటు హాజరు, గైర్హాజరు నమోదు చేయకుండా కేవలం చుక్కలు మాత్రమే పెట్టడంపై కమిషనర్ మండిపడ్డారు. అనారోగ్య కారణాలతో విధులకు రాని కార్మికుల స్థానంలో ఇతరులను నియమించుకునే విషయంలో పర్యవేక్షణ లేకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. "మద్యం సేవించే అలవాటు ఉన్న వ్యక్తులకు కూడా బదులు అవకాశం ఇస్తారా?" అంటూ అధికారులను ప్రశ్నించారు. మౌర్యఇన్ సమీపంలోని మహమ్మదీయ వక్ఫ్ బోర్డు కాంప్లెక్స్ వద్ద ప్రధాన రహదారి గుండా నెలల తరబడి చెత్త పేరుకుపోవడం, డ్రైనేజీ కాలువ పూర్తిగా పూడికతో నిండిపోవడంపై కమిషనర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత షాపుల నిర్వాహకులకు శుభ్రతపై హెచ్చరికలు జారీ చేయడంలో శానిటేషన్ సిబ్బంది అలసత్వం ప్రదర్శించడాన్ని అసహనం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇద్దరు సానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, ఇద్దరు శానిటేషన్ కార్యదర్శులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



అందరికీ ఉదయం 05:45 కల్లా ఎఫ్ఆర్ఎస్ పూర్తి చేసి విధుల్లోకి వెళ్లాలని చెప్పినా 07:30 వరకు వాహనాలు రహదారులపైకి రాకపోవడం ఏమిటి?" అంటూ కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. తాను ఎవరినీ ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో మాట్లాడటం లేదని, నగరాన్ని శుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా క్రమశిక్షణతో పని చేయాలని సూచిస్తున్నట్లు తెలిపారు. తాను కర్నూలులో ఉన్నంతకాలం అవకతవకలు, అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావివ్వబోమని స్పష్టం చేశారు. పారిశుద్ధ్య పనుల్లో దీర్ఘకాలిక సమస్యలు ఉంటే నిర్మాణాలు, ఆక్రమణల తొలగింపుల కోసం ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా కమిషనర్ ఆదేశాల మేరకు ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ 2వ డివిజన్‌లో హాజరు పట్టికను తనిఖీ చేశారు.తనిఖీల్లో కార్యదర్శి నాగరాజు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు ఎం.శ్రీనివాసులు, నాగేశ్వరరావు, టిపిఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య ఆశా జ్యోతి సావిత్రిబాయి పూలే 195 వ జయంతి.



వెలుగోడు, జనవరి 03 (నంది పత్రిక): భారతీయ సామాజిక సంస్థ, తొలి మహిళా ఉపాధ్యాయురాలు, రచయిత్రి, నిమ్న వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని శనివారం వెలుగోడు పట్టణ గ్రంథాలయ శాఖాధికారి ఎన్.వి. సుమలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్. రఘు రాముడు యాదవ్ , మాజీ సర్పంచ్, టీడీపీ మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం , లిటిల్ ఏంజిల్స్ పాఠశాల కరస్పాండెంట్ డా. ఇమ్మానియేల్ మాట్లాడుతూ-కుల, మత భేదాలకు అతీతంగా సమాజ నిర్మాణ సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి, కులవ్యవస్థ, పితృస్వామ్య ధోరణులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయులని కొనియాడారు.శూద్రులు, అస్పృశ్యులు, మహిళల హక్కుల కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాటం చేసిన జ్యోతిరావు సావిత్రిబాయి పూలే దంపతులు సమాజానికి దిశానిర్దేశం చేశారు. చేశారు. పీడిత ప్రజల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణిగా సావిత్రిబాయి పూలే చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వర రావు, బలుసా రాము, శివుడు, ఎంపీటీసీ శంకర్ నాయక్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

# మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసిన...

## డిఐజి , కర్నూలు ఇన్ చార్జీ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

## ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ ఐపియస్



కర్నూలు నంది పత్రిక..... 2026 నూతన సంవత్సరం పురస్కరించుకుని ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి వర్యులు టీజీ భరత్ ని సంకల్ బాగ్‌లోని మంత్రి నివాసంలో డిఐజి , కర్నూలు ఇన్ చార్జీ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ , ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ ఐపియస్ లు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన సంవత్సరంలో పోలీసు శాఖ మరింత సమర్థవంతంగా పనిచేయాలని రాష్ట్ర పరిశ్రమల మంత్రి వర్యులు ఆకాంక్షించారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తృత 'విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్న నంద్యాల జిల్లా పోలీస్ అధికారులు....






**రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైమ్ నేరాల నియంతరణ కొత్త చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసు అధికారులు.....**

**శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు భాగస్వామ్యం కావాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కోసం సంబంధించి 112 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలి.**

నంద్యాల క్రైం, జనవరి03(నంది పత్రిక):- నంద్యాల జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు,శాంతిభద్రతలు మరింత బలోపేతం కొరకు విస్తృతంగా విసిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా పోలీసులు జిల్లావ్యాప్తంగా 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా, కట్టుదిట్టంగా మరియు నిరంతరంగా అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం వలన నేరాలకు ముందస్తు నియంత్రణ సాధించడంతో పాటు ప్రజల్లో భద్రతా భావాన్ని మరింత పెంచేలా చర్యలు తీసుకుంటూ శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ, గంజాయి సహా నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, నేర ప్రవృత్తులు కలిగిన వ్యక్తులపై గట్టి నిఘా కొనసాగిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కారులలో ప్రయాణించువారు సీటు బెల్ట్ వినియోగించాలి.

మైనర్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి ప్రమాదకర చర్యలకు చేయకూడదని అవగాహన కల్పిస్తూ మోటార్ వెహికల్ చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సైబర్ నేరాల నియంత్రణలో భాగంగా ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా పోలీసులు సూచిస్తున్నారు. తెలియని లింకులు క్లిక్ చేయరాదని, ఓటీపీ, బ్యాంక్ ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరితోనూ పంచుకోరాదని అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నారు.

జిల్లాలో ఎవరైనా సైబర్ మోసాల బారిన పడిన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 కు కాల్ చేసి సహాయం పొందడమే కాకుండా మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలో శాంతి భద్రతలు మరింత పటిష్టంగా కొనసాగాలంటే ప్రజల సహకారం అత్యంత అవసరమని జిల్లా పోలీసులు తెలిపారు. నీ చుట్టుపక్కల ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు గానీ లేదా 112 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా గాని కు గానీ సమాచారం అందించాలని మీ వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రి



బనగానపల్లె జనవరి 3 నందిపత్రిక ప్రభుత్వం చేపట్టిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు పంపిణి చేసే కార్యక్రమం బనగానపల్లె లో కొనసాగుచున్నది. శనివారం మీరాపురం గ్రామంలో జరిగిన పంపిణి కార్యక్రమం లో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొని రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# చదువు ల తల్లి సావిత్రిబాయి పూలే 195 వ జయంతి

కర్నూలు నంది పత్రిక ..... చదువు ల తల్లి సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా కర్నూలు టి ఎన్ టి యు సి (వైద్య ఆరోగ్య శాఖ) అధ్యక్ష, కార్యదర్శుల ఆద్వర్యం లో పూలే సర్కిల్ దగ్గర వారి విగ్రహానికి గజమాల వేసి ఘనముగా జయంతి ని నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం లో అధ్యక్షులు మాధవ రాజు , కార్యదర్శులు మక్బూల్ సాహెబ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ రాముడు , ఆర్థిక కార్యదర్శి జూ.నాగరాజు. ఉపాధ్యక్షులు , ఉపకార్యదర్శులు,మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# జిల్లా ఎస్పీని కలిసిన టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు

భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి 03 ( నంది పత్రిక ) నూతన సంవత్సరం 2026 ను పురస్కరించుకొనిభూపాలపల్లి జిల్లా ఎస్పీ ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్,జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్, అదేవిధంగా భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో డిఎస్పి సంపత్ రావు,సిఐ నరేష్ కుమార్, ఎస్సై సాంబమూర్తి లను వేరు వేరుగా కలిసి పూల బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్, కార్యదర్శి గుజ్జ సారేశ్వరరావు, కోశాధికారి మండల రాంబాబు, బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ప్రవీణ్ కుమార్, కోశాధికారి ఏనుగుల భాస్కర్,మీడియా జిల్లా కన్వీనర్ పుల్ల సృజన్,జిల్లా కమిటీ సభ్యులు మంద జోవర్ధన్ ఉన్నారు.



# మెదడు ముందుభాగంలో అసాధారణ కణితి

## వాంతులు, మూర్ఛ, జ్ఞాపకశక్తి కోల్పోవడం లాంటి లక్షణాలు అత్యవసరంగా ఎండోస్కోపిక్ పద్ధతిలో శస్త్రచికిత్స యువకుడి ప్రాణాలు కాపాడిన కర్నూలు కిమ్స్ వైద్యులు

**కర్నూలు నంది పత్రిక......** మెదడులో ఏర్పడే కణితులు ప్రాణాంతకం కావడం అరుదు. ఈ కణితులు మామూలుగా అయితే 2-3 వారాల పాటు పెరిగి, ఆ తర్వాత మాత్రమే లక్షణాలు కనిపిస్తాయి. కానీ, అప్పుడప్పుడు కొన్ని కణితులు అప్పటికప్పుడు ఏర్పడి, ప్రాణాంతకం అవుతాయి. ఇలాంటి అరుదైన ఓ కేసులో మెదడుకు అత్యంత ఆధునికమైన ఎండోస్కోపిక్ శస్త్రచికిత్స చేయడం ద్వారా కర్నూలులోని కిమ్స్ ఆస్పత్రి వైద్యులు ఓ యువకుడి ప్రాణాలు కాపాడారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డాక్టర్ ఎన్.సుమంత్ కుమార్ తెలిపారు. కర్నూలుకు చెందిన 24 ఏళ్ల బలరామ్ అనే యువకుడు ముందురోజు రాత్రి వరకు బాగానే ఉన్నాడు. కుటుంబ సభ్యులందరితో కలిసి ఒక కుటుంబ వేడుకకు కూడా హాజరయ్యాడు. ఉన్నట్టుండి ఆరు గంటల ముందు అతడికి క్రమంగా వాంతులు కావడం, మూర్ఛ, తలనొప్పి, జ్ఞాపకశక్తి కోల్పోవడం, పాక్షికంగానే స్పృహలో ఉండడం లాంటి లక్షణాలు కనిపించాయి. అతడిని కుటుంబసభ్యులు కర్నూలు కిమ్స్ ఆస్పత్రిలోని ఎమర్జెన్సీ విభాగానికి తీసుకొచ్చారు. అక్కడ అతడికి మెదడుకు సీటీ స్కాన్ లాంటి పరీక్షలు చేసి చూడగా.. ముందుభాగంలోని మూడో వెంట్రికల్ ప్రాంతంలో ఒక కణితి ఉన్నట్లు కనిపించింది. దానివల్ల హైడ్రోకెఫాలస్ ఏర్పడి, అది రక్తప్రసారానికి అడ్డంకిగా మారింది. సాధారణంగా మనందరికీ మెదడులో నాలుగు వెంట్రికల్స్ ఉంటాయి. వాటిలో మెదడును, వెన్నెముకను కాపాడేందుకు ఉపయోగపడే సెరెబ్రోస్పైనల్ ఫ్లూయిడ్ (సీఎస్ఎఫ్) అనే ద్రవం ఉంటుంది. అది సన్నపాటి కనెక్టింగ్ ఛానళ్ల ద్వారా నిరంతరం ప్రవహిస్తూ ఉంటుంది. ఈ నాలుగు వెంట్రికల్స్‌లో మూడోది బాగా సన్నగా ఉంటుంది. ఈ యువకుడికి దురదృష్టవశాత్తు మెదడుకు ముందుభాగంలో సరిగ్గా ఆ మూడో వెంట్రికల్ వద్దే కణితి ఏర్పడింది. దీనివల్ల అప్పటికప్పుడు హైడ్రోకెఫాలస్ (సీఎస్ఎఫ్ పేరుకుపోవడం) అనే సమస్య తలెత్తింది. దీనివల్ల మెదడులో ఒత్తిడి ఉన్నట్టుండి పెరిగి.. మూర్ఛ, నిద్రమత్తు వస్తాయి. ఒక్కోసారి మరణం కూడా సంభవించే ప్రమాదం ఉంటుంది. అదృష్టవశాత్తు రోగికి ఈ లక్షణాలు కనిపించిన తర్వాత చాలా తక్కువ సమయంలోనే ఆస్పత్రికి వచ్చారు. అతడికి అత్యాధునిక ఎండోస్కోపిక్ విధానంలో చిన్న రంధ్రంతోనే మెదడుకు అత్యవసర శస్త్రచికిత్స చేశాం. ఇలాంటివి మామూలుగా అయితే పెద్ద పెద్ద నగరాల్లోనే



చేస్తారు. అయితే, కిమ్స్ ఆస్పత్రిలో ఉన్న అత్యాధునిక సదుపాయాలు, నిపుణులైన వైద్యుల అందబాటు కారణంగా ఈ యువకుడి ప్రాణాలు కాపాడేందుకు ఇక్కడే చేయగలిగాం. ముందుగా బాధితుడి కపాలంలో ఒక అంగుళం మేర చిన్నపాటి రంధ్రం చేసి, దాని ద్వారా మెదడులో పొరలను తెరిచి, వాటిద్వారా కణితి వద్దకు వెళ్లాం. చుట్టుపక్కల కణజాలాలకు, మెదడుకు ఎలాంటి నష్టం కలగకుండా జాగ్రత్తగా మొత్తం కణితిని తొలగించాం. దాంతో సెరెబ్రోస్పైనల్ ఫ్లూయిడ్ మళ్లీ సాధారణంగా ప్రవహించడం మొదలైంది. రోగి చాలా త్వరగా కోలుకోవడంతో శస్త్రచికిత్స చేసిన మూడోరోజే అతడిని డిశ్చార్జి చేసి ఇంటికి పంపేశాం అని డాక్టర్ ఎన్.సుమంత్ కుమార్ వివరించారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి

## రేషన్ బియ్యం నల్ల బజార్ తరలిస్తే కఠిన చర్యలు తప్పవు తాసిల్దార్ శేషు ఫన్నీ



**ఆదోని ప్రతినిధి, జనవరి 3, నంది న్యూస్:** ఆదోని నియోజకవర్గం లో ఉన్న ప్రజలందరికీ కూడా ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విధంగా ప్రతి అధికారి కృషి చేయాలని తాసిల్దార్ శేషు ఫన్నీ తెలిపారు. శనివారం ఆయన నంది పత్రిక ప్రతినిధి తో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఉచిత బియ్యాన్ని లబ్ధిదారులందరికీ కూడా సక్రమంగా రేషన్ షాపులో పంపిణీ చేయాలని లేని సమక్షంలో అలాంటి వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రజలకు రేషన్ షాప్ నుండి అందించాల్సిన ప్రతి వస్తువుల గురించి ఆయన ప్రజలకు తెలియజేశారు. వివిధ గ్రామాలలో రైతన్నలకు అందజేస్తున్న పొలం పాస్ పుస్తకాలను ప్రతి ఒక్కరు కూడా తీసుకోవాలని కోరారు. అదేవిదంగా ఆదోని మండల పరిధిలోని నెట్టికల్ గ్రామంలో రేషన్ షాపును తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. అందులోని కొన్ని అంశాలను తాసిల్దార్ నంది పత్రికకు తెలియజేశారు. ఈ క్రింది విధంగా పూర్తి వివరాలు ఉన్నాయి.

**నిత్యావసరాల నాణ్యత మరియు నిల్వలు:** "ప్రజలకు అందజేసే బియ్యం, కందిపప్పు ఇతర వస్తువులు నాణ్యతగా ఉండాలి. స్టాక్ రిజిస్టర్‌లోని వివరాలకు, షాపులో ఉన్న నిల్వలకు ఖచ్చితంగా సరిపోవాలి. ఎక్కడా తేడాలు ఉండకూడదు."

**2. తూకంలో పారదర్శకత:** "ప్రతి కార్డుదారునికి ప్రభుత్వం నిర్ణయించిన పరిమాణంలోనే సరుకులు ఇవ్వాలి. తూకంలో మోసాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాము. ఎలక్ట్రానిక్ కాటా సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలి."

**3. పంపిణీ సమయాలు:** "ప్రభుత్వం నిర్దేశించిన సమయం ప్రకారం షాపులు తెరవాలి. ప్రజలు ఇబ్బంది పడకుండా సరుకుల పంపిణీ సకాలంలో పూర్తి చేయాలి. సెలవు రోజులు మరియు పనివేళల బోర్డును షాపు ముందు స్పష్టంగా ప్రదర్శించాలి."

**4. అవినీతిపై హెచ్చరిక:** "రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే డీలర్‌షిప్ రద్దు చేయడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదు చేస్తాము. ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా పారదర్శకంగా వ్యవహరించాలి."

# కర్నూలు జిల్లా కలెక్టర్ గారి చే ఆప్టా డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ.



**కర్నూలు నంది పత్రిక.....** కర్నూలు జిల్లా కలెక్టర్ ఎ సిరి ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) 2026 డైరీ మరియు క్యాలెండర్ ను తమ కార్యాలయం లోని కలెక్టర్ ఛాంబర్ యందు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో విద్యా రంగంను పటిష్ట పరిచే విధంగా చర్యలు తీసుకుంటామని అందుకు ఉపాధ్యాయ సంఘాలు తమ సహకారం అందించాలని అన్నారు . ఆప్టా రాష్ట్ర అధ్యక్షుడు కాకి ప్రకాష్ రావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పాఠశాలలను సందర్శిస్తూ తగు సలహాలు ఇస్తున్నారని ఆప్టా గా తమ వంతు సహకారం అందిస్తామని తెలియచేశారు. తదనంతరం పాణ్యం శాసన సభ్యురాలు గౌరు చరిత వెంకట రెడ్డి కి ఆప్టా డైరీ ని బహుకరించి వారిచే క్యాలెండరు ను ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా గౌరు చరిత వెంకట రెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ బాబు విద్యా వ్యవస్థ ను అభివృద్ధి పథం లో నడిపించటానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు, ఉపాధ్యాయ సంఘాల తో సమావేశాలు ఏర్పాటు చేసి విద్యా వ్యవస్థ ను అస్తవ్యస్తంగా చేసిన 117 ఉత్తర్వులు రద్దు చేయడం, తరగతి కి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా అవసరం అయిన పోస్టులను భర్తీ చేస్తూ యువత కు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ మరియు విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు అని అన్నారు. ఇన్ సర్వీసు లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదు అని అందుకు తన వంతు సహకారం అందిస్తాను అన్నారు. తరువాత ఆప్టా నాయకులు కర్నూలు జిల్లా విద్యాధికారి సుధాకర్ ని కలసివారికి ఆప్టా డైరీ ని బహుకరించి, క్యాలెండర్ ను అందచేశారు. ఈ సందర్భంగా గత నెల చివర కల్లూరు మండలం పెద్దపాడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా పదవి విరమణ చేసిన ఆప్టా రాష్ట్ర నాయకులు పి రాజసాగర్ గారిని శాలువ కప్పి సన్మానం చేశారు. 10 తరగతి ఫలితాలు బాగా తేవటానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, ఉపాధ్యాయ సమస్య లను అన్నింటినీ పరిష్కారం చేయటం నకు కృషి చేస్తాను అని సమస్య లు ఏమైనా ఉంటే వాటిని తన దృష్టికి తీసుకుని రావాలని కోరారు. ఆప్టా బృందము కర్నూలు జిల్లా సమగ్ర శిక్ష అధికారి లోకరాజు ని కలసి వారికి ఆప్టా డైరీ మరియు క్యాలెండర్ ను



బహుకరించారు. లోకరాజ్ కూడా రాజసాగర్ ని సత్కరించారు. పాఠశాల లకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు కల్పించటానికి అవసరమైన చర్యలు జిల్లా విద్యాధికారి మరియు కలెక్టర్ సూచన లతో చేపడుతున్నామని తెలియ చేశారు. ఆప్టా సంఘ నాయకులు పాఠశాల వున్న సమస్య ల ను తమ దృష్టి కి తెచ్చి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం యందు ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ఆప్టా రాష్ట్ర అధ్యక్షుడు కాకి ప్రకాష్ రావు, ఆప్టా సీనియర్ నాయకుడు రాజా సాగర్, జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మునగాల మధుసుధన్ రెడ్డి, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, కర్నూలు జిల్లా కార్యదర్శి శివశంకర్,మహబూబ్ భాషా, కర్నూలు మండల ప్రధాన కార్యదర్శి రాజేష్, తేజేశ్వరుడు, అమర్ ,చిన్నబాబు,రమేష్,నాగరాజు, మహేశ్ మొదలైన ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) నాయకులు పాల్గొన్నారు.

# ఆర్యశ్రీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యములో ఎస్ పి జి పాఠశాలలో స్టడీ మెటీరియల్ పంపిణీ..



**నంది పత్రిక / చాగలమర్రి న్యూస్ ;** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో ఆర్యశ్రీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యములో ముత్యాలపాడు గ్రామంలో ఎస్ పి జి పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు రాబోవు పరీక్షల నేపథ్యంలో ముందస్తుగా చదువుకొనుటకు వీలవుతుందని స్టడీ మెటీరియల్ పాఠశాల ప్రధినోపాధ్యాయురాలు నళిని ప్రియ దర్శిని ఆధ్వర్యములో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఆర్యశ్రీ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి ఉజ్వల భవిష్యత్ గా తీర్చిదిద్దేలా ఎదగాలని కోరారు. అదే విధంగా ఈ సంవత్సరంలో జరిగే పదవ తరగతి పరీక్షల్లో ఎవరికైనా 550 మార్కులు వస్తె వారికి ఐదు వేల రూపాయలు నగదు బహుమతి అందజేస్తామని రంజిత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయురాలు నళిని ప్రియ దర్శిని , చంద్రకళ , సుజీవ్ , ఇతర ఉపాధ్యాయులు , ఆర్యశ్రీ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు రంజిత్ కుమార్ , గుర్రప్ప , సుబ్రమణ్యం , రామ్నాథ్ రెడ్డి , మధుశంకర్ , వల్లంకొండు సాయి సుదర్శన్ రావు , తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి అంటేనే కన్నీళ్లు... రైతు కంట కన్నీళ్లు తుడిచిన ఘనత చంద్రన్నది

## ఏపీ కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప





**ఆదోని ప్రతినిధి, జనవరి 3, నంది న్యూస్ :** ఉల్లిపాయ అంటేనే దానికో ప్రత్యేకత ఉంది. అదేమిటంటే ఇంట్లో మహిళలు ఉల్లిని కోసిన కంటిలో కన్నీళ్లు తెప్పిస్తుంది అలాగే రైతులు పొలంలో వేసిన కూడా నష్టాలతో, గిట్టుబాటు ధరలు లేక రైతన్నల కంటిలో కూడా నీళ్లు తెప్పిస్తుంది అని అలాంటి రైతుల కంటిలో కన్నీళ్లు తుడిచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఆంధ్రప్రదేశ్ కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప అన్నారు. కోడుమూరు కోడుమూరు నియోజకవర్గం లో కూటమి ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ లో భాగమైన అన్నదాత సుఖీభవ కింద జిల్లాలో ఉల్లి పంట సాగు చేసి నష్టపోయిన రైతన్నల కోసం ప్రభుత్వం ఆదుకుంటామని ప్రకటించిన మొత్తం 128 కోట్లు నగదును ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు హాజరై చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమానికి దేవేంద్రప్ప కూడా హాజరవడం జరిగింది. అనంతరం దేవేంద్రప్ప మాట్లాడుతూ రైతులు సేంద్రియ ఎరువులు వాడడం వల్ల అధిక దిగుబడి వస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న రైతులకు పనిముట్లు సబ్సిడీతో ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. పశ్చిమ ప్రాంతమైన ఆదోని ని జిల్లాగా ప్రకటించి, పెద్ద హరివనం మండలం గా పేరును కొనసాగించి నియోజకవర్గం ప్రజలకు న్యాయం చేయాలని అచ్చం నాయుడు ను కోరినట్లు ఆయన పేర్కొన్నారు.

# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

## మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి



**నంద్యాల బ్యూరో, జనవరి 03(నంది పత్రిక):-** చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి అన్నారు. శనివారం నంద్యాల మాల మహానాడు జిల్లా కార్యాలయంలో సావిత్రి బాయి పూలే 195వ జయంతి వేడుకలు జిల్లా అధ్యక్షులు దేవాంతకుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటమునకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దస్తగిరి, దేవాంతకుడు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే మొదటి గురువు ఆమె భర్త జ్యోతిరావు పూలే అని, బీదవాడలో దేశంలోనే మొదటి బాలికల పాఠశాల స్థాపించారని అదేవిధంగా కుల వివక్షపై యుద్ధం చేశారని ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కే శివుడు, నందాల టౌన్ అధ్యక్షులు బండి దేవదాసు, తదితర మాల మహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు క్యాలెండర్ డైరీ ని ఆవిష్కరించన ఎంఈఓ రఘురాం రెడ్డి



**ఆళ్లగడ్డ(ఉయ్యాలవాడ) జనవరి 3 నంది పత్రిక )** నూతన సంవత్సరం పురస్కరించుకొని శనివారం నాడు ఉయ్యాలవాడ మండలం విద్యాశాఖ అధికారి రఘురాం రెడ్డి పి ఆర్ టి యు డైరీ ని క్యాలెండర్ ను ప్యాకెట్ క్యాలెండర్ను రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై వి రమణయ్య తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు రవి కుమార్ ప్రధాన కార్యదర్శి ఆదాం జిల్లా కౌన్సిలర్ నాగేశ్వరయ్య మహానందీ రెడ్డి, శివారెడ్డి, భాష, విజయరాజు, రాంపుల్లారెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తిరుమల వెంకన్న సన్నిధిలో నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే లబ్బి దంపతులు



**నందికొట్కూరు జనవరి 3(నంది పత్రిక)** తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామిని మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి దంపతులు శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. నూతన సంవత్సరంలో నందికొట్కూరు నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఏడుకొండల స్వామిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

# శాంతి భద్రల విషయంలో కఠినంగా వ్యవహరించండి.. మంత్రి బీసి జనార్ధన్ రెడ్డి



**బనగానపల్లె జనవరి 3నందిపత్రిక** లా అండ్ ఆర్డర్ విషయంలో ఎటువంటి రాజీ పడకుండ కఠినంగా వ్యవహరించాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్థానిక పోలీసులకు సూచించారు. శనివారం బనగానపల్లె నియజకవర్గానికి చెందిన పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్లు, ఎసైలు బనగానపల్లె లొని క్యాంపు కార్యాలయంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రికి శుభాకాంక్షలు తెలపడానికి వచ్చే వారుపూలదండలు, బొకేలు తీసుకురావద్దని కార్యాలయ సిబ్బంది తెలపడంతో పోలీసులు పుస్తకాలు, పెన్నులు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రివారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా నియోజకవర్గంలో శాంతి భద్రతల అంశంపై వారి తో అరా తీశారు. బనగానపల్లె నియోజకవర్గంలో ప్రజా భద్రతను దృష్టిలో పెట్టుకుని, శాంతి భద్రతల అంశంలో కఠినంగా వ్యవహరించాలని, న్యాయం కోసం పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించే సామాన్యులకు అండగా నిలవాలని వారికి సూచించారు.



# ఎంపీ బైరెడ్డి శబరి ముందస్తు జన్మదినము ను పురస్కరించుకొని క్రికెట్ మరియు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన అభిమానులు.







**వినూత్న రీతిలో ఎంపీ బైరెడ్డి శబరి కి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల బాలికలు.**

**అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని, క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

**సే నోటు డ్రగ్స్ నినాదాలు ఇచ్చిన ఎంపీ బైరెడ్డి శబరి, అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి**

**పోలీస్ క్వార్టర్స్ మైదానంలో పార్కుకు భూమి పూజ చేసిన ఎంపీ బైరెడ్డి శబరి, ఆత్మకూరు డిఎస్పి రామాంజీ నాయక్.**

నందికొట్కూరు జనవరి 3 ( నంది పత్రిక ) నందికొట్కూరు పట్టణంలో శనివారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి జన్మదినాన్ని పురస్కరించుకొని ముందస్తు జన్మదిన వేడుకలను అభిమానులు టీం ఐ.ఆర్ మరియు భాను టీం క్రికెట్ టోర్నమెంట్ మరియు రక్తదాన శిబిరం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి నందికొట్కూరులో పర్యటించి హాజరై, అభిమానులు ఏర్పాటు చేసిన వేడుకల్లోనూ మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా నందికొట్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అభిమానులు ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ మరియు రక్తదాన శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి,కొనేటమ్మ పల్లె రఘురామిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కాకరవాడ చిన్న వెంకటస్వామి, కౌన్సిలర్స్ లాలు ప్రసాద్,మరియు టిడిపి నాయకులు ఉస్మాన్ బేగ్, మురళీధర్ రెడ్డి, కోఆప్షన్ నెంబర్ అబ్దుల్ గఫార్, మైనార్టీ నాయకులు షేక్షవాలి నాయకులతో కలిసి సందర్శించి పరిశీలించి ప్రారంభించారు.

**"సే.నో.టూ. డ్రగ్స్" యువతకు పిలుపు :** డ్రగ్స్ మత్తు పదార్థాల వంటి వాటికి దూరంగా ఉండాలని నినాదంతో అర్బన్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఏర్పాటుచేసిన " సే నో టూ డ్రగ్స్ " టోపీలను ఎంపీ బైరెడ్డి శబరి చేతుల మీదుగా యువతకు పంచుతూ అనంతరం డ్రగ్స్ కు బానిసలై జీవితాలు నాశనం చేసుకోవద్దని యువతకు ఎంపీ పిలుపునిచ్చారు. అనంతరం క్రీడాకారులను ఉత్తేజపరిచేందుకు క్రికెట్ మైదానంలో క్రికెట్ ఆడుతూ అభిమానుల్లో, క్రీడాకారులు ఉత్సాహాన్ని నింపారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన ఎంపీ బైరెడ్డి శబరిని అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థులు శాలువా తో ఘనంగా సన్మానించి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం ప్రభుత్వ బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన పాఠశాల సిబ్బంది ఏర్పాటు చేసిన వేదికపై సావిత్రి బాపులే చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల బాలికలు వినూత్న రీతిలో ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు ఎంపీ బైరెడ్డి శబరి కి తెలపడంతో సంతోషం వ్యక్తం చేస్తూ బాలికలతో ముచ్చటించారు.

**ఓపెన్ హెయిర్ జిమ్ చిల్డ్రన్ పార్క్ కు భూమి పూజ:**

నందికొట్కూరు పట్టణ పోలీస్ స్టేషన్ క్వాటర్స్ మైదానంలో గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి 39 లక్షల సిఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న చిల్డ్రన్స్ పార్క్ మరియు ఓపెన్ హెయిర్ జిమ్ నిర్మాణ పనులకు భూమి పూజకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆత్మకూరు డిఎస్పి రామాంజనేయనాయక్, అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి లు పుష్పగుచ్చాను అందజేస్తూ ఎంపీ బైరెడ్డి శబరి కి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సాదర స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ ఓపెన్ హెయిర్ చిల్డ్రన్స్ పార్క్ కు ఎంపీ భూమి పూజ చేశారు. అనంతరం పట్టణ ఎస్సైలు చంద్రశేఖర్, సురేష్ మరియు పోలీస్ మహిళ సిబ్బంది ఎంపీ బైరెడ్డి శబరికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నందికొట్కూరులో ఎంపీ పర్యటన కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో అభిమానులు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## 'పూలే'ను ఆదర్శంగా తీసుకోవాలి యూ టీ ఎఫ్



ప్యాపిలి, జనవరి 3. దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఉపాధ్యాయుడు పనిచేయాలని యూటీఎఫ్ మండల కార్యదర్శులు లక్ష్మీ, అస్మా బేగం పిలుపునిచ్చారు. ప్యాపిలి మండల యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రియదర్శిని ప్రాథమికోన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు రాజేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సభలో వారు మాట్లాడుతూ, అణగారిన వర్గాల శ్రేయస్సు కోసం సావిత్రిబాయి తన జీవితాన్నే త్యాగం చేశారని కొనియాడారు. భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో చదువుకుని, సమాజం నుంచి ఎన్నో అవమానాలు ఎదురైనా వెరవకుండా బాలికలకు విద్యను అందించారని గుర్తుచేశారు. అగ్రవర్ణాల వారు ఆమెపై బురద, పేడ, గుడ్లు విసిరినా ధైర్యంగా పాఠశాలకు వెళ్లి చదువు చెప్పిన ధైర్యశాలి ఆమె అని కీర్తించారు. కేవలం 8 మంది విద్యార్థులతో బడిని ప్రారంభించి వేలాది మందికి విద్యాబుద్ధులు నేర్పారని, ప్లేగు వ్యాధి సోకిన వారికి సేవ చేస్తూ చివరికి ఆ వ్యాధితోనే మరణించారని, ఆమె సేవాగుణాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. జయంతి ఉత్సవాల సందర్భంగా యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో 12 మంది మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్, జిల్లా కౌన్సిలర్ అమీర్ బాషా, రమేష్ నాయుడు, సహాధ్యక్షులు నాగమణి, బ్రహ్మేశ్వరమ్మ, పక్కీరమ్మ, ప్రభావతి, లక్ష్మేశ్వరమ్మ, యాస్మీన్, నస్రీన్, సంగీత, శాంతి ప్రియ, మహబూబ్ బాషా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల



ప్యాపిలి, జనవరి 3. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలనే వినియోగించుకోవాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి సూచించారు. శనివారం ప్యాపిలిలో ఎన్‌సీసీఎఫ్ ఆధ్వర్యంలో ఏపీ మార్క్‌ఫెడ్ ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం కందులకు క్వింటాకు రూ. 8,000 మద్దతు ధరను ప్రకటించిందన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మధ్యవర్తులకు, దళారులకు అమ్మి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని కోరారు. రైతులు ఆర్థికంగా బలపడేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## " పర్యావరణ పరిరక్షణ పై పారిశ్రామిక వర్గాలకు అవగాహన సదస్సు "



కర్నూలు నంది పత్రిక....కర్నూలు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్యావరణ ఇంజనీర్ పివి.కిషోర్ రెడ్డి కర్నూల్ వెంకటరమణ కాలనీ నందు గల పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆఫీస్ నందు కర్నూలు జిల్లా నందలి ప్రవేట్ హాస్పిటల్స్ మరియు ఇండస్ట్రీ ల అధికారులతో పర్యావరణ పరిరక్షణపై ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీల వెంకట శేషాద్రి హాజరయ్యారు. జడ్జి మాట్లాడుతూ వాయు కాలుష్య నివారణ చట్టం, 1981 ప్రకారం ఫ్యాక్టరీ నుంచి వెలువడే కాలుష్యం నుండి గాలి నాణ్యతను మెరుగుపరచడం వాయు కాలుష్యాన్ని నివారించడం ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు అలాగే నీటి కాలుష్య నియంత్రణ చట్టం, 1974 ప్రకారం ఫ్యాక్టరీ నుండి హాస్పిటల్స్ నుండి వెలువడే వ్యర్థాల వల్ల నీటి కాలుష్యాన్ని నివారించడం నీటి నాన్యతను కాపాడ డం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు పారిశ్రామిక ఉద్గారాలను నియంత్రించడానికి ఏర్పాటు చేసిన ప్రమాణాలను పారిశ్రామిక వర్గాల వారు పాటించాలని కోరారు. పర్యావరణ ఇంజనీర్ పివి. కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రులు నుండి వెలువడే కాలుష్యం ప్రధానంగా బయో మెడికల్ వేస్ట్ సక్రమమైన నిర్వహణ లోపం వలన సంభవిస్తుందని తెలిపారు. సూదులు, శిరంజులు, గాయాలకు కట్టి న గుడ్డలు, శరీర భాగా ల అవశేషాలు మరియు పాత మందులు వంటి వ్యర్థాలను సరిగ్గా పారవేయకపోతే నేల మరియు నీటి కాలుష్యం జరుగుతుందని వ్యర్థాలను సేకరించడం మరియు రవాణా చేయడం మరియు సురక్షితంగా నాశనం చేయడం కోసం భారత ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకాలు హాస్పిటల్ యజమానులు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. కర్నూలు జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహక అధికారి డేనియల్ మాట్లాడుతూ పరిశ్రమల నుండి వెలువడే వ్యర్థాల వల్ల నీళ్లు కలుషితం కాకుండా చూడాలని కోరారు. పరిశ్రమ నుండి వెలువడే విషపూరిత రసాయన వ్యర్థాలను నదులు, కాలువలు మరియు భూగర్భ జలాల్లో కలపకుండా చూడాలని కోరారు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పర్యావరణ ఇంజనీర్ వెంకట సాయి కిషోర్, అనలిస్ట్ ఇమ్రాన్, రామకృష్ణ, పవన్, టీజీవి ఆల్కలీస్ రాయలసీమ పరిశ్రమల యజమానులు, మరియు దాల్మియా, ద్రోణాచలం,ప్రియ, జయ జ్యోతి, జెయస్ డబ్ల్యూ, రామ్ కో సిమెంట్ కంపెనీ యజమానులు, జయరాజ్ స్టీల్ కంపెనీ యజమానులు మరియు మెడికవర్, అమీలియో, శ్రీచక్ర జంకేర్ కామినేని, ఓమిని హాస్పిటల్ అధికారులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యానికి రాం..రాం..



**అంబులెన్స్ సేవలకు డాక్టర్ల 'డుమ్మా'**

**రోగుల ప్రాణాలతో చెలగాటం..**

**ఫొటోలతోనే సరి!**

ప్యాపిలి, జనవరి 3. ఒకవైపు ఎముకలు కొరికే చలి.. మరోవైపు విజృంభిస్తున్న 'స్క్రబ్ టైఫస్' వైరస్ భయం.. వెరసి ప్యాపిలి మండల గ్రామీణ ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని బతుకుతున్నారు. సరిగ్గా ఇటువంటి క్లిష్ట సమయంలో పేదలకు అండగా ఉండాల్సిన వైద్యులు మొహం చాటేస్తున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మొబైల్ మెడికల్ (అంబులెన్స్) సేవలు మండలంలో అటకెక్కుతున్నాయి. పల్లెలకు వెళ్లి వైద్యం అందించాల్సిన డాక్టర్లు, విధులకు డుమ్మా కొడుతూ జలదుర్గం ఆసుపత్రి పరిధిలో వినూత్న రీతిలో మోసానికి పాల్పడుతున్న వైనం వెలుగుచూసింది.అంబులెన్సు లో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లకుండా ఫొటోలతో మాయ చేస్తున్న జలదుర్గం వైద్యుల గారడీ పై "తెలుగుప్రభ" ప్రత్యేక కథనం

**అసలే చలికాలం.. ఆపై వైరస్ పంజా** ప్రస్తుతం చలి తీవ్రత విపరీతంగా ఉండడంతో గ్రామీణ ప్రాంతాల్లోని వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఆస్తమా, కీళ్ల నొప్పులతో వృద్ధులు సతమతమవుతున్నారు. దీనికి తోడు ఇటీవల రాష్ట్రం లోని పలు జిల్లాల్లో 'స్క్రబ్ టైఫస్' వైరస్ కలకలం రేపుతోంది. సాధారణ జ్వరానికి, ఈ వైరస్ జ్వరానికి తేడా గుర్తించాలంటే ఎంబీబీఎస్ డాక్టర్ల పర్యవేక్షణ, పరీక్షలు అత్యవసరం. కానీ, ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో డాక్టర్లు గ్రామాలకు రాకపోవడంతో రోగులు సరైన వైద్యం అందక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

**అంబులెన్సులో వెళ్లకుండానే 'మాయ'** మండల పరిధిలోని జలదుర్గం హాస్పిటల్ వైద్యులు అంబులెన్సు ద్వారా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లాల్సి ఉండగా, ఆ బాధ్యతను పూర్తిగా విస్మరిస్తున్నారు. డాక్టర్లు వెళ్లాల్సిన చోట కేవలం సూపర్ వైజర్లు, ఏఎన్ఎం, ఎంఎల్ హెచ్‌పీలతో వైద్యం చేయిస్తూ 'సిబ్బందితోనే మమ' అనిపిస్తున్నారు. డాక్టర్ల పర్యవేక్షణ లేకుండానే మందులు పంపిణీ చేస్తుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఫొటోలతో గారడీ** విధులకు హాజరైనట్లు చూపించుకోవడానికి వైద్యులు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. ఉదయం ఆసుపత్రి లేదా పాయింట్ వద్దకు రావడం, అంబులెన్స్ ముందు నిలబడి ఫొటో దిగడం, వెంటనే ఆ




ఫొటోను వాట్సాప్ గ్రూపుల్లోనో, అధికారిక యాప్‌లోనో అప్‌లోడ్ చేయడం నిత్యకృత్యంగా మారింది. యాప్‌లో ఫొటో అప్‌లోడ్ కాగానే, ఇక గ్రామాల ముఖం చూడకుండానే విధులకు హాజరైనట్లు అటు అధికారులను, ఇటు ప్రజలను మోసం చేస్తున్నారు.

**అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలి**

కేవలం ఫొటోలను చూసి హాజరు వేయకుండా, జీపీఎస్ ట్రాకింగ్ ద్వారా గానీ, లేదా గ్రామాల్లోని ప్రజా ప్రతినిధుల సంతకాల ద్వారా గానీ,ఆ ప్రాంత ప్రజల సంతకాల ద్వారా గానీ వైద్యుల హాజరును నిర్ధారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. స్క్రబ్ టైఫస్ వంటి వైరస్‌లు పొంచి ఉన్న నేపథ్యంలో.. జలదుర్గం ఆసుపత్రి వైద్యుల తీరుపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం నిర్వహణ ద్వారా స్వచ్ఛ కర్నూలు జిల్లా ను సాధించాలి

**జనవరి 1 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ ను చేపట్టాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**



కర్నూలు , నంది పత్రిక.... ..స్వచ్ఛ సంక్రాంతి ద్వారా స్వచ్ఛ కర్నూలు జిల్లా గా తీర్చిదిద్దేందుకు జనవరి 1 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు.శనివారం సాయంకాలం కలెక్టరేట్ లో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా కర్నూలు జిల్లా లోని 8 మేజర్ పంచాయతీలు-1.కోసిగి 2. కౌతాలం 3. హోలగుంద,4. ఓర్వకల్లు 5. ఆదోని,6. మంత్రాలయము,7. పత్తికొండ,8. కోడుమూరు కేటాయించబడిన 8 ఎలక్ట్రికల్ శానిటేషన్ ఆటోలు పంపిణీ చేశారు. ఆటోలకు జెండా ఊపి , ఆటో లైసెన్స్ లను సంబంధిత పంచాయతీలకు అప్పగించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జనవరి 10 వ తారీకు వరకు నిర్వహించే ఈ స్పెషల్ డ్రైవ్ లో చెత్త దిబ్బలు తీసివేయుట , ప్లాస్టిక్ వ్యర్థాలను ట్రాక్టర్ ద్వారా బయటికి తరలించి గ్రామాన్ని శుభ్రపరచడం , డ్రైన్స్ ను శుభ్రపరచుట , ప్రధాన రోడ్ల వెంట చెత్త దిబ్బలు మరియు ప్లాస్టిక్ లేకుండా డోజర్స్ మరియు జెసిబిల ద్వారా శుభ్రము చేయుట , మురుగు నీటి నిల్వ లేకుండా తొలగించడము , బ్లీచింగ్ పౌడర్, సున్నము మరియు ఆయిల్ బాల్స్ ఉపయోగించి గ్రామాన్ని శుభ్రంగా ఉంచడము చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా డి పి ఓ భాస్కర్ మాట్లాడుతూ...ఇపుడు వచ్చిన 8 ఎలక్ట్రికల్ ఆటోలు తో పాటు ఇంకా 30 దాకా ఆటోలు జిల్లా కు వస్తాయని తెలిపారు. కర్నూలు జిల్లాలో, 484 గ్రామ పంచాయతీలలో 428 చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు ఇప్పటివరకు నిర్మింపబడ్డాయి మరియు మిగతా 56 షెడ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయి. ప్రతి రోజు, ఇంటింటి నుండి వ్యర్థాలను" క్లాప్ మిత్ర వారు రవాణా వాహనాల ద్వారా సేకరిస్తున్నారని, క్లాప్ మిత్రలు -1250 షెడ్ మిత్రలు- 350 పంచాయతీ శానిటేషన్ వర్కర్స్ -321 ట్రైసైకిల్స్ -1294 పుషకార్ట్స్- 203 ట్రాక్టర్స్-149 సహకారం తో జిల్లా ను స్వచ్ఛ జిల్లా గా చేసే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సమావేశానికి సంబంధిత పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయస్థాయి డ్రాగన్ బోర్డ్ రేస్ కు రాష్ట్ర జట్టు



కర్నూలు నంది పత్రిక...... ఇండియన్ కయాకింగ్ అండ్ కానోయింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 5 నుంచి 9 వరకు భోపాల్ లో జరగబోయే 14 జాతీయ స్థాయి డ్రాగన్ బోట్ రేస్ పోటీలలో రాష్ట్ర క్రీడాకారులు పాల్గొని సత్తా చాటాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు రావు, జిల్లా ఒలంపిక్ సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ సునీల్ కుమార్ లు అన్నారు. శనివారం కర్నూలు అవుట్డోర్ స్టేడియం నందు రాష్ట్ర జట్టుకు వారు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా డిఎస్డిఓ భూపతిరావు మాట్లాడుతూ** జిల్లా నుంచి ఎంపికైన క్రీడాకారులకు టీజీవి సంస్థల తరపున ఆర్థిక ప్రోత్సాహాన్ని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అందించారని తెలిపారు.రాష్ట్ర క్రీడాకారులు పథకాలే లక్ష్యం ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అనంతరం జిల్లా ఒలంపిక్ సంఘం కార్య నిర్వాహక కార్యదర్శి సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం శుభపరిణామం అన్నారు. జిల్లాకు చెందిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో పథకాలు సాధిస్తే కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం తరఫున సత్కారఅందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలోడీఎస్ఎ స్పోర్ట్స్ కోచ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



మహానంది జనవరి 03 (నంది పత్రిక):- అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం పోలీసులు హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్,వెంకటేశ్వర్లు, రఫీ,మహిళా పోలీసు మౌనిక పేర్కొన్నారు. మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు.వారు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు తిను బండారాలు ఇస్తే తినరాదు తీసుకోరాదన్నారు.అత్యవసర సమయాలలో పోలీస్ ఎమర్జెన్సీ నెంబర్ 112 సంప్రదించాలన్నారు.

## ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలి

**డా.ఏ.ఉమామహేశ్వర్ కుమార్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి**

బద్వేల్ జనవరి 3( నంది పత్రిక ): బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో 03/1/2026 న ప్రైవేట్ హాస్పిటల్ వాసుదేవ హాస్పిటల్ మరియు శ్రీరామ డెంటల్ క్లినిక్,ప్రసాద్ డెంటల్ క్లినిక్, శ్రీనివాస హాస్పిటల్ డాక్టర్ ఏ. ఉమామహేశ్వర్ కుమార్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కడప వారు ఇన్స్పెక్షన్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కడప వారు మాట్లాడుతూ హాస్పిటల్ రిజిస్ట్రేషన్ నాన్స్ ప్రకారము అన్ని వసతులు ఉండేటట్లు చూసుకుని ఫైర్ ఎన్ఓసి,బయోమెడికల్ వేస్టేజ్ మేనేజ్మెంట్, పారామెడికల్ సిబ్బంది అర్హత ల్యాబ్ టెక్నీషియన్ యొక్క అర్హత మరియు ఎక్స్రే ప్లాంటు ఎక్స్రే టెక్నీషియన్ యొక్క అర్హత ఉన్నటువంటి సిబ్బందిని నియమించుకొని హాస్పిటల్లో నిర్వహించాలని, అదేవిధంగా హాస్పిటల్ యొక్క పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రైవేటు డాక్టర్స్ కు ఆదేశించడం అయినది, ప్రైవేట్ హాస్పిటల్ నందు ఏదైనా సక్రమంగా లేకపోతే హాస్పిటల్లో మూసి వేయబడునని పేర్కొనడమైనది కావున ప్రైవేట్ హాస్పిటల్లో రిజిస్ట్రేషన్ యొక్క నామ్స్ ప్రకారము ప్రతి ఒక్కరు పాటించి సక్రమంగా నిర్వహించాలని ప్రైవేట్ డాక్టర్లను ఆదేశించడం అయినది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ల్యాబ్ ను హాస్పటల్ యొక్క పరిసరాలను హాస్పిటల్లో నిర్వహించు ఎక్స్రే ప్లాంట్లను బయో మెడికల్ వేస్ట్, ఫైర్ ఎన్ ఓ సి సంబంధించినటువంటి పత్రాలను క్షుణంగా పరిశీలించడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి. మల్లేష్ ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి బద్వేల్, డాక్టర్ జి రాజేష్ కుమార్ డాక్టర్ మహేశ్వర్ రెడ్డి డాక్టర్ శరత్ చంద్ర, ప్రైవేట్ డాక్టర్స్, పిఓడిటి ఆఫీసు నుండి రమణమ్మ హెచ్,ఇ, ఇ, ఓ, జిల్లా మాస్ మీడియా ఆఫీసు నుండి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మరియకుమారి, బి వెంగయ్య హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, వి శివరాం రెడ్డి,వెంకటేశ్వర్లు హెల్త్ సూపర్వైజర్స్, హెల్త్ అసిస్టెంట్స్ వి.జనార్దన్ రావు, శ్రీరాములయ్య వారు పాల్గొన్నారు



# రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి.

**ఒక ప్రత్యేక డ్రైవ్ గా పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ చేసేందుకు రెవెన్యూ అధికారులు శ్రద్ధ తీసుకోవాలి.**

**పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ సమయంలో రెవెన్యూ అధికారులు రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలి.**

**ఆర్డీవోలు ప్రతిరోజు రెండు గ్రామాలలో పర్యటించి పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ పర్యవేక్షించాలి.**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



బీమవరం చీఫ్ బ్యూరో జనవరి 3 నంది పత్రిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, క్షేత్రస్థాయిలో సమస్యలపై పై మండలాల వారీగా సంబంధిత ఆర్డీవోలు,తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి రెవెన్యూ అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. విఆర్వోలు రైతుల ఇంటిఇంటికి వెళ్లి పట్టాదారు పాసుపుస్తకాలు అందించి వారితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. పట్టాదారు పాస పుస్తకాలలో తప్పులు ఉంటే అటువంటి వాటిని పంపిణీ చేయవద్దని సూచించారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు జనవరి 9వ తేదీ లోపుగా రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను నూరు శాతం అందించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. ఈ కేవైసీ తప్పనిసరిగా చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్దేశాన్ని రైతులకు తెలియజేయాలన్నారు. రీ సర్వే గ్రామసభల నిర్వహణ సమయంలో రైతుల నుండి ఎక్కువ సమస్యలు వచ్చిన గ్రామాలలో సంబంధిత ఆర్డీవోలు పర్యటించి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. పట్టాదారు పాసుపుస్తకాల ముద్రణలో తప్పులు దొర్లినట్లయితే సంబంధిత తప్పులను సరిచేసి తిరిగి డేటా పంపించే సమయంలో ఎటువంటి తప్పులు దొరలకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఐ వి ఆర్ ఎస్ కాల్స్ ద్వారా రైతుల స్పందన సంతృప్తికరంగా ఉండే విధంగా వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. గ్రామాలకు బయట ఉన్న రైతులకు ఫోన్ చేసి పట్టాదారు పాసుపుస్తకాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు పంపిణీ ప్రారంభం కానీ మండలాలలో ఆయా శాసనసభ్యులతో మాట్లాడి వెంటనే పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులు ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్ఓ బి.శివ నారాయణ రెడ్డి,ఆర్డీవోలు, తహసిల్దారులు పాల్గొన్నారు.

# రైతులకు పట్టాదారు పాస్‌బుక్ లు పంపిణీ



బండి ఆత్మకూరు నందిపత్రిక 03 : శనివారం మండల పరిధిలోని కాకనూరు ,పరమటూరు గ్రామంలో రైతులు రాజముద్ర తో కూడిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసినట్లు తహసిల్దారు పద్మావతమ్మ తెలిపారు. రైతుల నుండి పాత పట్టాదారు పాసుపుస్తకాలు స్వీకరించిన అనంతరం ఈ-కేవైసీ పూర్తి చేసిన రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లను పంపిణీ చేశారు. కాకనూరు గ్రామానికి 483 పాసు పుస్తకాలు ప్రభుత్వం నుండి జారీ అయ్యాయని 45 మంది రైతులకు ఈకేవైసీ పూర్తి చేసి నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారన్నారు. పరమటూరు గ్రామంలో479 పాసు పుస్తకాలు ప్రభుత్వం నుండి జారీ అయ్యాయని 34 మంది రైతులకు ఈకేవైసీ పూర్తి చేసి నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారన్నారు ఈ సందర్భంగా తహసిల్దార్ పద్మావతమ్మ మాట్లాడుతూ రైతుల భూ హక్కులకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భూమి వివరాల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేశామని పాత పట్టాదారు పాస్‌బుక్‌లను స్వీకరించి ఈ-కేవైసీ అనంతరం మాత్రమే కొత్త పాస్‌బుక్‌లు జారీ చేస్తున్నట్లు వెల్లడించారు.రైతులు తమ భూమి వివరాలను పరిశీలించి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, వీఆర్వోలు నాగేశ్వరయ్య, కృష్ణ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు. కాకనూరు లో రైతులకు పాసు పుస్తకాలు అందజేస్తున్న తహసిల్దారు పద్మావతమ్మ

# సర్వేలలో ఉద్యోగులందరూ పాల్గొనాల్సిందే

బండి ఆత్మకూరు నందిపత్రిక: ప్రభుత్వం చేపడుతున్న పలు సర్వేలలో ప్రతి సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు అందరూ పాల్గొనాల్సిందేనని, ఎవరికి మినహాయింపు లేదని బండి ఆత్మకూరు ఎంపీడీవో గాయత్రీ సిబ్బందికి సూచనలు జారీ చేశారు. గ్రామ సచివాలయలలో పనిచేస్తున్న ఉద్యోగుల తో పాటు గ్రామ రెవెన్యూ అధికారులు ,విలేజ్ సర్వేయర్లు అందరూ ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలను నిర్ణిత సమయంలో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.పౌరులకు ప్రజా సేవలను, పారదర్శకంగా సమర్థవంతంగా అందించేందుకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉద్యోగులందరూ సర్వేలు చేపట్టాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న ఫ్యామిలీ సర్వే, వాట్సాప్ గవర్నెన్స్, పెండింగ్ ఈ కేవైసీ తో పాటు ఎం బి యు సర్వేలను త్వరత్వరగతిన పూర్తి చేయాలని కోరారు. ఇందులో ఉద్యోగులకు ఎలాంటి మినహాయింపు లేదని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు.

# ఐదు సంవత్సరాల పిల్లలకు టీకాలు వేయించండి

కర్నూలు నంది పత్రిక.... ముజాఫర్ నగర్ పరిధిలోని కల్లూరు , ఓల్డ్ కల్లూరు, ఇందిరమ్మ కట్ట సచివాలయాల్లో జరుగుతున్న వ్యాది నిరోధక టీకాల కార్యకరమాన్ని జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్. ఉమా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు, 5 సంలు లోపు పిల్లలకు ఇవ్వవలసిన టీకాలను క్రమం తప్పక ఇవ్వాలని ఆ వివరాలను కార్డు నందు నమోదుచేసి ఎప్పటికప్పుడు మరియు పోర్టల్ నందు అప్లోడ్ చేయాలని తెలిపారు. ఈ టీకాల వల్లన పిల్లలను వ్యాదుల బారినుండి కాపాడ వచ్చునని తెలిపారు. అంతేకాకుండా గర్భవతులను 12 వారల లోపు నమోదుచేసుకొని సమయానుసార ఆరోగ్య సేవలు అందించాలని మరియు వారు కాన్పుకు వెళ్ళవలసిన ఆసుపత్రిని ముందుగానే గుర్తించి ఆవివరాలను నందు నమోదు చేయాలి. అలాగే స్పెసింగ్ మెథడ్స్ గురించి, ఆశాలు వారి పరిధి లోని అర్హులైన జంట లకు తెలియజేయలని తెలిపారు .ఆరోగ్య ,ఆశా కార్యకర్తలు గృహసందర్శనాలలో బాలింత ,నవజాత శిశువు సంరక్షణ విజిట్స్ చేసి బిడ్డను వెచ్చగా ఉంచడం ,బిడ్డకు కేవలం తల్లిపాలు ఇవ్వడం , బొడ్డు ప్రాంతం పొడిగా ఉండాలి ,చేతులు శుభ్రం చేసుకోవడం ,పిల్లల పెంపకం , కుటుంబ నియంత్రణ మొదలగు అంశాలపై తల్లి కి కౌన్సిలింగ్ ఇస్తూ ఆ వివరాలను యాప్ నందు పొందుపరచాలని తెలిపారు. అనంతరం కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ని సందర్శించి రిపోర్ట్స్ , రికార్డ్స్ పరిశీలించి అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అములు చేస్తూ అభివృద్ధి చెందాలని తగు సలహాలు సూచనలు తెలియజేశారు . ఈ కార్యక్రమములో మెడికల్ ఆఫీసర్ డా మోతిలాల్ నాయక్ , డిసియశీ ప్రసాద్ , ఆరోగ్య , ఆశా కార్యకర్తలు, తల్లులు మొదలగు వారు పాల్గొన్నారు.



# శ్రీ ఆంజనేయ కోదండ రామస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ గా డాక్టర్ అనిల్ కుమార్

**9 మందితో నూతన ధర్మకర్తల మండలిని నియమించిన రాష్ట్ర ప్రభుత్వం**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి ఫరూక్ కు ధన్యవాదాలు తెలిపిన డాక్టర్ అనిల్ కుమార్**

**ఆదివారం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం**



నంద్యాల సిటీ బ్యూరో జనవరి 3 ( నంది పత్రిక ). నంద్యాలలో పురాతనమైన ప్రముఖ ఆలయం శ్రీ ఆంజనేయ కోదండ రామస్వామి దేవస్థానానికి రాష్ట్ర ప్రభుత్వం నూతన ధర్మకర్తల మండలిని నియమించింది. చైర్మన్ గా నంద్యాలకు చెందిన ప్రముఖ ఈఎన్టీ వైద్యులు డాక్టర్ వి.అనిల్ కుమార్ ను ఎంపిక చేశారు. సభ్యులుగా బి.పద్మావతి, బి. బజరి, యం. నాగయ్య, ఎ. భారతి, ఎం. గురు బాబు,కె.వెంకటలక్ష్మి, ఎన్. జంబులయ్య, జి. వి. సుబ్బయ్య లను నియమించారు. నాలుగవ తేదీ ఆదివారం ఉదయం పదిన్నర గంటలకు దేవాలయం ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహిస్తారు. తదుపరి సమావేశం విక్టోరియా రీడింగ్ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మైనారిటీ సంక్షేమ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా, గౌరవ అతిధులుగా జిల్లా కలెక్టర్ రాజకుమారి,పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి, విశిష్ట అతిథులుగా తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి.ఫిరోజ్, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,రోటరీ జిల్లా మాజీ గవర్నర్ కందుకూరి శ్రీరామ మూర్తి లను, పట్టణ ప్రముఖులను, నాయకులను ఆహ్వానించామని చైర్మన్ గా ఎంపికైన డాక్టర్ అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ పదవికి తనను,సభ్యులను ఎంపిక చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు,మంత్రి ఫరూక్ కు ధన్యవాదాలు తెలిపారు. ప్రమాణ స్వీకారం తర్వాత ధర్మకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి అధికారులతో చర్చించి మంత్రి ఫరూక్ సహకారంతో ఆలయ అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తామని అన్నారు.

# మీ భూమి - మీ హక్కు కార్యక్రమం ను విజయవంతం చేయండి

**పాజిటివ్ పబ్లిక్ పెర్సెప్షన్ లో మంచి ఫీడ్ బ్యాక్ రావాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**

కర్నూలు , నంది పత్రిక....మీ భూమి – మీ హక్కు కార్యక్రమం లో రాజముద్ర తో ఉన్న పాసు పుస్తకాల పంపిణి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి అని , జనవరి 9 వ తేదీ వరకు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి తాహాసీల్దార్ ల ను ఆదేశించారు.శనివారం సాయంకాలం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఆర్డీఓలు , తాహాసీల్దారుల తో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ... ప్రస్తుతం జరుగుతున్న " మీ భూమి – మీ హక్కు " రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసి పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ లో జిల్లాను మంచి స్థానంలో ఉంచాలని తహసీల్దారులను ఆదేశించారు. జిల్లాకు 94 వేల పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చాయని అందులో 141 గ్రామాలలో 16,885 పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకాల లో ఇంటి పేరు , వ్యక్తి పేరు , సీరియల్ నెంబర్ , గ్రామము , ప్రాంతము , ఫోటో , భూమి విస్తీర్ణము మొదలగు విషయాలన్నీ ఎటువంటి పొరపాట్లు జరగకుండా అక్షర దోషాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఈ విషయంపై వీఆర్వోలతో సర్టిఫికెట్ తీసుకోవాలని ఆ తరువాత పాస్ పుస్తకాలను ప్రింట్ చేయించాలని ఆదేశించారు. ఈ కేవైసీ లో పొరపాట్లు ఉంటే తహసీల్దార్లకు సరిచేసే అవకాశం ఉన్నదని ఆ విధంగా చేయాలని ఆదేశించారు. " మీ భూమి – మీ హక్కు " రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యేను , ఎంపీ మరియు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలన్నీ ఆర్డిఓ ఆధ్వర్యంలో , పర్యవేక్షణలో జరగాలని జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ లు కూడా కార్యాలయాలకు వచ్చి పర్యవేక్షిస్తామని తెలిపారు. కావున అన్ని విషయాలు జాగ్రత్తగా పర్యవేక్షించుకోవాలని ఆదేశించారు. పాత పాస్ బుక్ వెనుక కు తీసుకొని మాత్రమే కొత్తది ఇవ్వాలని తెలిపారు. మూడు నెలల లోపల ప్రస్తుతం పీజీఆర్ఎస్ లో ఉన్న గ్రీవెన్స్ అన్నిటిని క్లియర్ చేయాలని ఆదేశించారు. ఎలక్ట్రోల్ మ్యాపింగ్ పనులు కూడా జరుగుతూ ఉండాలని ఆదేశించారు. డిజిటల్ అసిస్టెంట్లు , వీఆర్వోలు తో సమావేశం నిర్వహించుకుని సక్రమంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ... డిజిటల్ అసిస్టెంట్లు సక్రమంగా పనిచేసే చర్యలు తీసుకోవాలని, పట్టాదారు పాసుపుస్తకాలు తయారీలో తప్పకుండా ఈ కేవైసీ , పేరు , సీరియల్ నెంబర్ , ఫోటో , విస్తీర్ణం మొదలగు విషయాలపై అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని నియమాలు పాటించాలని తహసిల్దార్లను ఆదేశించారు.ఈ సమావేశానికి వచ్చిన ఆర్టీవోలు , తహసిల్దార్లకు డిఆర్ఓ వెంకట నారాయణమ్మ ఈ మధ్య వచ్చిన జీవోలు , సర్క్యులర్లు వాటి ప్రాధాన్యత మొదలగు విషయాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి తగిన విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.ఈ సమావేశానికి ఆదోని ఇంచార్జ్ సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ , కర్నూలు , పత్తికొండ ఆర్డీఓ లు సందీప్ కుమార్ , భరత్ రెడ్డి ,కలెక్టరేట్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు , జిల్లా లోని తహసీల్దారులు పాల్గొన్నారు.



# ప్రజారోగ్యంపై దృష్టి సారించాలి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పిలుపు



పోరుమామిళ్ళ, జనవరి 3 (నంది పత్రిక ):ప్రజలందరూ సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైసిపి రాష్ట్ర డాక్టర్ల విభాగం కార్యదర్శి కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. శనివారం పట్టణంలో ప్రైవేటు డాక్టర్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే అన్ని హాస్పిటల్స్ లో నెలకొన్న వివిధ సమస్యలపై చర్చించారు. దేశంలో పలు చోట్ల డాక్టర్లపై అనవసరంగా దాడులు జరుగుతున్నాయని, మంచి పద్ధతి కాదని అన్నారు. అలాంటి వారిపై చట్టం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాజేశ్వరి, రమణారెడ్డి, బాలకృష్ణరెడ్డి, మృదుల, కార్తీక్, రంగారెడ్డి, జనార్ధన్, జయరాం, సుబ్బయ్య, శివకృష్ణ, లక్ష్మి, సాయిపాల్గొన్నారు.

# పశుసంవర్ధకసహాయ సంచాలకులుగా మనోరంజన్ ప్రతాప్ నియామకం.



రుద్రవరం ప్రతినిధి జనవరి 03 (నంది పత్రిక): పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులుగా పదోన్నతి పొంది రుద్రవరం మండల సహాయ సంచాలకులుగా మనోరంజన్ ప్రతాప్ శనివారం బాధ్యతలను చేపట్టారు. గతంలో రుద్రవరం సహాయ సంచాలకులుగా విధులు నిర్వహిస్తున్న సుభాన్ భాష పదోన్నతి పై బదిలి కావడంతో ఆ స్థానంలో సంబంధిత ఉన్నతాధికారులు మండలంలోని ఎర్రగుడిదిన్నే పశువైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న మనోరంజన్ ప్రతాప్ కు సహాయ సంచాలకులుగా పదోన్నతి కల్పిస్తూ ఆదేశాలు ఇవ్వడంతో శనివారం ఉప సంచాలకులు రమణయ్య ఆధ్వర్యంలో బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు చెందిన పలువురు ప్రభుత్వ అధికారులు , శ్రేయోభిలాషులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళా ఉపాధ్యాయులకు ఆదర్శం సావిత్రిబాయి పూలే



ఆళ్లగడ్డ( ఉయ్యాలవాడ) జనవరి 3 నంది పత్రిక సావిత్రిబాయి పూలే జన్మదినం పురస్కరించుకొని ఉయ్యాలవాడ మండల రిసో ర్స్ లో 6మంది మహిళా ఉపాధ్యాయులు ఎస్ ఉషారాణి, జడ్.పి.హెచ్ మాయలూరు, ఎస్ చంద్రకళ ఎంపీ ఎస్ బోడెమ్మనూరు, సీత లక్ష్మమ్మ తెలుగు పండిట్ బి లక్ష్మీదేవి జెడ్ పి హెచ్ ఎస్ హరివరం, టీ లక్ష్మీదేవి ఇంగ్లీష్ కేజీబీవీ పుచ్చకాయలపల్లె కే వసుంధర, ఏపీ ఎమ్మెస్ లను ఉయ్యాలవాడ ఎంఈఓ రఘురాం రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణయ్య మహిళా ఉపాధ్యాయులు, సావిత్రిబాయి పూలే గురించి ఆమె జీవిత విశేషాలు మహిళల తొలి ఉపాధ్యాయులుగా చేసిన సేవలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవి రమణయ్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ



రుద్రవరం ప్రతినిధి జనవరి 03 (నంది పత్రిక): మండల కేంద్రం రుద్రవరంలోని మెయిన్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండల టిడిపి కన్వీనర్ లింగం వెంకట రంగనాయకులు శెట్టి చిన్నకుమారుడు దివంగత వినోద్ కుమార్ జ్ఞాపకార్థం పెద్ద కుమారుడు ప్రవీణ్ కుమార్, మనవలు లింగము దీక్షిత్ వేదాన్స్, లు దాదాపు 150 మంది విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ తిరుపాలు, గాంధీ సురేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు క్యాలెండర్ డైరీ ని ఆవిష్కరించన ఎంఈఓ రఘురాం రెడ్డి



ఆళ్లగడ్డ(ఉయ్యాలవాడ) జనవరి 3 నంది పత్రిక ) నూతన సంవత్సరం పురస్కరించుకొని శనివారం నాడు ఉయ్యాలవాడ మండలం విద్యాశాఖ అధికారి రఘురాం రెడ్డి పి ఆర్ టి యు డైరీ ని క్యాలెండర్ ను ప్యాకెట్ క్యాలెండర్ను రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై వి రమణయ్య తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు రవి కుమార్ ప్రధాన కార్యదర్శి ఆదాం జిల్లా కౌన్సిలర్ నాగేశ్వరయ్య మహానందీ రెడ్డి, శివారెడ్డి, భాష, విజయరాజు, రాంపుల్లారెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు చైతన్యం కావాలి... జాకీర్ హుస్సేన్



జూపాడుబంగ్లా :జనవరి 3: (నంది పత్రిక) సంఘసంస్కర్త తొలి మహిళా ఉపాధ్యాయులు రచయిత్రి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తర్తూరు గ్రామం ఎంపీపీ పాఠశాలలో జాకీర్ హుస్సేన్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో మొదటి ఉపాధ్యాయులుగా సావిత్రిబాయి పూలే అన్నారు. మహిళలు ప్రతి ఒక్కరు చదువుకొని ఆదర్శంగా ఉండాలని అన్నారు. సావిత్రిబాయి పూలే మహిళల విద్య కొరకు చేసిన సేవ ప్రతి ఒక్కరి హృదయాలలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

**నియోజకవర్గ ప్రజలకు తిరుమలేశుని చల్లని దీవెనలు కలగాలని కోరుకున్న... మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి**

జూపాడుబంగ్లా , జనవరి :3:( నంది పత్రిక): శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి నందికొట్కూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి దంపతులు కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కలియుగ దైవం శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో రైతులు వ్యవసాయ కూలీలు తో పాటు అన్ని వర్గాల ప్రజలపై తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అందరూ సుఖశాంతులతో ప్రశాంత జీవనం కొనసాగించాలని ఆ ఏడుకొండలవాడిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.



# పర్యాటక కేంద్రం.. గండికోట ఉత్సవాల నిర్వహణకు సన్నద్ధం కండి



## జనవరి 11,12 ,13వ తేదీలలో గండికోట ఉత్సవాల నిర్వహణకు ముందస్తు ప్రణాళికతో సన్నద్ధం కండి: జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి...

కడప చీఫ్ బ్యూరో జనవరి 3 నంది పత్రిక 2026 జనవరి 11, 12, 13 వ తేదీలలో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించ నున్న గండికోట ఉత్సవాల నిర్వహణకు ముందస్తు ప్రణాళిక తో సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జమ్మలమడుగు నియోజకవర్గం గండికోట నందు గండి కోట ఉత్సవాల నిర్వహణ మరియు సాస్కి పర్యాటక అభివృద్ధి పనులపై పరిశీలించి... ఉత్సవాలకు సంబంధించి సభా వేదిక,స్టాల్స్ ఏర్పాటు,పార్కింగ్, ఇతర సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించి పరిశీలించారు..లి గండి కోట ఉత్సవాల ను విజయవంతంగా నిర్వహించేందుకు తయారు చేసిన కార్యాచరణ ప్రణాళిక మేరకు చేయవలసిన ఏర్పాటు పై దిశా నిర్దేశం చేశారు గండికోట ఉత్సవాలను జిల్లా పర్యాటక, చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని దేశం నలు దిక్కులా చాటేలా..దేశంనలుమూలలా విస్తరింప జేసేలా కొన్ని ప్రధానమైన పనులను త్వరితగతిన పూర్తిచేయడం జరుగుతోందన్నారు.ఉత్సవాలకు మునుపే పూర్తి కావాల్సిన పలుముఖ్యమైన పనులను పరిశీలించి.. ఎంట్రన్స్,వెలివేషన్, పార్కింగ్,అమినిటీ భవనం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎపిటిడిసి ఇంజనీర్లు, ప్రాజెక్ట్ కన్సల్టెంట్ లను ఆదేశించారు.గండికోట ప్రాంతాన్ని సాస్కి పథకం ద్వారా రూ.79 కోట్లతో అభివృద్ధి చేసి అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే పర్యాటకులు బస చేసేలా స్టార్ హోటళ్లు, ఇతర ఆకర్షణీయమైన నిర్మాణాలు చేపట్టడం జరుగుతోందన్నారు. పర్యాటకులకు సంతృప్తి కరమైన అనుభూతిని అందించేందుకు 10,000 చ.అడుగుల విస్తీర్ణంలో టూరిస్టు ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను, 4000 చ.అడుగుల విస్తీర్ణంలో రెండు అమినిటీస్, ఇన్ఫర్మేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. అలాగే ఒక టెంట్ సిటీ, 1.5 కిలో మీటరు మేరా గండికోట ఫోర్టు నుండి విజిటర్స్ సెంటర్ వరకు వాకింట్ ట్రెయల్ ను నిర్మించడంజరుగుతోందన్నారుఈ మార్గం మొత్తం కూడా వెహికల్ ఫ్రీ జోన్ గా కేటాయించి..



ఈ మార్గానికి ఇరువైపులా పర్యాటకులు చక్కటి ఆహ్లాదకరమైన అనుభూతిని పొందేలా పలు ప్రత్యేక నిర్మాణాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గండికోట కొట్టాలపల్లె నుండి గండికోట రిజర్వాయర్, డ్యామ్ అందాలను వీక్షించడం తో పాటు.. ఆ మార్గాన్ని కలిపే అనుకూలతలను, గండికోట గార్జ్ వ్యూ పాయింట్ ను పరిశీలించారు.

**మైలవరం జలాశయం పరిశీలన** ఈ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ మైలవరం జలాశయాన్ని నీటినిలువ సామర్థ్యాన్ని పరిశీలించారు.ఈ క్షేత్రస్థాయి పర్యటనలో జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ,డి ఆర్ డి ఏ, డ్వామా,మెప్మా పీడీ ఆదిశేషా రెడ్డి,రాజ్యలక్ష్మి,కిరణ్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ చంద్ర శేఖర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు..


## టిడిపి తాలూకా నేత భార్గవ్ రామ్ గారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పిఎండి ఉస్మాన్



శిరివెళ్ల : మండల కేంద్రంలోని మర్కస్ మసీదు అధ్యక్షులు న్యాయవాది ఇతర ప్రముఖులు టిడిపి నేతలు బూతు లెవెల్ ఇన్చార్జీలు గౌరవ ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారి ఆఫీసులో కలిసి పట్టు శాలువలు కప్పి పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జనవరి 1న భార్గవ్ రాము గారు అందుబాటులో లేకపోవడం వల్ల టిడిపి నాయకులు భూమా అభిమానులు నాడు కలవలేకపోయారు. నేడు అందుబాటులో ఉండడం వల్ల అభిమాన నేతను కలిసి ఘన సన్మానం చేశారు. 2026 నూతన సంవత్సరంలో చేపట్టే ప్రతి పనిలో సకల విజయాలు చేగురాలని ప్రజాసేవలో మరింత ముందుకు వెళ్లే శక్తి సామర్థ్యాలు ఆ దేవుడు భార్గవ్ రామ్ గారికి అందించాలని పిఎండి ఉస్మాన్ సార్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎన్ సిద్ధిక్ ఇర్ఫాన్, వసీం అక్రమ్, రఫీ, జి జాకీర్ ఇతర టిడిపి నాయకులు ప్రముఖులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం.

### ఆలయ కార్య నిర్వాహకులు గోవర్ధన్.



సిరివెళ్ల (నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని గుండంపాడు గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయమంతా శనివారం భక్తులతో కిటకిటలాడింది. కోరిన కోర్కెలు తీర్చుతూ భక్తుల కొంగు బంగారమై విరాజిల్లుతోంది. శనివారం ఉదయాన్నే శ్రీ వెంకటేశ్వర స్వామికి బంగారు,వెండి ఆభరణాలు ధరించడంతో ఆలయ నిర్వహ కులు గోవర్ధన్ స్వామి శ్రీ వెంకటేశ్వర స్వామికి ఆకు పూజ అభిషేకం, తీర్థభిషేకం, కుంకుమార్చన, పాలాభిషేకం తదితర అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో ప్రత్యేక క్యూలను ఏర్పాటు చేశారు. భక్తులు ఎటువంటి ఇబ్బంది పడకుండా ప్రత్యేక ఏర్పాటు చేశారు. ఆలయమంతా విద్యుత్కాంతులతో అలంకరించారు.స్వామి వారి ఆశీస్సు లతో కోరిన కోరికలు నెరవేరడంతో భక్తులు పెద్ద సంఖ్యలో విళాలను అందజేశారు. మరి కొంతమంది భక్తులు తోసిన కాడికి కానుకలను హుండిలలో వెసి సమర్పించుకున్నారు.

## ఘనంగా సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుక



కోవెలకుంట్ల జనవరి 3నందిపత్రిక ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ సెంటర్ లో ఉన్న కామ్రేడ్ జీవీ కొండారెడ్డి స్మారక గ్రంథాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో స్థానిక తెలుగుదేశం కార్యకర్తలు,, నాయకులు,, గ్రంథాలయ పాఠకులు,, ప్రజా సంఘాల నాయకులబాధ్యులు పాల్గొని సావిత్రిబాయి పూలే కి ఘనంగా నివాళులర్పించారు..ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడారు. సమాజంలో స్త్రీలకు,,దళితులకు,,చదువుకోడానికి అవకాశం కల్పించని సమయంలో సావిత్రిబాయి పూలే భర్త సహాయంతో చదువుకొని మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా ఆమె చేసిన విద్యా బోధన చరిత్ర గురించి వివరించారు. అదేవిదంగా ప్రభుత్వం వారు ఈ ఉపాధ్యాయురాలి జయంతి దినాన్ని ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో నిర్వహిస్తే బాగుంటుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో రెడ్డిపల్లి ఓబయ్య,,వడ్డే సుబ్బరాయుడు,,కరీం బాషా,,బాలయ్య,,గుండయ్య,, మురళి,,సుబ్బారెడ్డి,,దిబ్బరాజు,,నారాయణ,,డ్రైవర్ గజ్జలయ్యా,, ఆర్టీసీ మహేశ్వర రావు,, తదితరులు సావిత్రిబాయి పూలే కి ఘనంగా నివాళులర్పించారు.

## తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే...

### ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చంద్రకళ



చాగలమర్రి, జనవరి 3నంది పత్రిక భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప సంఘసంస్కర్త, సామాజిక విప్లవ నేత సావిత్రిబాయి పూలే అని ఏఐటీయూసీ అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చంద్రకళ అన్నారు. శనివారం సావిత్రి పూలే జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్త్రీల విద్య హక్కు, ఆత్మగౌరవం కోసం పోరాడిన ఏకైక మహిళ అన్నారు. చదువు కేవలం పురుషులకే కాకుండా మహిళల కోసం ఉపాధ్యాయురాలై అక్షర ఆయుధంగా మహిళను తీర్చిదిద్దారున్నారు. చిన్న వయసులోనే వివాహమై, అక్షర జ్ఞానం లేక తన భర్త అయినా జ్యోతిరావు పూలే వద్ద ఇంట్లోనే చదువు నేర్చుకున్నారన్నారు. ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసుకుని ఉపాధ్యాయురాలుగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. అగ్రవర్ణాలపై, సమాజంలోని చాందస వాదులపై నిరంతర పోరాటం చేశారన్నారు. సామాజిక సేవలో భాగంగా ప్లేగు వ్యాధి సోకిన బాలుని భుజాన మూసుకుంటూ ఆసుపత్రికి చేర్చిన క్రమంలో ఆమెకు కూడా ప్లేగు వ్యాధి సోకి మరణించారన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండడానికి కారణం సావిత్రిబాయి వేసిన పునాదులేనన్నారు. మనం పొందుతున్న విద్యా ఫలాలను స్మరించుకుంటూ జయంతి నాడు నివాళులు అర్పించడం విశేషం అన్నారు.

## మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా వార్షిక ఆరుద్రోత్సవం

### శివ ముక్కోటి సందర్భంగా స్వామివార్లకు ఉత్తర ద్వార పూజ





మహానంది జనవరి 03 (నంది పత్రిక):- మహానంది పుణ్యక్షేత్రంలో లోక కళ్యాణార్థం వార్షిక ఆరుద్రోత్సవం వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దాతలు వారణాసి రామ్మోహన్ రావు, విజయలక్ష్మి సహకారంతో శుక్రవారం అర్ధరాత్రి శనివారం తెల్లవారుజాము వరకు శ్రీ మహానందీశ్వర స్వామి వారికి వేదపండితుల వేద మంత్రోచరణలతో అన్నాభిషేక నిర్వహించారు.ముందుగా గణపతి పూజ,పుణ్యాహవాచనం, ఆలయ,ద్రవ్య శుద్ధి చేసి ప్రదక్షిణగా అన్నమును తెచ్చి వైభవంగా పీఠార్చనలు చేసి మహాన్యాస పఠనం చేశారు.అనంతరం షుమారు 200 కేజీలకు పైగా అన్నప్రసాదమును మడితో తయారుచేసి వేదమంత్రాలు అన్నసూక్తాలతో అభిమంత్రణ అనంతరం వైభవంగా అన్నాభిషేకం నిర్వహించారు.ఆర్ద్రోత్సవం,శివ ముక్కోటి సందర్భంగా అన్నాభిషకం అనంతరం శ్రీ కామేశ్వరీ మహానందీశ్వర స్వామివార్ల ఉత్సవర్లను పల్లకిపై ఉంచి ఉత్తర ద్వారంలో పూజ నిర్వహించారు. అన్నాభిషేక అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు

## రూ.35 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి పరిధిలో కబ్జాకు గురైన సుమారు రూ. 35 కోట్ల విలువైన పార్కు స్థలాలను హైడ్రా అధికారులు కాపాడారు. మొత్తం 3 వేల గజాల విస్తీర్ణంలో ఉన్న రెండు పార్కుల స్థలాలను శనివారం స్వాధీనం చేసుకుని, వాటి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. కూకట్‌పల్లి భాగ్యనగర్ ఫేజ్3 కాలనీలోని పార్కులు ఆక్రమణకు గురయ్యాయని అక్కడి సంక్షేమ సంఘం సభ్యులు 'ప్రజావాణి'లో హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు అధికారులు రంగంలోకి దిగారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, ఆక్రమణలను నిర్ధారించుకున్న తర్వాత ఈ చర్యలు చేపట్టారు.

## ప్రమద నందీశ్వర స్వామిదేవస్థాన కమిటీ చైర్మన్ గా చీకటి వెంకట చలం బాబు.

### 7 మందితో నూతన ధర్మకర్తల మండలిని నియమించిన రాష్ట్ర ప్రభుత్వం

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి ఫరూక్ కు ధన్యవాదాలు తెలిపిన చీకటి చలం బాబు.

### సోమవారం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం



నంద్యాల సిటీ బ్యూరో జనవరి 3 ( నంది పత్రిక ). నంద్యాలలో పురాతనమైన ప్రముఖ ఆలయం శ్రీ ప్రమద నందీశ్వర స్వామి దేవస్థానానికి రాష్ట్ర ప్రభుత్వం నూతన ధర్మకర్తల మండలిని నియమించింది. చైర్మన్ గా నంద్యాలకు చెందిన చీకటి వెంకట చలం బాబును ఎంపిక చేశారు. సభ్యులుగా బుడమకాయల రామకృష్ణా రెడ్డి,చెరుకుపల్లి శివ వరప్రసాద్, మల్లి పెద్ది లక్ష్మీదేవి,చెరుకూరి హుస్సేనమ్మ,చి త్రాల సుబ్బయ్య,బోయిన సుమలత,ఎక్స్ అఫిషియల్ సభ్యులుగా రాఘవేంద్ర శర్మ లను నియమించారు. అయిదవ తేదీ సోమవారం ఉదయం పదిన్నర గంటలకు దేవాలయం ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా, గౌరవ అతిధులుగా జిల్లా కలెక్టర్ రాజకుమారి,పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి,మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి,మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మెన్ ఏవి సుబ్బారెడ్డి విశిష్ట అతిథులుగా తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి.ఫిరోజ్, పట్టణ ప్రముఖులను, నాయకులను ఆహ్వానించామని చైర్మన్ గా ఎంపికైన చీకటి చలం బాబు తెలియజేశారు.ఈ పదవికి తనను,సభ్యులను ఎంపిక చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు,మంత్రి ఫరూక్ కు ధన్యవాదాలు తెలిపారు. ప్రమాణ స్వీకారం తర్వాత ధర్మకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి అధికారులతో చర్చించి మంత్రి ఫరూక్ సహకారంతో ఆలయ అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తామని అన్నారు.


## వెలుగోడులో ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల మంజూరుకు ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర రెడ్డికి వినతి పత్రం అందించిన రూట నాయకులు.



వెలుగోడు, జనవరి 03 (నంది పత్రిక): వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామంలో ఎమ్మెల్యే నివాసంలో రూట నాయకులు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని కలిసి శ్రీశైలం నియోజకవర్గంలోని వెలుగోడు మండలంలో ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలను కోరుతూ రియాసతి ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ( రూట ఏపి) నంద్యాల జిల్లా యూనిట్ నాయకులు శుక్రవారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రూట నంద్యాల జిల్లా అధ్యక్షులు మొమిన్ సైపుల్లా , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. దస్తగీర్ బాషా , జిల్లా ఆర్థిక కార్యదర్శి కె. మహమ్మద్ హనీఫ్, సలాం, మాట్లాడుతూ వెలుగోడు మండలంలో సుమారు 30 వేల మంది ముస్లిం మైనారిటీ ప్రజలు నివసిస్తున్నారు. వెలుగోడు పట్టణంలో 1956 సంవత్సరం నుండి ఉర్దూ ఉన్నత పాఠశాల కొనసాగుతున్నప్పటికీ, ఇప్పటివరకు ఉర్దూ మాధ్యమంలో ఇంటర్మీడియట్ విద్యకు ప్రభుత్వ కళాశాల లేకపోవడం వల్ల 10వ తరగతి వరకు మాత్రమే చదివే పరిస్థితి. ఉండడం వల్ల,ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో, అనేక మంది విద్యార్థులు ఆర్థిక, సామాజిక కారణాల వల్ల చదువును కొనసాగించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వెలుగోడు రేగడ గూడూరు గ్రామం మరియు ఆత్మకూరు ప్రాంతాల విద్యార్థులు కూడా ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.వెలుగోడు మండల ముస్లిం సమాజం ఎన్నో సంవత్సరాలుగా కోరుకుంటున్న ప్రధాన డిమాండ్‌గా ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల అంశం ఉంది. కావున, ఉర్దూ మాధ్యమం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, వెలుగోడు మండలంలో ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. ఈ వినతిపై స్పందించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సమస్యను సానుకూలంగా గుర్తించామని, ఉర్దూ విద్యార్థులకు ఉన్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైన సహాయ చర్యలు తీసుకునేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చినట్లు రూట నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీ క్రియా అలీ ఖాన్,ఇంతియాజ్,ఆరిఫ్, సాదత్, పాల్గొన్నారు.

## గుండెపోటుతో మృతి చెందిన టిడిపి నాయకుని సతీమణి

రుద్రవరం ప్రతినిధి జనవరి 03 (నంది పత్రిక): రుద్రవరం మండలం ముత్తులూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బాల నాగిరెడ్డి గారి సతీమణి ఈరోజు గుండెపోటుతో మృతి చెందింది అన్న విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అక్కడికి వెళ్లి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం భూమా కుటుంబం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని తెలియజేశారు.



## కార్పొరేట్ కళాశాల కు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల

### సర్వాంగ సుందరంగా సరస్వతీ నిలయం

### ఉత్తమ విద్యా అత్యుత్తమ బోధనకు నిలయం.



శిరివెళ్ల (నంది పత్రిక) జిటిఆర్ఎం జూనియర్ కళాశాల : సిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామ పరిధిలోగల గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సర్వాంగ సుందరంగా సకల వసతులతో కార్పొరేట్ స్థాయి కళాశాలలకు దీటుగా నూతన ఓరవడిని సంతరించుకున్నది. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉత్తమ విద్యనందిస్తూ వారి భావితరానికి బాటలు వేస్తున్నట్లు గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దేవిశెట్టి శ్రీనివాసులు తెలియజేశారు. 2026 నూతన సంవత్సరములో సర్వాంగ సుందరంగా కళాశాల క్యాంపస్ సంతరించుకున్నద్ది. విలువలతో కూడిన బోధన అందించేందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల రూపురేఖలను మార్చి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా బోధన సదుపాయాలను కల్పించినట్లు ప్రిన్సిపల్ డి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం గల లెక్షరర్ లు ఉన్నారని విద్యార్థులకు ఉత్తమ విద్యనందిస్తూ వారి భావితరానికి బాటలు వేస్తూ భవిష్యత్తులో ఉత్తమ కొలువులు సాధించడమే ధ్యేయంగా తమ కళాశాల బోధన పద్ధతులను పటిష్టంగా అమలు పరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఉన్నత విద్యను అవలంబించిన లెక్చరర్ల వృత్తి ఎంతో పవిత్రమైనదని విద్యార్థులకు మంచి విద్యతోపాటు పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, నైపుణ్యతను వెలికితీస్తూ వారికి నచ్చిన రంగంలో స్థిరపడేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు.. భావితరాల భవిష్యత్తు అంతా విద్యార్థుల చేతుల్లోనే ఉందని చదువుతోపాటు వినయం, విధేయత, సంస్కారం తదితర సుగుణాలు మానవతా విలువలకు పెద్దపీట వేస్తున్నట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసులు పేర్కొన్నారు. చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేక కార్యచరణ ద్వార విద్యనందించి మంచి ఉత్తీర్ణత సాధించేలా కృషి చేస్తున్నామని అన్నారు. విద్యార్థులు చదువు ముగించి సెల్ ఫోన్ కు బానిస కాకుండా వ్యసనాలకు లోను కాకుండా విద్యను మధ్యలోనే నిలిపివేయకుండా ప్రత్యేక ప్రణాళిక ద్వారా ప్రతిభను వెలికి తీస్తూ ప్రోత్సహిస్తున్నట్లు తెలియజేశారు. గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నైపుణ్యం గల లెక్చరర్లు ఉన్నారని విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి లెక్చరర్ తనదైన శైలిలో ఉత్తమ బోధన అందించి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నట్లు ప్రిన్సిపాల్ దేవిశెట్టి శ్రీనివాసులు పేర్కొన్నారు. తరగతి గదులు విశాలమైన క్రీడా మైదానం పలు క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలకు నిర్వహించే స్టేజి నిర్మాణం. రంగురంగుల కళాశాల భవనం వంటి అత్యాధునిక సకల వసతులు గంగుల తిమ్మారెడ్డి కళాశాలలో నెలకొని ఉన్నాయని ఉచితంగా లభించే కార్పొరేట్ విద్యను ప్రోత్సాహక స్కాలర్షిప్లను ఉచిత మధ్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు.

## రైతుల సంక్షేమమే ధ్యేయం



మహానంది జనవరి 03 (నంది పత్రిక):- రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని అని కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు కొత్త పట్టాదారు పుస్తకాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు భూమి హక్కులను కల్పించాలని గౌరవంతో రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తోందన్నారు.రైతులకు ఎలాంటి భూ సమస్యలు తలెత్తకుండా భద్రత కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కామేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు ఒంటెద్దు ప్రతాపరెడ్డి,భాష్యం రాముడు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సింగల్ విండో సోసైటీ మాజీ చైర్మన్ గుండెపోటుతో మృతి

### టీడీపీ పార్టీ కి తీరని లోటు.. - పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్..



గోస్పాడు,జనవరి04(నంది పత్రిక):- వెంకటసుబ్బారెడ్డి మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. సింగల్ విండో సొసైటీ మాజీ చైర్మన్ ముడిమేళ వెంకటసుబ్బారెడ్డి శనివారం గుండెపోటు తో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఫిరోజ్ గోస్పాడు మండలం జూలెపల్లి గ్రామం లోని వారి స్వగృహానికి చేరుకొని పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ...వెంకటసుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ కి ఎనలేని సేవ చేశారన్నారు. ఆయన సేవలను గుర్తించిన టీడీపీ పార్టీ 2002 నుంచి 2006 వరకు సింగల్ విండో సోసైటీ చైర్మన్ గా నియమించింది అన్నారు. ఫిరోజ్ వెంట టీడీపీ మండల నాయకులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన ప్రభుత్వ ఉద్యోగుల గోదావరి క్రీడా ఉత్సవాలు...







**క్రీడాజ్యోతి ని వెలిగించి నేడు ఘనంగా ప్రారంభించిన ప్రభుత్వ ఉద్యోగుల జిల్లాస్థాయి క్రీడలు...**

**నేడు, రేపు రెండు రోజులపాటు డిఎన్ఆర్ కళాశాల క్రీడా మైదానంలో జరగనున్న క్రీడలు.**

**9 క్రీడాంశాలలో పాల్గొననున్న 235 బృందాలు... 56 మంది అథ్లెటిక్స్...**

**స్వయంగా ఆటలు ఆడి క్రీడా స్ఫూర్తిని రగిలించిన జిల్లా కలెక్టర్.**

**మానసిక ఒత్తిడి తగ్గించుకోవడానికి, శారీరక ఆరోగ్యాన్ని పెంచుకోవడానికి క్రీడలు దోహదపడతాయి**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరం:చీఫ్ బ్యూరో జనవరి 3,నంది పత్రిక. జిల్లా యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన గోదావరి క్రీడా ఉత్సవాలు శనివారం కళాశాల క్రీడా ప్రాంగణంలో ప్రభుత్వ ఉద్యోగుల జిల్లా స్థాయి పోటీలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కీడాజ్యోతిని వెలిగించి అంగరంగ వైభవంగా ప్రారంభించారు. మండల, డివిజన్ స్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన బృందాలు జిల్లా స్థాయిలో తలపడనున్నాయి. శని, ఆదివారాల్లో క్రికెట్, వాలీబాల్, షటిల్ బ్యాట్మెంటన్, చెస్, టెన్ని కాయిట్, త్రో బాల్, క్యారమ్స్, షాట్ పుట్ వంటి 9 క్రీడాంశాలలో 235 బృందాలు, అథ్లెటిక్స్ 56 మందితో క్రీడా పోటీలను నిర్వహించనున్నారు. తొలుత క్రీడాజ్యోతిని వెలిగించిన క్రీడా పరుగుతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డికి క్రీడాజ్యోతిని అందించగా వారు తదుపరి ... ఇలా ఒక్కొక్క జిల్లా అధికారికి అందిస్తూ చివరికి క్రీడాజ్యోతి జిల్లా కలెక్టర్ వద్దకు చేరింది. అనంతరం క్రీడాకారులలో స్ఫూర్తి నింపేందుకు క్రీడా ప్రతిజ్ఞను డిఎస్డివో అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్యానికి, ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, ప్రతి ఉద్యోగి క్రీడలలో పాల్గొనడం ద్వారా ఉద్యోగ విధులను చురుగ్గా నిర్వహించడానికి కృషి చేయాలి అన్నారు. నేడు ఉద్యోగంలో చరవాణి ముఖ్య భూమిక పోషిస్తున్నదని, గతంలో కార్యాలయం విడిచి వెళ్ళి, మరుసటి రోజు కార్యాలయానికి వచ్చేవరకు ఎక్కువ శాఖల ఉద్యోగులు ఉద్యోగ విధులకు దూరంగా కుటుంబంతో ఉల్లాసంగా ఉండేవన్నారు. నేడు సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో టెక్నాలజీతో మనమంతా మేమేకమై సమయంతో నిమిత్తం లేకుండా ఎక్కడవున్న చరవాణితో విధులను నిర్వర్తించడం తప్పని పరిస్థితి అన్నారు. ఇంత ఒత్తిడిలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ఆటవిడుపు, శాఖల మధ్య మంచి స్నేహపూరిత వాతావరణం పెంపొందేల మన జిల్లాలో మాత్రమే గోదావరి క్రీడ ఉత్సవాలను జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణలో రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని భవిష్యత్తులో కొనసాగిస్తూ క్రీడలలో పాల్గొంటారని ఆకాంక్షించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు గోదావరి క్రీడా ఉత్సవాల పేరిట క్రీడలను తొలుత మండల, డివిజన్ స్థాయిలో నిర్వహించడం జరిగిందని, వీటిలో ఉత్తమ ప్రతిభను కనపరచిన టీం లను బృందాలుగా చేర్చి నేడు జిల్లా స్థాయి పోటీలను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఫిట్నెస్ మీద అందరూ అవగాహన కలిగి శారీరిక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. చివరిగా క్రీడలను ప్రారంభిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ క్రికెట్ క్రికెట్ బ్యాటింగ్ చేయగా జిల్లా కలెక్టర్ కుమారుడు చదలవాడ భరత్ బౌలింగ్ చేశారు. అనంతరం వాలీబాల్, టెన్ని కాయిట్ స్వయంగా ఆడి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డిఓలు కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఖతీబ్ కౌసర్ భానో, దాసిరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## వేతనాలు పెంచకపోతే పోరాటానికి సిద్ధం..

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలితమ్మ..



చాగలమర్రి జనవరి 3 నంది పత్రిక అంగన్వాడి టీచర్లకు, సహాయకులకు వేతనాలు పెంచకపోతే పోరాటం చేయక తప్పదని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలితమ్మ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య పిలుపునిచ్చారు. శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేతనాలు పెంచుతామని, జగన్ మిమ్మల్ని నిర్బంధించి ఏ స్మార్ట్ చట్టాన్ని ప్రయోగం చేశాడని, నేను మహిళలను గౌరవిస్తాను వేతనాలు పెంచి ఉద్యోగులుగా గుర్తించి, అండగా ఉంటానని చెప్పి నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఆళ్లగడ్డ సభలో ఎమ్మెల్యే అఖిలప్రియ సమక్షంలో వేదికపై హామీలు ఇచ్చారు అన్నారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ వేతనాలు పెంచకుండా మరోసారి మోసం చేస్తున్నారన్నారు. ధర్నాలు చేస్తే ఉద్యోగం నుండి తొలగిస్తామని ఫోటోలు తీసి బెదిరించేందుకు ప్రయత్నించడం సబబు కాదన్నారు. పని భారాన్ని పెంచి, అనేక యాప్ లను ప్రవేశపెట్టి పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగ రాముడు, జిల్లా అధ్యక్షురాలు వసుంధర దేవి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రకళ, జిల్లా సంయుక్త కార్యదర్శి సీతామహాలక్ష్మి, అంగన్వాడీ యూనియన్ లీడర్లు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



వెలుగోడు, జనవరి 03 (నంది పత్రిక): వెలుగోడు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొని సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వెలుగోడు సర్పంచ్ వేల్పుల జైపాల్ , జిల్లా కో-ఆప్షన్ సభ్యులు ఇలియాస్ ఖాన్ మాట్లాడుతూ సమాజంలో స్త్రీలకు, దళితులకు విద్యాభ్యాసానికి అవకాశాలు లేకున్న కాలంలో సావిత్రిబాయి పూలే భర్త మహాత్మా జ్యోతిరావు పూలే సహకారంతో చదువుకొని దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా విద్యాబోధన చేసి చరిత్ర సృష్టించారని తెలిపారు. మహిళా విద్య, దళితుల అభ్యున్నతికి ఆమె చేసిన సేవలు నేటికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ రెడ్డి, యువ నాయకులు షంషీర్ అలీ, తెలుగు వెంకట రమణ, అచ్చయ్య పాల్గొని సావిత్రిబాయి పూలేకు నివాళులర్పించారు.తదనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన వసతి గృహాలో సర్పంచ్ వేల్పుల జైపాల్, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు ఇలియా ఖాన్, రామ్మోహన్ రెడ్డి, యువ నాయకులు షంషీర్ అలీ, తెలుగు వెంకట రమణ, అచ్చయ్య, మూర్తుజా వలి, రమేష్ మరియు వైఎస్సార్సీపీ నాయకులు పరిశీలించారు.

## గుండంపాడు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పౌర్ణమి వేడుకలు.

### ఆలయ కార్య నిర్వాహకులు గోవర్ధన్. స్వామి



సిరివెళ్ల(నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని గుండంపాడు గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామీ వారి శనివారం పౌర్ణమి వేడుకలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చుతూ భక్తుల కొంగు బంగారమై విరాజిల్లుతున్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్యనిర్వహకులు గోవర్ధన్ స్వామి పర్యవేక్షణలో పౌర్ణమి పూజలు వేడుకలకు భక్తులు తరలివచ్చి స్వాములవారిని దర్శించుకుని కయా కర్పూరం సమర్పించారు. శనివారం ఉదయాన్నే శ్రీ వెంకటేశ్వర స్వామికి బంగారు,వెండి ఆభరణాల అలంకరించి ఆలయ నిర్వహ కులు గోవర్ధన్ స్వామి శ్రీ వెంకటేశ్వర స్వామికి ఆకు పూజ అభిషేకం, తీర్థభిషేకం, కుంకుమార్చన, పాలాభిషేకం చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదములు చేసి స్వామివారి ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఆలయమంతా విద్యుత్కాంతులతో అలంకరించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది చదువుతోపాటు నైపుణ్యం అవసరం







**రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు**

భీమవరం:చీఫ్ బ్యూరో జనవరి 3,నంది పత్రికవిద్యార్థులు భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు చదువుతోపాటు నైపుణ్యం ఎంతో అవసరం అని రాష్ట్ర శాసనసభ ఉపసభావతి కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారులి. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన కెరీర్ ఎగ్జిబిషన్ పోటీలను రాష్ట్ర శాసనసభ ఉపసభావతి కనుమూరి రఘురామకృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంయుక్తంగా ప్రారంభించి, సమగ్ర శిక్ష పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఆలోచన చేసి జిల్లా వ్యాప్తంగా కెరీర్ గైడెన్స్, కౌన్సెలింగ్ కొరకు 6 మంది శిక్షకులను నియమించడం జరిగిందన్నారు. ఇటువంటి అవకాశం ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే ఉందన్నారు. విద్య లక్ష్యాలకు అనుగుణంగా కెరీర్ గైడెన్స్, కౌన్సెలింగ్ జీవితంలోని అన్ని రంగాలలో పిల్లల గరిష్ట వ్యక్తిగత అభివృద్ధిని సులభతరం చేయడం లక్ష్యంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందరి విద్యార్థుల అవసరాలను తీర్చే ప్రయత్నంలో, మార్గదర్శకత్వం, కౌన్సెలింగ్ విద్యను అర్థవంతమైన, సంతృప్తికరమైన అనుభవంగా మారుస్తుందన్నారు. ప్రాథమిక విద్యా స్థాయి నుండే ఒకేషనల్ విద్యను నేర్చుకోవడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణం నిర్మించుకునే విధంగా ఒక ప్లాట్ఫారం వేయటానికి ఒక మంచి ప్లానింగ్ తో స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ముందుకు రావడం ఎంతో సంతోషించదగిన విషయం అన్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలో స్థలం ఉందిగాని ఆట స్థలాలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. పిటిలను పార్ట్ టైం అయినా తీసుకుని ఈ ఒకేషనల్ ట్రైనింగ్ గేమ్స్ లో కూడా శిక్షణ అందించాలన్నారు. విద్యార్థులకు కలిగిన నుంచి ఆలోచనలను మీ హెడ్మాస్టర్లతో పంచుకోవాలని, అవి జిల్లా కలెక్టర్, మా వరకు వచ్చినప్పుడు వాటిని ఎలా ఆచరణలో ఎలా పెట్టవచ్చో ఆలోచన చేసి వాటిని శాయశక్తుల అమలు చేయడానికి కృషి చేస్తామన్నారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు కౌన్సిలర్లు ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నారని, ప్రైవేటు పాఠశాల్లో కూడా ఇటువంటి సహకార వ్యవస్థ లేదన్నారు.

జిల్లా వ్యాప్తంగా 6 మంది మానసిక కౌన్సిలర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, విద్యార్థులు ఎవరైనా ఒత్తిడికి గురి కావడం, భవిష్యత్తును సక్రమంగా మలుచుకోవడం తదితర అంశాలపై కౌన్సిలింగ్ ద్వారా వీరు అవగాహన కల్పిస్తారు అన్నారు. ఈరోజు సమగ్ర శిక్ష పరిధిలోని 27 పాఠశాల నుండి 37 మంది విద్యార్థులు వారి ప్రాజెక్టను ప్రదర్శించడం జరిగిందన్నారు. కలల సాకారానికి నిరంతరం కష్టపడాలని, ప్రారంభంలో వచ్చే అడ్డంకులను అధిగమిస్తూ లక్ష్యానికి చేరువ కావాలన్నారు. విద్యార్థులకు ఆసక్తి కల ట్రేడ్ ను ఎంపిక చేసుకుని దాని యందు నైపుణ్యం సాధిస్తే, ఇంటర్మీడియట్ స్థాయిలో మీరు ఏం చదవాలో నీకే అర్థమవుతుందని, తల్లిదండ్రుల అభిప్రాయాలను మీపై రుద్దడం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసి పి.శ్యాంసుందర్ మాట్లాడుతూ నేటి ప్రదర్శనలలో ఉత్తమంగా ఉన్న ప్రాజెక్టులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయికి పంపడం జరుగుతుంది అన్నారు. జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ అధికారి డి.శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువుపై దృష్టిని కేంద్రీకరించాలని, భాషా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, ఇతర నైపుణ్యాలను కూడా అందిపుచ్చుకోవాలన్నారు. అలా కాకుండా ఆకర్షణలకులోనై తప్పు మార్గంపడితే జీవితాంతం ఇబ్బంది పడతారని హెచ్చరించారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై ఆడపిల్లలు అవగాహన కలిగి ఉండాలన్నారు. తల్లిదండ్రులు లేని 18 సంవత్సరాల లోపు అనాధ పిల్లలను సంరక్షిస్తామని,

ఎవరన్నా ఉంటే స్త్రీ,శిశు సంక్షేసు సంక్షేమ శాఖను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష స్టేట్ కోఆర్డినేటర్ కె.దివ్య, డీఈవో ఇ.నారాయణ, గరల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి జి.ఏ.జెస్సీ దీవెనమ్మ, స్టేట్ అబ్జర్వర్లు భవ్య శ్రీ, శారదా దేవి, జిల్లా ఒకేషనల్ కోఆర్డినేటర్ పి.సంజీవ్ కుమార్, ఏఎంఓ సిహెచ్ చంద్రశేఖర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో సావిత్రిభాయి పూలే జయంతి నిర్వహణ.



కేసముద్రం, జనవరి 03(నంది పత్రిక): భారత దేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలను శనివారం కల్వల ఎంపిపియస్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించి, మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్ళెం వీరారెడ్డి మాట్లాడుతూ దాదాపు 200సంవత్సరాల క్రితం, మహిళలు విద్యకు దూరంగా ఉన్న సమాజంలో అణగారిన వర్గాలలో చైతన్యం కలిగించడం కోసం తన భర్త మహాత్మా జ్యోతి బాపూలే సహాయంతో చదువుకొని, దాదాపు 150 పాఠశాలలను స్థాపించి, మహిళా విద్య కోసం అహర్నిశలు కృషి చేసిన మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని, బాల్య వివాహాలు నిర్మూలించి, వితంతు పునర్ వివాహాలను ప్రోత్సహించినదన్నారు. ఇంత గొప్ప కృషి చేసిన సావిత్రి బాయి పూలే చరిత్ర మరుగున పడి ఆలస్యముగా వెలుగులోకి వచ్చినప్పటికీ, ఈరోజు దేశ వ్యాప్తంగా ఆమె జయంతి వేడుకలు జరుపుకోవడం మహిళా స్వామ్యానికే గర్వకారణం. కావునా సమసమాజ నిర్మాణానికి, అభ్యున్నతికి, అభివృద్ధికి మరింత పాటు పడే విధంగా అందరం సావిత్రి బాయి బాటలో పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు స్వరూప, దీప, షెయనాబి, ఉపాధ్యాయులు గోపి, హరిక్రిష్ణ, క్రిష్ణ, మోహనకృష్ణ, అంగన్ వాడీ టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో మీ భూమి మీ హక్కు కార్యక్రమం

**ప్రభుత్వ రాజముద్ర తో కూడిన పట్టాదారు పాసు పుస్తకముల పంపిణీ : ఇంచార్జి జాయింట్ కలెక్టర్ మరియు మునిసిపల్ కమీషనర్ ఎన్. మౌర్య**



తిరుపతి.చీఫ్ బ్యూరో జనవరి 3నంది పత్రిక రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ హక్కులకు సంపూర్ణ భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన "మీ భూమి మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసు పుస్తకములను పంపిణీ చేయడం జరిగిందని ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమీషనర్ మౌర్య తెలిపారు. చంద్రగిరి మండలం నరసింగాపురం గ్రామంలో వున్న రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసు పుస్తకముల పంపిణీ కార్యక్రమంను స్థానిక చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు, తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్ తో కలసిఇంచార్జి జాయింట్ కలెక్టర్ మరియు మునిసిపల్ కమీషనర్ ఎన్. మౌర్య "మీ భూమి మీ హక్కు" పట్టాదారు పాసు పుస్తకముల కార్యక్రమంను శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరశీలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ నగరపాలక సంస్థ కమీషనర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 23 మండలాలలో 217 గ్రామాలలో 26 212 మంది రైతులకు మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా.. రాజముద్రత తో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా నేడు చంద్రగిరి మండలం నరసింగాపురం గ్రామానికి చెందిన రైతులకు మొత్తం 113 మంది రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకములు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు వారి భూమిపై చట్టబద్ధమైన, స్పష్టమైన హక్కులు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. కొత్త పాసు పుస్తకముల ద్వారా భూమి సర్వే నంబర్లు, విస్తీర్ణం, యజమాని వివరాలు ఖచ్చితంగా నమోదు చేయడం జరిగిందని, దీంతో భూ వివాదాలకు ఎటువంటి ఆటంకాలు ఉండవని తెలిపారు. పాసు పుస్తకంలో తప్పులు ఉన్నచో రైతులు తిరిగి దరఖాస్తు లేదా రీ సర్వేకి పెట్టుకోవచ్చని తెలియజేశారు. రైతులు అందుబాటులో లేకుండా వారి సమీప బంధువుల ద్వారా కూడా పాసు పుస్తకములు పంపిణీ చేసేలా చూస్తామని తెలిపారు. భూ రికార్డుల డిజిటలైజేషన్ ద్వారా రైతులకు బ్యాంకు రుణాలు, పంట బీమా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా అందుతాయని తెలిపారు. ఏవైనా పొరపాట్లు ఉంటే సంబంధిత రెవెన్యూ కార్యాలయాల్లో సవరణ చేయించుకోవాలని రైతులకు సూచించారు. చంద్రగిరి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గతంలో భూ సంబంధిత సమస్యల వల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారంగా "మీ భూమి మీ హక్కు" కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలిపారు. చంద్రగిరి మండలంలోని నరసింగాపురం గ్రామంలో రీ సర్వే పూర్తి చేసిన 113 మందికి రాజముద్ర తో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రీ సర్వే ద్వారా భూ వివాదాలు తొలగిపోతాయని రైతులకు తమ భూమిపై పూర్తి హక్కులు లభిస్తాయి అని అన్నారు. రీ సర్వే ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగినదని రైతులు తమ భూముల వివరాలు క్షేత్రస్థాయిలో సరి చూసుకోవాలని తెలిపారు..డిఆర్ఓ మాట్లాడుతూ... గత ప్రభుత్వము జారీ చేసిన పాత పుస్తకం స్థానంలో ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను ఈరోజు చంద్రగిరి నియోజకవర్గం నరసింగాపురం గ్రామ రైతులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రైతు యొక్క పాసు పుస్తకంలో వారి యొక్క సర్వే నెంబర్లు పేర్లు అన్ని కూడా క్షుణ్ణంగా ప్రింట్ చేసి ముద్రించడం జరిగిందని తెలిపారు. రీ సర్వే, పాసు పుస్తకంలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఎమ్మార్వో , విఆర్వో దృష్టికి రైతులు తీసుకు వెళ్ళొచ్చని తెలిపారు. పై స్థాయి నుంచి క్రింది స్థాయి వరకు సులభతర స్థాయిలో రెవెన్యూ సేవలు రైతులకు అందుబాటులో ఉంటాయి అని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ , ఎమ్మెల్యే, డి ఆర్ ఓ, ఆర్ డి ఓ రైతులకు పట్టాదారు పాసు పుస్తకములు పంపిణీ చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీఓ. రామ్మోహన్, చంద్రగిరి తహసీల్దార్ శివరాం సుబ్బయ్య, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నంది
ఆదివారం 04 - 01 -2026

## జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయి పూలేకు నివాళులు



**కేసముద్రం, జనవరి 03(నంది పత్రిక):**కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్లో శనివారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యాకాంతం గౌడ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలని, మహిళలకు విద్య లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదన్న ఆలోచనతో ఆమె చేసిన సేవలు నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. మహిళలు విద్య, ఆత్మవిశ్వాసం, ధైర్యంతో ముందుకు సాగాలని, ప్రతి విద్యార్థిని సావిత్రిబాయి పూలే ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకున్నారు.

## సిపిఐ వందేళ్ల పండుగను జయప్రదం చేయాలి: సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి.



**కేసముద్రం, జనవరి 03(నంది పత్రిక):**భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) 100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా ఖమ్మం పట్టణ కేంద్రంలో జనవరి 18న 5 లక్షల మందితో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా కేసముద్రం ప్రాంతం నుంచి కదలి రావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో మేడి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన సిపిఐ కేసముద్రం మండల కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి మాట్లాడుతూ దేశంలో నాడు స్వాతంత్ర్యోద్యమం నుండి నేటి వరకు ప్రజల కోసం ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాలు జరుపుకోవడం గర్వకారణమని, ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు వందలాదిగా ఈ ప్రాంతం నుంచి కదలి రావాలని పిలుపునిచ్చారు. దేశంలో ఫాసిస్టు బిజెపి పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. భారతదేశంలో విభజించి పాలించే బిజెపిని ఓడించాలన్నారు. కమ్యూనిస్టులు ఏక్యమవుతున్నారు అనే వార్తకి ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభ ద్వారా ఈ పాలకులకు బుద్ధి చెబుతామన్నారు. 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని, దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సిపిఐ ప్రతినిధులు, శ్రేణులు వేలాదిగా తరలివస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. ఎర్ర చొక్కాలు, ఎర్ర చీరలు ధరించి ఖమ్మంలో కదం తొక్కబోతున్నామని, వందలాదిగా కదలి వచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చొప్పరి శేఖర్, కాసు సాయి చరణ్, కౌటం ఉపేందర్, పూజారి రవి, మడత నారాయణ, చొప్పరి వెంకటయ్య, ఎర్రోజు కర్ణాకర్, మంద శ్రీనివాస్, లక్ష్మి నర్సయ్య, అందె గురువయ్య, ఇమామ్ అలీ, దాసరి యాకయ్య, భూక్య శ్రీను, జుకంటి రవి తదితరులు పాల్గొన్నారు.

## గురుస్వామి బోగోజు నాగేశ్వర చారి జన్మదినోత్సవం సందర్భంగా అన్నదానం.



**కేసముద్రం, జనవరి 3(నంది పత్రిక):**కేసముద్రం శ్రీధర్మశాస్త దేవాలయంలో గురుస్వామి బోగోజు నాగేశ్వరచారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరుముడి ధరించి ఆలయానికి వచ్చిన అయ్యప్ప మాలదారులతో పాటు వారి కుటుంబ సభ్యులు, బంధువులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు పోలేపల్లి యాకూబ్ రెడ్డి, పొదిల నరసింహారెడ్డి, పెరుమాండ్ల ఎల్లగౌడ్, ఇనుగుర్తి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, కేసముద్రం బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్, గాంతి వెంకటరెడ్డి, చింతా కరుణాకర్, కొత్తపల్లి శేఖర్, గురుస్వామి బానోతు సుమన్, శ్రీను, ఉమేష్, సురేష్ అరుణ్, లకావత్ సందీప్, గుగులోతు హరీష్, సామల సంతోష్, గడిదాస్ నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో అందుబాటులోకి యూరియా బుకింగ్ అప్: ఏఓ వెంకన్న




**కేసముద్రం, జనవరి 03(నంది పత్రిక):**మహబూబాబాద్ జిల్లాలో యూరియాను యాప్ ద్వారా పంపిణీ చేసే విధానం రెండో విడతలో ఉందని, త్వరలోనే యూరియా బుకింగ్ యాప్ అందుబాటులోకి వస్తుందని కేసముద్రం వ్యవసాధికారి బి.వెంకన్న అన్నారు. మండలంలోని ప్రతి రైతు గూగుల్ ప్లే స్టోర్ నుండి యూరియా బుకింగ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని అప్డేట్ చేసుకోవాలని సూచించారు. కేసముద్రం మండలంలో గల రెండు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ప్రైవేటు డీలర్ల ద్వారా శనివారం సుమారు 2844 బస్తాల యూరియాను రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పంపిణీ చేశామని, కేసముద్రం మండల రైతులకు గ్రామాల వారిగా రైతు భరోసా పోర్టల్ నుంచి రైతుల లిస్టులు ఒకరోజు ముందు గ్రామాలకు పంపించడం జరుగుతుందన్నారు. అలాగే కేసముద్రం మండలం లోని వివిధ యూరియా పంపిణి సెంటర్లలో మండల పంపిణి విధానాన్ని పరిశీలించారు. రైతులు ఎవరు యూరియా కోసం ఆందోళన చెందవద్దని, మండలానికి కావలసిన యూరియాను రైతులకు విడతలవారీగా తెప్పించి పంపిణీ చేయడం జరుగుతుందని, కావున రైతులు ఎవరు అధైర్య పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాధికారి బి వెంకన్న, పోలీసు సిబ్బంది, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవోలు, వ్యవసాయ విస్తరణ అధికారులు, జిపిఓ పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలోనే అంగన్వాడీ కేంద్రాల బలోపేతం

**- సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి**

**- గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్**

**- ఘనంగా అక్షరాభ్యాసం విహెచ్ ఎన్ డి కార్యక్రమం**



**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జనవరి 03/ నంది పత్రిక:** ప్రజా ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేస్తుందని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. శనివారం అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీ ఆధ్వర్యంలో బీసీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం మూడవ నెంబర్ అంగన్వాడీలో వీ హెచ్ ఎన్ డి కార్యక్రమాన్ని సర్పంచ్ రాధిక శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఇందిర, శ్రావణి, దేవకమ్మ, వెంకటరమణ లతో పాటు ఏఎన్ఎం లుఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యం పెట్టుకుని చదవాలి.

**చదువుతోనే మన తలరాత మారుతుంది.**

**బంగారు భవిష్యత్ కొరకు విద్యార్థులు కష్టపడి చదవాలి.**

**రైల్వే సర్కిల్ ఇన్స్ పెక్టర్ సురేష్ గౌడ్.**



**కేసముద్రం, జనవరి 03(నంది పత్రిక):**కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుర్ర సాయిలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 120 విద్యార్థులకు వ్యాయామ దుస్తులను పంపిణి చేశారు. శనివారం ఉప్పరపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఖమ్మంకు చెందిన మాయ మస్తాన్ మ్యాజిక్ షో విద్యార్థులను అలరించింది. పాఠశాల అభివృద్ధికి గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు సహకరించాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు కోరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్య అతిథి రైల్వే సర్కిల్ ఇన్స్ పెక్టర్ బుర్ర సురేష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతో చదవాలని, ఎన్ని కష్టాలు ఎదురైనా అనుకున్నది సాధించే వరకు ముందుకు సాగాలన్నారు. గ్రామంలో విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ అందేలా గ్రామంలోని ప్రభుత్వ ఉద్యోగులం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రుల సునీతకుమారస్వామి, ఉప సర్పంచ్ ఆవుల ఐలయ్య, ఏంఈఓ కాలేరు యాదగిరి, మజ్దూర్ యూనియన్ వరంగల్ బ్రాంచ్ సెక్రెటరీ యుగంధర్ యాదవ్, జోగు డాంగయ్య, మహేశ్వరచారి, గోపినాథ్, సంపత్, నూకల వెంకటేశ్వర్లు, అనిల్, సందీప్, విజేందర్, శ్రీనివాస్, జ్యోతి, బాలకుమార్, మంద ప్రవీణ్, వినోద్ రాజు, సురేష్, ఎర్రుల మహేందర్, ఎస్సల్ల రాజు, మద్ది దేవేందర్, అరుణ, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 100 కేజీల బియ్యం అందజేసిన హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్.



**కేసముద్రం, జనవరి 03(నంది పత్రిక):**ఇంటికన్నె గ్రామంలో మల్లూరి కుమారస్వామి మరణించగా శనివారం వారి కుటుంబానికి ఇంటికన్నె హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపి 100 కేజీల బియ్యాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు నలమాస సందీప్ మాట్లాడుతూ ఎలాంటి కార్యక్రమాలు అయినా ముందుండి సొంత కుటుంబం వలె ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు షరీఫ్, సహాయక కార్యదర్శి గంధసిరి మల్లేష్, ఉప సర్పంచ్ గణపారపు రమేష్, కోతి సాయిరాం, దొమ్మటి శ్రీకాంత్, కదిర త్రివేణ్, చిర్ర సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో సామాజిక చైతన్యం రావాలి

**ఏటూరునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత**



**ములుగు జిల్లా బ్యూరో, జనవరి 03( నంది పత్రిక )** ప్రజలకు సమాజం పట్ల, ప్రభుత్వ పథకాలు మరియు చట్టాల పట్ల పూర్తి అవగాహన ఉన్నప్పుడే గ్రామాభివృద్ధి వేగంగా జరుగుతుంది“ అని ఏటూరునాగారం గ్రామ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత పేర్కొన్నారు. శనివారం ఏటూరునాగారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ‘ఈనాడు’ అవగాహన సదస్సులో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కాకులమర్రి లక్ష్మణ్ బాబు తో కలిసి ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈనాడు కృషి అభినందనీయం: దశాబ్దాలుగా నిష్పాక్షిక వార్తలతో ప్రజలను చైతన్యపరుస్తున్న ‘ఈనాడు’ పత్రిక, ఇప్పుడు నేరుగా ప్రజల వద్దకు వచ్చి ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించడం చాలా సంతోషకరమనిఅన్నారు.విద్యార్థులు ఇలాంటి సదస్సులనుఉపయోగించుకుని భవిష్యత్తుపై ఒక స్పష్టమైన అవగాహన పెంచుకోవాలని ఆమె సూచించారు.గ్రామస్తుల కోసం ఎంపీడీవో కార్యాలయం ప్రజలందరికీ అందుబాటులో ఉండే ప్రదేశమని, ఇక్కడ ఇలాంటి సదస్సు పెట్టడం వల్ల సామాన్యులకు సైతం ఎంతో మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు.సౌకర్యాల బాధ్యత: సదస్సుకు వచ్చిన వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా గ్రామ పంచాయతీ తరపున అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు జిల్లా పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ బాబు, ప్రజా ప్రతినిధులు ఇతర నాయకులు, ఈనాడు ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో చీరలు, దుప్పట్లు పంపిణీ.



**ములుగు జిల్లా బ్యూరో, జనవరి 3 ( నంది పత్రిక)** ములుగు జిల్లా ,వెంకటాపురం మండల కేంద్రంలోని, గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మండల కోఆర్డినేటర్ జి. ప్రేమ్ రాజు, రాక్ చర్చ నందు నిరుపేదలైన వితంతులకు రెండు వందల మందికి చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వెంకటాపురం మండలం బీసీ మర్రిగూడెం సర్పంచ్ ఎస్. రాజేశ్వరి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సర్పంచ్ మాట్లాడుతూజి ఎస్ ఎస్ వారు చేయుచున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ కాల ప్రసాద్ , సత్యానందం, నతానియల్ ,నెహెమ్యా, కృపానిది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు.

**ములుగు జిల్లా బ్యూరో, జనవరి 3 – ( నంది పత్రిక )** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని, చక్రి మీ సేవలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మీసేవ నిర్వాహకులు చిట్యాల రోజా, చక్రి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చరిత్రలో అక్షరాలు తెలియని అణగారిన తాడిత పీడత బడుగు బలహీన వర్గాలలో మహిళల్లో, అక్షర జ్ఞానాన్ని అందించిన మహోన్నత యోధురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు.స్త్రీ జాతి హక్కుల కోసం సంఘ సంస్కర్తగా అంటరానితన నిర్మూలన కోసం సమ సమాజ స్థాపన కోసం సేవకురాలుగా సమాజ ప్రేమికురాలుగా, పోరాటి నారీగా ఉద్యమ వనితగా కుల నిర్మూలన కోసం వ్యతిరేకంగా, ఈ దేశ పీడిత ప్రజల కోసం పిల్లల్ని సైతం కనకుండా సమాజం కోసం అహర్నిశలు శ్రమించి తన ప్రాణాలను అర్పించిన మహోన్నతరాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు.నేటి ఆధునిక భారతదేశంలో స్త్రీలు అన్ని రంగాల్లో దూసుకుపోవడానికి ముఖ్య కారణం పూలే దంపతులు అన్నారు.ఈ కార్యక్రమంలో సోనీ, శ్రీరామ్, మద్దుకూరి నెహ్రూ గాంధీ తదితరులు పాల్గొన్నారు.



## చదువు కోసం పోరాడిన అక్షర జ్యోతి సావిత్రిభాయి పూలే:హెచ్ఎం బండారు నరేందర్



**కేసముద్రం, జనవరి 03(నంది పత్రిక):**శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వలలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మొదటగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మధ్య యుగపు చీకటి రోజులలో సమాజం అంధకారంలో బంధించబడిన పరిస్థితులు ఉన్న రోజులన్నారు. మూఢ విశ్వాసాలతో, సాంఘిక దురాచారాలతో వెలుగొందితూ స్త్రీలకు చదువుకునే అవకాశం లేక, స్త్రీలను అణిచివేసే కాలంలో భర్త జ్యోతిబాపూలే సహకారంతో చదువుకొని భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పేరు గాయించిందని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే 1848లో పూణేలో మొదటి బాలిక పాఠశాలను స్థాపించి స్త్రీ విద్యకు పునాది వేశారన్నారు. పుస్తకం పట్టిన చేతులు భవిష్యత్తును మార్చగలరని, అంధకారాన్ని చీల్చిన విద్యా దీపమని కొనియాడారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థినీలంతా బాగా చదువుకొని సమాజ సేవలో నిమగ్నం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులైన కే.పార్వతి, రాధాదేవిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం బి.సత్యనారాయణ, తండ సదానందం, వేముల నాగేందర్, రాగి బిక్షపతి, మహంకాళి యాకాంబరం, వి.రాజేంద్ర చారి, బి.బాలాషోరెడ్డి, కే.రాములు, ఎం.శ్రీనివాస్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్ఏ కొప్పుల శంకర్, కే.పార్వతి, ఎండి జుబేర్ అలీ, ఓడపల్లి రాము, జి.నాగరాజు, ఏ.లింగయ్య, ఎస్.సునీల్, ఎస్.రాధాదేవి, లక్ష్మి పాల్గొన్నారు.

## 14వేల ఆర్థిక సహాయం అందజేత.



**కేసముద్రం, జనవరి 03(నంది పత్రిక):** మండలంలోని పెనుగొండ గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఏర్పుల వెంకటయ్య కుటుంబ సభ్యులను శనివారం గ్రామ బిఆర్ఎస్ నేతలు పరామర్శించి, బిఆర్ఎస్ తరపున రూ.14వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామంలో ఏర్పుల వెంకటయ్య కుటుంబ సభ్యుల సేవలు ఎనలేనివని, పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీటీసీ దుబాకుల వెంకన్న గుర్తు చేసుకున్నారు. వెంకటయ్య కుటుంబ సభ్యులకి పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వార్డు సభ్యులు, ముఖ్య నేతలు పుల్లారెడ్డి, జగన్, బాలు, కరుణాకర్, జావీద్, కుమారస్వామి, దర్గయ్య, రమేష్ పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన ఉపాధ్యాయ బృందం.



**కేసముద్రం, జనవరి 03(నంది పత్రిక):**మహిళల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన భారత దేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే సేవలు మహనీయమని మోడల్ కళాశాల, పాఠశాల కల్వల ప్రిన్సిపల్ పరిమి నవీన్ అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయినీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మద్దినేని వీరబాబు, సోమయ్య, రమేష్, చంద్రమోహన్, పార్థు, కృష్ణ నాయక్, చంద్రశేఖర్, సురేందర్, నాగరాజు, పూర్ణ, నరసయ్య, సురేందర్, యాకయ్య, పిడి లలిత, శ్రీదేవి, విజయ కుమారి, శ్వేత, జయరేఖ, రేణుక, అరుణ భాయ్, ప్రవళిక, రమ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు

**పూలమాల వేసి నివాళులర్పించిన కలెక్టర్.**



**మహబూబాబాద్, జనవరి 03(నంది పత్రిక):**భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శనివారం జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ లు హాజరై సావిత్రి భాయి పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉత్తమ విద్యా బోధనలు అందించిన మహిళా ఉపాధ్యాయినీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, వెల్ఫర్ అధికారిణి సబిత, విద్యా శాఖ అధికారులు అప్పారావు, శ్రీరాములు, విజయకుమారి, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళా అక్షర దీపం సావిత్రిబాయి పూలే 195 వ జయంతి నివాళులు.



**కేసముద్రం, జనవరి 03(నంది పత్రిక):**శనివారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే సెంటర్లో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో నిరక్షరాస్యత, మూఢనమ్మకాలు, అజ్ఞానం పట్టిపీడిస్తున్న అంధకార యుగంలో అంటరాని వారిగా వెలివేసిన ఊరికి దూరాన ఉన్న దళిత వాడలకు వెళ్లి స్త్రీల విముక్తి కోసం, బాలికల ఉన్నతి కోసం, స్త్రీల జీవన స్థితిగతులను విద్య ద్వారానే సాధ్యమని, స్త్రీ విద్య అభివృద్ధి కోసం కృషిచేసిన భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నయాగావ్ గ్రామంలో జన్మించిన సావిత్రిబాయి పూలే చిన్నతనంలోనే మహాత్మ జ్యోతిరావు పూలేను వివాహము చేసుకొని భర్త అడుగుజాడల్లో నడుచుకుంటూ అగ్రవర్ణాల బ్రాహ్మణ, ఆర్యుల కుల ఆధిపత్య రోజులలో స్త్రీలలో చైతన్యం నింపి మత సమాజ వ్యాప్తికి ప్రత్యామ్నాయంగా శూద్రులు, అతిశూద్రుల కోసం సత్యశోదక్ సమాజ్ కేంద్రంగా చేసుకొని జ్యోతిరావు పూలే ప్రారంభించారు. ఈ సంస్థ మహిళా విభాగానికి సావిత్రిబాయి పూలే నాయకత్వం వహించేవారు. బాల్య వివాహాలు, అంటరానితనం, సతి సహగమనం, శిరోముండణం లాంటి సాంఘిక దురాచారాల వల్ల చాలామంది స్త్రీలు తీవ్ర వేదనకు గురయ్యేవారు. అట్టి పరిస్థితుల్లో సావిత్రిబాయి పూలే ఎన్నో అడ్డంకులు, ఒడిదుడుకులు ఎదుర్కొని మహిళలను చైతన్యపరిచి ముందుకు నడిపించేవారు. ఉపాధ్యాయురాలుగా, కవిగా, రచయిత్రిగా ఉండి సేవలందించిన సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని, వారి ఆశయాల కోసం వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జల్లే జయరాజు, చాగంటి కిషన్, అల్పుగొండ సావిత్ర, బొల్లోజు స్వరూప, ఎడ్ల రాజకుమార్, నర్ర ప్రవీణ్, నాలం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com